అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం' తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 225 | 24-09-2025 బుధవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00

## కుంభమేలా చేసుకున్న పుణ్యమేంది..

# మేడారం చేసుకున్న పాపమేంది



- ఆదివాసీ జాతరకు కేంద్రం నిధులు ఇవ్వాల్సిందే
- కేంద్రానికి సిఎం రేవంత్ డిమాండ్
- మేడారం సందర్శన..అభివృద్ధి పనులపై సమీక్ష
- జాతర లోగా పనుల పూర్తికి ఆదేశాలు
- గద్దెలను దర్శించుకుని ప్రత్యేక పూజలు
- నిలువెత్తు బంగారం సమర్పించిన రేవంత్ రెడ్డి



వార్త 2లో

ఆదివాసీల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కుంభమేళాకు రూ.వేల కోట్లు ఇస్తున్న కేంద్రం.. ఆదివాసుల కుంభమేళా 'మేడారం జాతర'కు మాత్రం ఎందుకు నిధులు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. ఈ జాతరకు జాతీయ హోదా గుర్తింపు ఇవ్వాలని, ఈ మేరకు నిధులు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములుగు జిల్లా మేడారం సమ్మక్క-సారలమ్మ అమ్మవార్ల గద్దెలను దర్శించుకున్న అనంతరం ఆలయ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించారు. అనంతరం ఏర్పాటు-చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు.





## మిషన్ భగీరథతో 42 వేల కోట్లు వృధా

- ఒక్క ఇంటికీ నీరు ఇచ్చిన దాఖలాలు లేవు
- రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచిన కెసిఆర్ ప్రభుత్వం
- మంత్రి వివేక్ వెంకటస్వామి విమర్శలు

వివరాలు 2లో..

గత బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన మిషన్ భగీరథ పథకం అట్టర్ ఫ్లాప్ అని మంత్రి వివేక్ వెంకటస్వామి విమర్శించారు. 42 వేల కోట్ల రూపాయలతో మిషన్ భగీరథ పథకం తీసుకొచ్చి, ఒక్క ఇంటికి చుక్క తాగు నీరు అందించలేదని అన్నారు.



## కెసిఆర్ కుటుంబ జల్సాలకు రాష్ట్రం తాకట్టు

- లక్షల కోట్లు అప్పులు చేసి ఆగం చేసారు
- మండిపడ్డ డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

వివరాలు 2లో..

రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి తెచ్చిన ఏడున్నర లక్షల కోట్ల అప్పులు ఏమయ్యాయని ప్రశ్నిస్తే.. పదేండ్లు పరిపాలించిన నాయకులు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమాలు నిలదీస్తే సమాధానంచెప్పడం లేదన్నరు. ప్రత్యేక రాష్ట్రం ఇస్తే తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు వస్తాయని భావించి సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారని గుర్తుచేశారు. కేసీఆర్ కుటుంబం చేతిలో పదేండ్లు తెలంగాణ బందీ అయ్యిందన్నారు.

## కెసిఆర్ ఇచ్చిన నిధులతోనే బీర్కూర్ అభివృద్ధి

మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి

నిజామాబాద్ అక్షరకలం ప్రతినిధి



:గత ప్రభుత్వంలో కేసీఆర్ ఇచ్చిన నిధులతోనే బీర్కూర్‌ను అభివృద్ధి చేశానని ప్రస్తుత ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గతంలో ఎన్నో విధాలుగా నియోజకవర్గానికి నిధులు తీసుకుని వచ్చానని అన్నారు. బీర్కూర్ ఎస్సీ వాడలో రూ.65 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్ల పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు-చేసిన సభలో మాట్లాడారు. సొంత స్థలాలు ఉన్నవారు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవాలని సూచించారు. ప్రభుత్వం రైతులకు బోనస్ ఇచ్చే ఆలోచనలో ఉందని చెప్పారు. ఆగ్రో ఛైర్మన్ కాసుల బాల్ రాజ్, సొసైటీ- ఇన్‌ఛార్జి ఛైర్మన్ రాములు, శంకర్, శశికాంత్, రాములు, కాంతు రెడ్డి, బస్వరాజ్, రఘు, పాల్గొన్నారు.

2లో..

## మేమంతా గిరిజనేతరులమే

మా గ్రామాలను గిరిజన గ్రామాలుగా ఎలా గుర్తిస్తారు
మంగపేట మండలంలోని 23 గ్రామాల ప్రజల వాదన
స్థానిక ఎన్నికల్లో 23 గ్రామాల్లో స్టే విధిస్తూ సుప్రీం ఆదేశం

2లో..



## కెటిఆర్‌కు అరుదైన గౌరవం

తాల్ హాస్పిటల్స్ హెల్త్‌ఫెస్ట్ 2025కు ఆహ్వానం

## వరంగల్‌లో కొత్తగా వెల్‌నెస్ సెంటర్

### ఎక్స్ వేదికగా కిషన్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

వరంగల్‌లో కేంద్ర ప్రభుత్వం సైన్యాధారిత ఉద్యోగులు, పింఛన్ పొందే పౌరులకు మరింత మెరుగైన వైద్య సౌకర్యాలు అందించడానికి కొత్త సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ స్కీమ్ వెల్‌నెస్ సెంటర్ ని ఆమోదించింది. ఈ సౌకర్యం ప్రధానంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనర్‌లకు ఉపయోగపడనుంది. అయితే, సీజీఎచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్‌లో ప్రాథమిక క్షఉ చికిత్సలు సామాన్య ప్రజలకు కూడా అందుబాటులో ఉంటాయి. నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ కార్యక్రమం ప్రారంభించడం, ఉద్యోగుల సంక్షేమం, సామూహిక ఆరోగ్య పరిరక్షణపై కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ప్రాధాన్యతను మళ్ళీ ప్రస్తావిస్తుంది. ఇది 'సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్' దార్శనికతకు సాక్ష్యంగా ఉంటుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. వరంగల్‌లో కొత్త వెల్‌నెస్ సెంటర్ ఆమోదం పొందిన విషయాన్ని ఎక్స్ లో పోస్ట్ చేశారు కిషన్ రెడ్డి. ఈ కొత్త సౌకర్యం ద్వారా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనర్లు, సామాన్య ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తుండటం, ప్రాంతీయ ఆరోగ్య రంగానికి కీలక చొరవగా ఉంటుంది.



వార్త 2లో

## నల్గొండ ఎప్పటికీ కాంగ్రెస్ అడ్డానే

# మిషన్ భగీరథతో 42వేల కోట్లు వృధా

**ఒక్క ఇంటికీ నీరు ఇచ్చిన దాఖలాలు లేవు**

**రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచిన కెసిఆర్ ప్రభుత్వం**

**మంత్రి వివేక వెంకటస్వామి విమర్శలు**







**మంచిర్యాల అక్షరకలం ప్రతినిధి**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన మిషన్ భగీరథ పథకం అట్టర్ ఫ్లాప్ అని మంత్రి వివేక్ వెంకటస్వామి విమర్శించారు. 42 వేల కోట్ల రూపాయలతో మిషన్ భగీరథ పథకం తీసుకొచ్చి ఒక్క ఇంటికి చుక్క తాగు నీరు అందించలేదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పథకాల పేరుతో వేల కోట్ల ప్రజా ధనాన్ని దోచుకుందని విమర్శించారు. మందమర్రి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 82 మంది లబ్ధిదారులకు మంగళవారం కల్యాణలక్ష్మి, షాది ముభారక్ చెక్కులను మంత్రి వివేక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో అక్రమ కేసులు, అక్రమ అరెస్టలతో కేసీఆర్ రాచరిక పాలన సాగించాడని విమర్శించారు. పదేండ్లలో రాష్ట్రాన్ని రూ.8 లక్షల కోట్ల అప్పుల్లో ముంచాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రూ.8లక్షల కోట్ల అప్పుకు నెలకు రూ.5 వేల కోట్ల వడ్డీ కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. కేసీఆర్ తీసుకున్న అనాలోచిత నిర్ణయాలతో తెలంగాణ రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందన్నారు. గత ప్రభుత్వంలో కేవలం బీఆర్ఎస్ లీడర్లకే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించారని.. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశానని తెలిపారు. 9 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి రేషన్ ద్వారా పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేండ్లలో ఒక్క రేషన్ కార్డు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 17 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి బొగ్గు గనుల ఆక్షన్‌లో పాల్గొనకుండా చేసిందని.. దీంతో ఈ ప్రాంత ప్రజలు ఉద్యోగాలు కోల్పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో మందమర్రి ప్రాంతంలో రోడ్లు, డ్రైనేజీలు అధ్వానంగా ఉండేవని.. తానొచ్చాక 50 కోట్ల రూపాయల తో అభివృద్ధి చేపట్టానని తెలిపారు. కమిషన్ల కోసమే గత ప్రభుత్వం పెద్ద పెద్ద కట్టడాలు నిర్మించిందని ఆరోపించారు.అమృత్ స్కీంతో మందమర్రి ప్రజలకు శాశ్వత మంచినీటి సౌకర్యం కలుగుతుందని చెప్పారు.

# కెసిఆర్ కుటుంబ జల్సాలకు రాష్ట్రం తాకట్టు

**లక్షల కోట్లు అప్పులు చేసి ఆగం చేసారు**

**మండిపడ్డ డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క**

**ఖమ్మం అక్షరకలం ప్రతినిధి**

రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి తెచ్చిన ఏడున్నర లక్షల కోట్ల అప్పులు ఏమయ్యాయని ప్రశ్నిస్తే.. పదేండ్లు పరిపాలించిన నాయకులు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమాలు నిలదీస్తే సమాధానంచెప్పడం లదన్నరు. ప్రత్యేక రాష్ట్రం ఇస్తే తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు వస్తాయని భావించి సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారని గుర్తుచేశారు. కేసీఆర్ కుటుంబం చేతిలో పదేండ్లు తెలంగాణ బందీ అయ్యిందన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో నెలకు 11 వేల కోట్ల వడ్డీలు కడుతున్నామని, గత పాలకులు చేసిన 26 వేల కోట్ల అప్పుకు 11.50 శాతం ఉన్న వడ్డీని 8 శాతానికి తగ్గించామని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం క్యాబినెట్ పనిచేస్తున్న తీరును చూసి రాష్ట్రవ్యాప్తంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ లో చేరుతున్నారని తెలిపారు.ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి జిల్లా నాయకులే కాదు.. ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ లో చేరడానికి వస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారని, వారి కుటుంబ అవసరాల కోసం రాష్ట్రాన్ని తాకట్టు- పెట్టారని మండిపడ్డారు. అప్పుల భారం నుంచి రాష్ట్రాన్ని బయటపడేసేందుకు ప్రధానమంత్రి, కేంద్ర ఆర్థిక మంత్రిని పలుమార్లు కలిశామని చెప్పారు. రాష్ట్ర ప్రజలు ఉప్పు, పప్పు ఏది కొనుగోలు చేసినా పన్ను చెల్లిస్తున్నారని, ఆ పన్నులతోనే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామన్నారు. రాష్ట్ర ఖజానాలోని ప్రతి పైసాకు అధికారులు జవాబుదారీగా ఉండాలని సూచించారు. ఉద్యోగులు సకల జనుల సమ్మె చేసి ప్రత్యేక రాష్ట్రం కోసం కృషి చేస్తే గత పాలకులు ఉద్యోగులకు సంబంధించిన రూ.15 వేల కోట్ల బకాయిలు చెల్లించలేదని వెల్లడించారు.

# కుంభమేలా చేసుకున్న పుణ్యమేంది..మేడారం చేసుకున్న పాపమేంది

**ఆదివాసీ జాతరకు కేంద్రం నిధులు ఇవ్వాల్సిందే**

**కేంద్రానికి సిఎం రేవంత్ డిమాండ్**

**మేడారం సందర్శన..అభివృద్ధి పనులపై సమీక్ష**

**జాతర లోగా పనుల పూర్తికి ఆదేశాలు**

**గద్దెలను దర్శించుకుని ప్రత్యేక పూజలు**

**నిలువెత్తు బంగారం సమర్పించిన రేవంత్ రెడ్డి**

**ములుగు, అక్షరకలం ప్రతినిధి**





ఆదివాసీల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కుంభమేళాకు రూ.వేల కోట్లు ఇస్తున్న కేంద్రం.. ఆదివాసుల కుంభమేళా 'మేడారం జాతర'కు మాత్రం ఎందుకు నిధులు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. ఈ జాతరకు జాతీయ హోదా గుర్తింపు ఇవ్వాలని, ఈ మేరకు నిధులు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములుగు జిల్లా మేడారం సమ్మక్క-సారలమ్మ అమ్మవార్ల గద్దెలను దర్శించుకున్న అనంతరం ఆలయ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించారు. అనంతరం ఏర్పాటు-చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఆలయ అభివృద్ధి బాధ్యతతో కూడిన భావోద్వేగమని పేర్కొన్నారు. ఈ పనులతో మంత్రి సీతక్కతోపాటు- తన జన్మ ధన్యమైనట్లేనన్నారు. సమ్మక్క- సారలమ్మ ఆశీస్సులతో 2023 ఫిబ్రవరి 6న ఇక్కడినుంచే పాదయాత్ర మొదలు పెట్టా.



తెలంగాణకు పట్టిన చీడపీడలను వదిలించేందుకు ఈ గడ్డపై నుంచి అడుగులు వేశాం. ఆనాడు పాలకులు సమ్మక్క - సారలమ్మ ఆలయ అభివృద్ధిపై వివక్ష చూపారు. కానీ, మా ప్రభుత్వం ఎన్ని రూ.కోట్లయినా మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉంది. ఆదివాసులను, పూజారులను, సంప్రదాయ కుటుంబాలను ఇందులో భాగస్వాములను చేస్తున్నాం అని అన్నారు. సమ్మక్క, సారలమ్మ ఆశీర్వాదంతోనే ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. శాశ్వత ప్రాతిపదికన ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. స్థానికుల అభిప్రాయాలు తెలుసుకొనేందుకే ఇక్కడికి వచ్చానని వివరించారు. 100 రోజుల్లో పనులు పూర్తయ్యేలా అధికారులు చూడాలి. రాతి కట్టడాలతోనే నిర్మాణాలు ఉండేలా డిజైన్లు రూపొందించాం. ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొనేలా నిర్మాణాల రూపకల్పన చేశాం. జంపన్నవాగులో నీరు నిల్వ ఉండేలా ప్రణాళికలు రూపొందించాలి. రాబోయే వంద రోజుల్లో నిష్ఠతో పనులు పూర్తి చేయాలి. రాతి కట్టడాలే నిర్మిస్తాం. మహా జాతర నాటికి పనులు పూర్తి చేస్తాం. స్థానికుల భాగస్వామ్యం, సహకారంతోనే ఇది సాధ్యం. మహా జాతరకు మళ్లీ వస్తా. ఈసారి జాతరను గొప్పగా చేసుకుందాం అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. అంతకుముందు మేడారం ఆలయ అభివృద్ధిపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో భాగంగా పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలను సీఎం రేవంత్ తెలుసుకున్నారు. పోరాటానికి, పౌరుషానికి స్ఫూర్తి సమ్మక్క, సారలమ్మలు. ఆ అమ్మవార్ల ఆశీర్వాదంతో ప్రజాప్రభుత్వం ఏర్పడింది. నేను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి వనదేవతలను సందర్శిస్తున్నా. ప్రకృతి వైపరీత్యాలనూ తట్టు-కునేలా శాశ్వత ప్రాతిపదికన ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. సంప్రదాయంలో వీసమెత్తు కూడా తేడా రాకుండా ఉండాలనేదే మా అభిమతం. ఆదివాసీ పోరాట చరిత్రను, స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించేలా పనిచేయాలని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. అలయ అభివృద్ధి, విస్తరణకు సంబంధించిన ప్రణాళికలు, డిజైన్‌లను అధికారులు పూజారులకు, ఆదివాసీ సంఘాలకు వివరించారు. ఈ ప్రణాళికలపై ఆలయ పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలు తెలుసుకున్న సీఎం, వారి ఏకాభిప్రాయం పొందిన తర్వాతనే పనులు ప్రారంభించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ఆయన ఆదివాసీల సంస్కృతికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు- స్పష్టం చేశారు. ఆదివాసీలు దేశానికి మూలవాసులని, వారి సంప్రదాయాలు, విశ్వాసాలను పరిగణనలోకి తీసుకుని మాత్రమే ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని.. వారి సంప్రదాయంలో ఏమాత్రం మార్పు రాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధిని డబ్బులతో కాకుండా భక్తితో చూడాలని, ఈ నమ్మకాన్ని మరింత పెంచేలా పనులు జరగాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ పనులు వంద రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయడానికి సిద్ధంగా ఉందని, పనులను పూర్తి చేసే బాధ్యత అధికారులదేనని పేర్కొన్నారు. జంపన్న వాగులో నీరు నిల్వ ఉండేలా చెక్‌డ్యామ్‌లు నిర్మించాలని సాగునీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ఇంకా ఆలయ అభివృద్ధి కోసం ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు- చేయాలని కూడా సూచించారు. తన రాజకీయ ప్రస్థానం గురించి మాట్లాడుతూ.. తాను ఎమ్మెల్యేగా ఎన్ని-కై-నప్పటి నుంచి అమ్మవార్లను దర్శించుకుంటున్నానని అమ్మవార్ల ఆశీర్వాదంతోనే ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని పేర్కొన్నారు. ఆదివాసీల పోరాటానికి సమ్మక్క, సారలమ్మలు స్ఫూర్తి అని కొనియాడారు. ఆదివాసీలు దేశానికి మూలవాసులని పేర్కొంటూ, వారి సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఐటీడీఏ ప్రాంతాల్లో అదనంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు చెప్పారు. ఏ సంక్షేమ పథకం అయినా ఆదివాసీల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అమలు చేస్తున్నామని అన్నారు. సమ్మక్క సారక్కల గద్దెల అభివృద్ధి, ప్రాంగణ పునర్నిర్మాణం మా జీవితంలో గొప్ప ఘట్టం. ఆలయ అభివృద్ధికి ఎన్ని కోట్లయినా ప్రభుత్వం మంజూరు చేసేందుకు సిద్ధం. ఈ కార్యక్రమంలో ఆదివాసీలు, పూజారులు, సంప్రదాయ కుటుంబాలందరినీ భాగస్వాములను చేస్తున్నాం అని స్పష్టం చేశారు. మహాజాతరకు ముందే పనులు పూర్తిచేసేలా అధికారులు పగలు, రాత్రి పనిచేయాలని ఆదేశించారు. భక్తితో, సమ్మక్క మాలధారణ చేసినట్లుగా విధులు నిర్వర్తించాలని సూచించారు. అదే సమయంలో, కేంద్రంపై విరుచుకుపడిన సీఎం రేవంత్ రెడ్డి, కుంభమేళాకు వేలకోట్లు- ఇస్తున్న కేంద్రం, ఆదివాసీ కుంభమేళా మేడారం జాతరకు నిధులు ఎందుకు ఇవ్వడంలేదు? జాతీయ స్థాయిలో మేడారం జాతరకు గుర్తింపు ఇవ్వాలని, నిధులు మంజూరు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నాం' అని స్పష్టం చేశారు. మహాజాతర సమయంలో తిరిగి వచ్చి, ఈ జాతరను మరింత ఘనంగా నిర్వహిస్తామని భక్తులకు హామీ ఇచ్చారు.చివరగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలయ పూజారులను సత్కరించారు. అలాగే ఆయన నిలువెత్తు బంగారాన్ని అమ్మవారికి సమర్పించారు.

# కెటిఆర్‌కు అరుదైన గౌరవం

**తాల్ హాస్పిటల్స్ హెల్త్‌ఫెస్ట్ 2025కు ఆహ్వానం**

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

):తెలంగాణ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌కు అరుదైన గౌరవం దక్కింది. అమెరికాలో జరగనున్న ప్రతిష్టాత్మక 'తాల్ హాస్పిటల్స్ హెల్త్‌ఫెస్ట్ 2025' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆహ్వానం అందింది. ఈ ఆహ్వానాన్ని తాల్ హాస్పిటల్స్ సీఈఓ శ్రీ సాయి గుండవెల్లి హైదరాబాద్‌లో కేటీఆర్‌కు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్శిటీ- మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రవీందర్ యాదవ్ కూడా గుండవెల్లి వెంట ఉన్నారు. అక్టోబర్ 24న కాలిఫోర్నియాలోని యూనివర్సిటీ- ఆఫ్ కాలిఫోర్నియా శాన్ డియాగో (÷ఖఈ÷ూఉ)లో ఈ 'హెల్త్‌ఫెస్ట్ 2025' నిర్వహించనున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య నిపుణులు, విధాన నిర్ణేతలు, ఆవిష్కర్తలు, మార్పు తీసుకొచ్చేవారిని ఒకే వేదికపైకి తీసుకువచ్చి, భవిష్యత్ ఆరోగ్య సంరక్షణపై చర్చించడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం. ఈ సదస్సులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వ్యక్తిగత వైద్యం, డిజిటల్ హెల్త్‌కేర్ ఆవిష్కరణలు, సమీకృత వైద్య సంరక్షణ, ప్రపంచవ్యాప్తంగా మెరుగైన ఆరోగ్య సేవలకు మార్గాలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చిస్తారు. ఈ అంతర్జాతీయ కార్యక్రమంలో కేటీ-ఆర్ కీలకోపన్యాసం ఇవ్వనున్నారు. తెలంగాణలో -టె-క్నాలజీ ఆధారిత పాలన, ఆవిష్కరణలతో కూడిన అభివృద్ధి, ఆరోగ్య రంగంలో తీసుకువచ్చిన విధానాలు ప్రపంచ ప్రజలకు ఎంతో విలువైనవిగా ఉంటాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ ఆహ్వానాన్ని కేటీఆర్ అంగీకరించినందుకు టచ్-ఎ-లైఫ్ ఫౌండేషన్ ధన్యవాదాలు తెలిపింది. హెల్త్‌ఫెస్ట్ 2025లో ఆయన భాగస్వామ్యం ఈ వేదికపై అర్థవంతమైన చర్చలకు దోహదపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# నల్గొండ ఎప్పటికీ కాంగ్రెస్ అడ్డానే

**కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలం: కోమటిరెడ్డి**

**నల్లగొండ అక్షరకలం ప్రతినిధి**

బీఆర్ఎస్ పార్టీ నాలుగు ముక్కలయ్యిందని..అది మునిగిపోయే నావ అని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. నల్గొండ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన ఆయన.. నల్గొండ జిల్లాలో ఓ నాయకుడు ఉన్నాడు.. ఎప్పుడూ గెలిచిన రెండు వేల లోపు మెజార్టీనే ఇక మళ్ళీ గెలవడని జగదీష్ రెడ్డిని ఉద్దేశించి సెటైర్ వేశారు. నల్గొండ గడ్డ కాంగ్రెస్ పార్టీకి అడ్డా అని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.. కాంగ్రెస్ కండువా మోసే నిఖార్సైన కార్యకర్తలే పార్టీకి బలం అని చెప్పారు. 30 ఏళ్లుగా తనను అక్కున చేరుకున్న కార్యకర్తలకు ఏమిచ్చినా ఋణం తీర్చుకోలేనన్నారు. ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేర్చే బాధ్యత కార్యకర్తలదేనని చెప్పారు. గ్రామీణ రోడ్లు అన్ని డబుల్ రోడ్లుగా మారుస్తా .. విద్యా,వైద్యంలో ఇంకా మెరుగైన సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉమ్మడి నల్గొండ వ్యాప్తంగా వంద శాతం కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెపలాడాలని చెప్పారు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.

# మేమంతా గిరిజనేతరులమే


**మా గ్రామాలను గిరిజన గ్రామాలుగా ఎలా గుర్తిస్తారు**

**మంగపేట మండలంలోని 23 గ్రామాల ప్రజల వాదన**

**స్థానిక ఎన్నికల్లో 23 గ్రామాల్లో స్టే విధిస్తూ సుప్రీం ఆదేశం**

**న్యూఢిల్లీ**

ములుగు జిల్లా మంగపేట మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలపై సుప్రీంకోర్టు స్టే విధించింది. మండల పరిధిలోని 23 గ్రామాల్లో స్థానిక ఎన్నికల నిర్వహణపై స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ గ్రామాలను గిరిజన గ్రామాలుగా పేర్కొంటూ గతంలో హైకోర్టు ప్రకటించడంపై ఆయా గ్రామాల గిరిజనేతరులు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. మంగపేట మండలంలోని 23 గ్రామాలు గిరిజన పరిధిలో లేవని 1950లో రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ అయ్యాయి. మేమంతా గిరిజనేతరులమే.. మా గ్రామాలను గిరిజన గ్రామాలుగా ఎలా గుర్తిస్తారు అంటూ మంగపేట మండలంలోని 23 గ్రామాల ప్రజల వాదించారు. దీంతో స్థానిక ఎన్నికల్లో 23 గ్రామాల్లో స్టే విధిస్తూ సుప్రీం ఆదేశం ఇచ్చింది. దీనిపై 2013లో గిరిజన సంఘాలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. నిజాం ఆర్డర్ ఆధారంగా గిరిజన గ్రామాలుగా పరిగణించాలని తీర్పు ఇచ్చింది. రాష్ట్రపతి ఉత్తర్వులను పక్కన పెట్టి.. నిజాం ఇచ్చిన ఆదేశాలను పరిగణనలోకి తీసుకోవడంపై స్థానికులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తమ గ్రామాలను గిరిజన గ్రామాలుగా పరిగణించవద్దని పిటిషన్‌లో పేర్కొన్నారు. 1950లో రాష్ట్రపతి ఇచ్చిన ఉత్తర్వుల్లో మంగపేట మండలంలో 23 గ్రామాలు లేవని గిరిజనేతరుల తరఫు న్యాయవాది విష్ణువర్ధన్ రెడ్డి కోర్టులో వాదనలు వినిపించారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతున్న వేళ స్టే ఇవ్వాలని కోరారు. దీంతో ప్రతివాదులకు నోటీసులు జారీ చేసిన జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్టోయ్‌లతో కూడిన ధర్మాసనం.. హైకోర్టు ఉత్తర్వులపై స్టే విధించింది. మంగపేట పరిధిలోని 23 గ్రామాల్లో స్థానిక ఎన్నికలపైనా స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.



# యూరియా కోసం తప్పని యాతన

### ప్రభుత్వ ప్రకటనలపై రైతుల మండిపాటు

**విజయవాడ,**

ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది యూరియా కొరత తీవ్రస్థాయిలో కనిపిస్తోంది. గతంలో ఎప్పుడు సహకార సంఘ కార్యాలయాలకు మహిళలతో సహా వెళ్లి యూరియా కావాలంటూ లైన్



లో నిలబడిన పరిస్థితులు అంతంత మాత్రమే. కానీ ఈ ఏడాది వ్యవసాయ అధికారులు లెక్కల ప్రకారం ... అవసరానికి మించి అమ్మకాలు చేసినట్లు- చెబుతుండగా, మరోవైపు రైతులు మాత్రం యూరియా లేదంటూ ఆందోళన చేస్తున్న ఘటనలు కొనసాగుతూనే ఉన్నాయి. అసెంబ్లీలో సైతం మంత్రి అచ్చన్నాయుడు యూరియా కొరత లేదన్నారు. కావాలనే గందరగోళం సృష్టిస్తున్నారని చెప్పారు. కానీ ఈ పరిస్థితి మంగళవారం పలు గ్రామాల్లో నెలకొంది. రైతులు వేలల్లో ఉండగా, యూరియా కట్టలు మాత్రం వందల్లో సరఫరా జరిగింది. ఈ విషయమై అక్కడ వైసిపి నాయకులు మాట్లాడుతూ ... అధికారులు కాకి లెక్కలు చెబుతున్నారని ఆగ్రహించారు. వాస్తవ పరిస్థితులు చూస్తే యూరియా అవసరమైన స్థాయిలో సరఫరా జరిగితే రైతులు ఎందుకు రోడెక్కుతారని ప్రశ్నించారు. ఇదిలా ఉంటే ఎక్కడైనా యూరియా అంటూ ఆందోళన చేస్తుంటే కేసులు నమోదు చేయాలని, ప్రభుత్వం ఆదేశిస్తుందంటూ, ఉమా ఆవేదన చెందారు. మొత్తం మీద మంగళవారం పెనుగోలను లో 25 టన్నులు, రాజవరం 5 టన్నులు, ఊటు-కూరు 16 టన్నులు యూరియా సరఫరా జరిగింది. ఈ విషయమై వ్యవసాయ అధికారి వల్లభనేని హరీష్ మాట్లాడుతూ ... గత ఏడాది కంటే ఈ ఏడాది మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఎక్కువ యూరియాను సరఫరా చేసి రైతులకు అందజేసినట్లు- తెలిపారు.

# విజయవాడ ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రులు

### గాయత్రీదేవిగా దర్శనమిచ్చిన కనకదుర్గమ్మ

### భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్న భక్తులు

**విజయవాడ,**

శరన్నవరాత్రి మహోత్సవాల్లో రెండో రోజున విజయవాడలో ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మ వారు గాయత్రీ దేవిగా దర్శనమిచ్చారు. సమస్త దేవతా మంత్రాలకు గాయత్రీ మంత్రంలో అనుబంధం ఉంది. అందుకే ఆయా దేవతల మూల మంత్రాలతో గాయత్రిని చేర్చి 'రుద్రగాయత్రి', 'లక్ష్మీగాయత్రి', 'విష్ణుగాయత్రి' అని గాయత్రీ మంత్రంతో సంప్రోక్షణ చేసిన తర్వాతే ఆయా దేవతలకు నివేదన చేస్తారు. సకల మంత్రాలకి మూలమైన శక్తిగా, వేదమాతగా ప్రసిద్ధి పొందిన గాయత్రీదేవి ముక్తా, విద్రుమ, హేమ, నీల, ధవళ వర్ణాలతో ప్రకాశిస్తూ, పంచముఖాలతో దర్శనమిచ్చే సంధ్యావందన అధిష్టానదేవత. ఆ తల్లి అధిష్టాన దేవత సూర్యభగవానుడు. కాబట్టి గాయత్రీ అమ్మవారిని దర్శించుకోవడం వల్ల సూర్యుడు అనుగ్రహంతో ఆరోగ్యం లభిస్తుందని నమ్మిక. ప్రాతఃకాలంలో గాయత్రి గాను, మధ్యాహ్న కాలంలో సావిత్రి గాను, సాయంసంధ్యలో సరస్వతి గాను ఆమె భక్తుల పూజలు అందుకుంటుంది. గాయత్రీ ఉపాసనతో బుద్ధి తేజోవంతం అవుతుందనీ, గాయత్రీ మంత్ర జపం చతుర్వేద పారాయణ ఫలితాన్ని ఇస్తుందనీ పురాణాలు చెబుతున్నాయి. వరదాభయహస్తాలతో సకల వేద స్వరూపమైన గాయత్రీదేవిని ఆదిశంకరులు అనంతశక్తి స్వరూపంగా అర్చించారు. గాయత్రీ మంత్రాన్ని జపిస్తూ దుర్గమ్మను ధ్యానిస్తే సకల మంత్ర సిద్ధి, బ్రహ్మజ్ఞానం కలుగుతాయని, పూజించిన వారికి సద్బుద్ధులు కలుగుతాయని,. పాపాలు నశిస్తాయని, అజ్ఞానం తొలగిపోతుందని పురాణాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో మంగళవారం రోజున ఇంద్రకీలాద్రిపై కొలువైన కనక దుర్గమ్మ శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇస్తోంది. దేవీ నవరాత్రులలో రెండవ రోజు ఆశ్వయుజ శుక్ల తదియ నాడు కదంబవనవాసిని అయిన ఆ పరమేశ్వరి శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో భక్తులతో పూజలను అందుకుంటుంది. విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన అమ్మలగన్న అమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ కనక దుర్గమ్మ నవరాత్రులలో రెండో రోజున చతుర్వేద స్వరూపమైన శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో కాషాయం రంగు లేదా కనకాంబరం చీర ధరించి అత్యంత సుందరంగా భక్తులకు దర్శనం ఇస్తుంది. ఇంద్రకీలాద్రిపై గాయత్రి దేవిగా దర్శనం ఇస్తున్న దుర్గమ్మ దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. తెల్లవారు జామున 3



గంటల నుంచే దర్శనాలు ప్రారంభం అయ్యాయి. కాగా దసరా నవరాత్రులలో మొదటి రోజు భక్తజనం విశేషం గా తరలివచ్చారు. 60 వేల మందికి పైగా భక్తులు బాల త్రిపురసుందరి దేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకున్నారు. తొలిరోజు పలు రకాల సేవల, దర్శన టికెట్ల రూపేణా రూ. 22 లక్షల 72 వేల 214 రూపాయల ఆదాయం లభించినట్లు ఆలయ సిబ్బంది చెప్పారు.

# ట్రంప్ చర్యలతో ఇంటాబయటా విమర్శలు

### వీసా ఫీజుల పెంపుతో అమెరికాకు నష్టమే

### కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,**

హెచ్1బీ వీసాల ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకొన్న నిర్ణయం పెను సంచలనం సృష్టించడం ఒక ఎత్తయితే , దీనిపై దేశీయంగా, విదేశాల్లోనూ విమర్శలు వెల్లువెత్తున్నాయి. ట్రంప్ నిర్ణయంపై టెక్ కంపెనీలు సమాలోచనలు చేస్తున్నాయి. దీనిపై తాజాగా కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయ కారణాలతోనే ట్రంప్ ఈ నిర్ణయం తీసుకొని ఉండొచ్చన్నారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన



ఇంటర్వ్యూలో శశిథరూర్ మాట్లాడుతూ...ట్రంప్ నిర్ణయాలు దేశీయ రాజకీయాలతో ముడిపడి ఉంటాయని అభిప్రాయపడ్డారు. హెచ్1బీ వీసాల కారణంగా ఎక్కువ జీతాలు తీసుకొనే అమెరికన్ల కంటే, తక్కువ జీతాలు తీసుకొనే భారతీయుల వైపే అక్కడి కంపెనీలు మొగ్గుచూపుతున్నాయని ట్రంప్ ఆయన కార్యవర్గం భావిస్తోంది. అయితే, ఫీజు లక్ష డాలర్లకు పెంచితే తమకు కావాల్సిన, ఎక్కువ నైపుణ్యం కలిగిన వ్యక్తులు మాత్రమే అమెరికాకు వస్తారని వారు అనుకుంటున్నారు. ఈ నిర్ణయం వెనక ట్రంప్ లాజిక్ ఏంటో, ఇది నిజంగా వర్కౌట్ అవుతుందా అనేది నాకు అర్థం కావడం లేదు. దీంతో అనేక కంపెనీలు ఎక్కువ ఉద్యోగాలను అవుట్‌సోర్సింగ్‌కు ఇచ్చేస్తాయని శశిథరూర్ పేర్కొన్నారు. ఇక, భారత దిగుమతులపై ట్రంప్ పెద్ద మొత్తంలో సుంకాలు విధించడంపైనా థరూర్ మాట్లాడారు. అనేక సమస్యల పరిష్కారానికి సుంకాలు అనేవి ఒక మాయా సాధనంగా ట్రంప్ భావిస్తున్నారన్నారు. ఈ టారిఫ్‌ల నుంచి వచ్చే బిలియన్ డాలర్లతో యూఎస్‌లో నెలకొన్న లోటును పూడ్చాలనేది ఆయన ఉద్దేశమై ఉంటుందన్నారు. అయితే, భారత్‌పై సుంకాల విధింపుతో ఆయనకు ఇక్కడ తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైందన్నారు. భారత్‌ను ఉద్దేశిస్తూ తరచూ ట్వీట్లు పెట్టడం, ఆయన సలహాదారుడు నవారో అభ్యంతరకర వ్యాఖ్యలతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయన్నారు. అయితే ట్రంప్ విధించిన టారిఫ్‌లు భారత్‌కు కాస్త ఎదురుదెబ్బేనన్నారు. అయితే, ప్రస్తుతం వాణిజ్య ఒప్పందానికి సంబంధించి చర్చలు జరుగుతున్న విషయాన్ని గుర్తు చేశారు. త్వరలోనే ఇరుదేశాల మధ్య సంబంధాలు మెరుగుపడతాయని తాను భావిస్తున్నట్లు- తెలిపారు. ట్రంప్ కూడా పట్టుదలకు పోయి సాధించేదేమీ ఉండదన్నారు. చివరగా దేశంలోనే ఆయన విర్శలకు గురికాక తప్పదన్నారు.

# 120 ఏళ్లలో తినాల్సింది 40 ఏళ్లలోనే లాగించేస్తున్నాం

### అందుకే అనారోగ్యాల బారిన పడుతున్నాం

### ఇది మీకు కూడా వర్తిస్తుంది అధ్యక్షా..!

### సభలో నవ్వులు పూయించిన చంద్రబాబు

### ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిక

**అమరావతి,**

వైద్యారోగ్యశాఖపై చర్చకు సమాధానం ఇచ్చిన సందర్భంగా సీఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు అసెంబ్లీలో నవ్వులు పూయించాయి. మనిషి సగటు- వయసు 120 ఏళ్లు.. కానీ, 40 ఏళ్లలో 120 ఏళ్లకు తినాల్సిన ఆహారాన్ని తినేస్తున్నాం. అది మీక్కూడా వర్తిస్తుంది అధ్యక్షా.. అంటూ ఉపసభాపతి రఘురామకృష్ణను ఉద్దేశించి చంద్రబాబు నవ్వుతూ వ్యాఖ్యానించారు. దీంతో ఎమ్మెల్యేలతో పాటు- ఉపసభాపతి సైతం నవ్వులు చిందించారు. అనంతరం చంద్రబాబు ప్రజారోగ్యంపై కీలక ప్రసంగం చేశారు. ప్రతి ఒక్కరి ఆరోగ్య డేటా ప్రభుత్వం వద్ద ఉండేలా చర్యలు చేపడుతున్నాం. రెండో బిడ్డని వద్దనుకొనేవారు క్రమంగా పెరుగుతున్నారు. ప్రతి ఒక్కరికీ 41 రకాల వైద్య పరీక్షలు చేయించి హెల్త్ రికార్డు నమోదు చేస్తాం. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ రూ.2.5లక్షల ఆరోగ్యబీమా కల్పిస్తున్నాం అని సీఎం తెలిపారు. 'ఆహారమే ఔషధం.. వంటశాలే ఫార్మసీ' అనేది ప్రతిఒక్కరూ పాటించాని సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. అనారోగ్య కారణాలతో ప్రధాని మోదీ, తాను ఎప్పుడూ సెలవు తీసుకో లేదన్నారు. కావాల్సిన దానికంటే ఎక్కువ తినేయడం వల్లే అనారోగ్యాలు వస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ జీవన విధానం మార్చుకోవాలి. పంచదార, ఉప్పు, వంట నూనెలను వీలైనంత వరకు తగ్గించుకోవాలి. ప్రశాంతంగా జీవించడం 8గంటలు నిద్రపోవడం అందరికీ తప్పనిసరి. ఆస్పత్రుల్లో చికిత్సకంటే రూమ్‌ల ధరలు ఎక్కువగా పెరిగిపోయాయన్నారు. 'కొందరు ఫిజికల్‌గా కనబడరు. కానీ, ఆరోగ్య సమస్యలుంటాయి. నేను 1997లో పోలీసులను చూసి ఎవరికైనా పొట్ట ఉంటే వెంటనే వెళ్లి వ్యాయామం చేయాలి.. ఇంకోసారి ఇలా కనిపిస్తే వదిలిపెట్టనని చెప్పేవాణ్ని. చాలా మంది వైద్యులూ పేషెంట్లే. వారికి ఉండే నాలెడ్జ్‌ని వేరేవాళ్లకు షేర్ చేస్తారు తప్ప ఆచరించని వారు ఉంటారు. ఎమ్మెల్యేలు ముందు ప్రాక్టీస్ చేయండి. పోషకాహారం మితంగా తినండి. ఎక్కువ రోజులు ఆనందంగా ఉండండి. బతికినంత కాలం ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలనేదే నా కోరిక. ఇంటికి వెళ్లి ఆనందంగా నిద్రపోండి. ఉదయం ఎన్ని పనులు ఉన్నా.. 45 నిమిషాలు లేదా గంట పాటు- యోగా, వ్యాయామమైనా చేయండి. హార్డ్ వర్క్‌వద్దు. స్మార్ట్ వర్క్ చేయండి. ఇప్పుడంతా వర్చువల్. చేసే పని పాజిటివ్‌గా చేయండని సూచించారు. సభలో సీఎం ప్రసంగం అనంతరం ఉపసభాపతి రఘురామకృష్ణరాజు మాట్లాడుతూ.. భగవంతుడు ఇచ్చిన 120 ఏళ్ల ఆయుర్ధాయం దిశగా ఆరోగ్యాంధ్రప్రదేశ్ తప్పకుండా ముందుకెళ్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. నాకు ఇచ్చిన సూచనల్ని కూడా తప్పకుండా పాటిస్తా. కాకపోతే కొంచెం ఆలస్యంగా చెప్పారు. మా అచ్చెన్నాయుడు గారు, నేను పాటిస్తాం అని సరదాగా అన్నారు.అనంతరం ఉపసభాపతి సభను బుధవారానికి వాయిదా వేస్తున్నట్లు- ప్రకటించారు.

# పిసి ఘోష్ కమిషన్ నివేదికను కొట్టేయండి

### హైకోర్టులో సవాల్ చేసిన ఐఎఎస్ స్మితా సబర్వాల్

**హైదరాబాద్,**

సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సభర్వాల్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. కాళేశ్వరం అంశంపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను హైకోర్టులో ఆమె సవాల్ చేశారు. నోటీసుల జారీ, వాంగ్మూలం నమోదు చేసిన విధానాన్ని సవాల్ చేసిన ఆమె.. ఆ నివేదికను కొట్టివేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ నివేదిక ఆధారంగా తనపై తదుపరి చర్యలు చేపట్టకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరినట్లు- సమాచారం. ప్రస్తుతం ఈ పిటిషన్ రిజిస్ట్రీ పరిశీలనలో ఉండగా.. పరిశీలన పూర్తయి లిస్ట్ అయిన తర్వాత విచారణకు వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ వ్యవహారంలో ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి, నీటిపారుదల శాఖ మాజీ ముఖ్య కార్యదర్శి ఎస్కే జోషీ హైకోర్టును ఆశ్రయించగా ఆయనకు ఇటీ-వల ఊరట లభించింది. కమిషన్ నివేదిక సిఫారసుల ఆధారంగా ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోరాదంటూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. మరోవైపు, ఈ నివేదికను సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌లో కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశిస్తూ విచారణను కేసీఆర్, హరీశ్‌రావుల పిటిషన్‌తోపాటు- అక్టోబరు 7కి హైకోర్టు వాయిదా వేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా స్మితా సభర్వాల్ సైతం ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

# దూసుకెళ్తున్న బంగారం ధరలు

**న్యూఢిల్లీ,**

బంగారం ధర రోజురోజుకు రికార్డు స్థాయిలో దూసుకెళ్తోంది. తాజాగా దిల్లీలో మరో రూ.2 వేలకుపైగా పెరిగి రూ.1,18,900లకు చేరుకుంది. ముందు రోజు రూ.1,16,000గా నమోదైన విషయం తెలిసిందే. అటు- వెండి కూడా భారీగా పెరిగింది. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం దిల్లీ మార్కెట్‌లో కిలో వెండి రూ.1,39,600కు చేరుకుంది. ఓవైపు డాలరుతో రూపాయి విలువ కనిష్ఠ స్థాయికి పడిపోవడం, హెచ్-1బీ వీసా రుసుము పెంపు నేపథ్యంలో బంగారం ధర సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది.

# బిజెపిలో చేరిన నటుడు వరుణ్ సందేశ్ తల్లి



**హైదరాబాద్,**

సినీనటుడు వరుణ్ సందేశ్ తల్లి డాక్టర్ రమణి భాజపాలో చేరారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు ఆమెకు కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమణి మాట్లాడుతూ సమాజసేవ చేయడం అంటే తనకు చాలా ఇష్టమన్నారు. హిందుత్వం అంటే తమ కుటు-ంబానికి ఇష్టమని.. అందుకే భాజపాలో చేరినట్లు- చెప్పారు. పార్టీ బలోపేతం కోసం తన వంతు కృషి చేస్తానని ఆమె తెలిపారు.

# గ్రూప్-1 రద్దుపై మరో అప్పీల్

### విచారణకు స్వీకరించిన సిజె ధర్మాసనం

హైదరాబాద్,తెలంగాణలో గ్రూప్-1 జనరల్ ర్యాంకింగ్ లిస్ట్, మార్కుల జాబితాను రద్దు చేస్తూ ఇటీవల వెలువడిన తీర్పుపై హైకోర్టులో మరో అప్పీల్ దాఖలైంది. గ్రూప్-1 ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థి ఒకరు ఈ అప్పీల్ దాఖలు చేశారు. జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు గతంలో ఇచ్చిన తీర్పును కొట్టివేయాలని విజ్ఞప్తి చేశారు. దీంతో సదరు అభ్యర్థి అప్పీల్‌ను సీజే ధర్మాసనం విచారణకు స్వీకరించింది. టీజీపీఎస్సీ కూడా అప్పీల్ దాఖలు చేశారని న్యాయవాది పేర్కొనగా.. ఈ రెండు పిటిషన్లు కలిపి బుధవారం విచారిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. గ్రూప్-1 మెయిన్ పత్రాల పునర్

మూల్యాంకనం చేయాలంటూ గతంలో సింగిల్ బెంచ్ తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. టీ-జీపీఎస్సీ విడుదల చేసిన ర్యాంకుల లిస్టు రద్దు చేసిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు.. ఎనిమిది నెలల్లో మెయిన్స్ పత్రాల పునర్‌మూల్యాంకనం చేయాలని టీ-జీపీఎస్సీని ఆదేశించిన విషయం తెలిసిందే. ఒకవేళ ఎనిమిది నెలల్లో ప్రక్రియ పూర్తి చేయపోతే మెయిన్స్ మళ్లీ నిర్వహించాలని ఆదేశించారు. దీనిపై గ్రూప్-1 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఓ అభ్యర్థి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు సీజే ధర్మాసనం విచారణకు స్వీకరించింది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# తెలంగాణ పూల జాతర !

తెలంగాణ వ్యాప్తంగా బతుకమ్మ వేడుకలు ప్రారంభం అయ్యాయి. ఇటీవల కురిసిన వర్షాలతో చెరువులన్నీ నిండి కళకళలాడుతున్నాయి. పచ్చటి పంటపొలాలతో అలరారుతున్నాయి. అలాగే తంగేడు, గునుగు, గడ్డిపూలు విరివిగా దొరకవడంతో బతుకమ్మ సంబరాలు ఊరూవాడా ఉత్సాహంగా ప్రారంభం అయ్యాయి. ప్రభుత్వం కూడా పెద్ద ఎత్తున ప్రోత్సాహకం ఇస్తోంది. 9 రోజుల పాటు ఇక తెలంగాణ పల్లెల్లో సందడి కానరానుంది. తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని వేనోళ్ళ చాటి చెప్పే పండుగ 'బతుకమ్మ'. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా పువ్వులనే పూజించే సంస్కృతి ఒక తెలంగాణలోనే కనబడుతుంది. ముఖ్యం గా స్త్రీలకు అత్యంత ఇష్టమైన పండుగ గా ప్రసిద్ధికెక్కింది. తెలంగాణ అస్తిత్వాన్ని చాటిచెప్పే పండుగ మాత్రమే కాదు, స్త్రీల ఔన్నత్యాన్ని ప్రపంచానికి జోరుగా చాటి చెప్పే పండుగ. ఆడపడుచు లందరికీ అత్యంత విశిష్టమైన పండుగ ఇది. బతుకమ్మ పండుగ పూల జాతరను తలపిస్తుంది. ఈ పండుగ ప్రతి ఏటా సెప్టెంబర్ /అక్టోబర్ నెలల్లో ఆశ్వయుజ మాస శుద్ధ పాడ్యమి నుండి మొదలవుతుంది. దీనిని 9 రోజుల పాటు ఘనంగా జరుపుకుంటారు. ఈ బతుకమ్మను గౌరీ పండుగ అని కూడా అంటారు. ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై, సద్దుల బతుకమ్మ వరకు రోజుకో తీరుగా ఆడి పాడే పండుగ. ఆ అనంతరమే దసరా పండుగ వైభవంగా జరుపుకుంటారు. మహాలయ అమావాస్యతో ప్రారంభమై, దుర్గాష్టమితో ముగింపు అవుతుంది. బతుకమ్మ పండుగ వస్తుంది అంటే? ఆడబిడ్డల హృదయాలు ఉప్పొంగుతాయి. అన్నా చెల్లెల అనుబంధాలు, తల్లి బిడ్డల ప్రేమానుబంధాలు వెల్లివిరుస్తాయి. ఈ పూల పండుగ కోసం ఎదురు చూస్తూ.. అత్తగారింట్లో ఉన్న ఆడపిల్లలు మెట్టినిల్లు నుండి పుట్టినిల్లుకు అంటే సొంత ఊర్లకి రావడం అనవాయితీగా, సాంప్రదాయ బద్ధంగా మనం చూస్తూ ఉంటాము. బతుకమ్మకు సంబంధించి ఎంతో చారిత్రక నేపథ్యం కలిగిన కథలు మనకు దొరుకుతాయి. తెలంగాణ నేల పై బతుకమ్మ పండుగను శతాబ్దాలుగా జరుపు కుంటున్నారు. ఈ పండుగ సంప్రదాయం ఎలా మొదలైందో చెప్పడానికి ఎన్నో చారిత్రక కథలు ప్రచారంలో ఉన్నాయి. ఒకప్పుడు నవాబులు, భూస్వాములు, పెత్తందార్లతనంతో, బూర్జువా విధానాలతో నలిగిపోయిన తెలంగాణ గ్రామీణ సమాజంలో మహిళల బతుకులు దుర్భరంగా ఉండేవి. వారి ఆకృత్యాలకు నలిగిపోయిన వారు తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్న వారిని తలుచుకుని తోటి మహిళలు పూజించే వారు. అట్లా వారి ప్రతీకగా పూలను పేర్చి బతుకమ్మ? బతుకమ్మ?. అంటూ జీవిస్తూ ఉండాలని పాడేవారు. ఇట్లా మొదలైందని కొందరంటారు. అయితే చారిత్రక కథనం పరిశీలిస్తే, చోళ రాజుల కాలంలో వేములవాడ నుండి శివలింగాన్ని పార్వతి నుండి వేరు చేసి తంజావూరు (తమిళనాడు)కు తరలించడం జరిగిందని, దానితో తెలంగాణ ప్రజల మనసు కలచివేసిందని, బృహదమ్మ (పార్వతి) నుంచి శివలింగాన్ని వేరు చేసినందుకుగాను తమ దుఃఖాన్ని ఆనాటి చోళ రాజులకు తెలియజేస్తూ మేరు పర్వతములా పూలను పేర్చి బతుకమ్మను ఆడటం జరిగిందని, అట్లా ఆడపడుచులు అందరూ తమ భావనలను పాటల రూపంలో ఆడిపాడుతూ బతుకమ్మను కొలుస్తూ ఉండేవారని, 'బృహదమ్మ' పేరే చివరకు బతుకమ్మగా ఆవిర్భవిం చిందని, సుమారు వెయ్యి సంవత్సరాల నుండి ఈ బతుకమ్మ పండుగ చేసుకోవడం సాంప్రదాయబద్ధంగా వస్తూ ఉందని అనేక చారిత్రక ఆధారాలు తెలియజేస్తున్నాయి. ఈ సందర్భంగా గౌరమ్మను పసుపుతో తయారు చేసి, పూలతో బతుకమ్మను పేర్చి, చివరకు., మధ్యలో గౌరమ్మను పెట్టడం జరుగుతుంది. శివుడులేని పార్వతి గురించి పాటలాగా పాడుతూ బతుకమ్మను జరుపుకుంటారని ప్రతీతి. ఇంకొక పౌరాణిక కథ కూడా ప్రచారంలో కలదు. ఆనాటి చోళరాజు ధర్మాంగదునికి సంతానం ఉండదు. అనేక నోములు, వ్రతాలు చేసిన తర్వాత ఆయన భార్యకు నూరుగురు పుత్రులు పుడతారు. అయితే, కాలం కలిసి రాక వారంతా యుద్దాలలో ప్రాణాలు కోల్పోతారు. ఆ రాజదంపతులు తీరని దుఃఖంతో లక్ష్మి దేవిని ఆరాధిస్తారు. ఆ దేవతనే తమ కడుపున పుట్టమని వేడుకుంటారు. అందుకు కరుణించిన లక్ష్మీదేవి వారికి కుమార్తెగా పుడుతుంది. మునులంతా వచ్చి ఆమెను?. 'నిండు నూరేళ్లు బతుకమ్మా' అని దీవిస్తారు. అలా లక్ష్మీదేవే 'బతుకమ్మ' గా పిలువబడుతుందని చెబుతారు. ఇలా ఉండగా, మహావిష్ణువు మరో చోట చక్రాంకుడనే రాజుగా జన్మిస్తాడు. అతనే లక్ష్మి స్వరూపులైన బతుకమ్మను పెళ్లి చేసుకుంటాడు. నాటి నుండి దేశ ప్రజలంతా లక్ష్మీదేవి అవతారంగా బతుకమ్మను పూలతో అలంకరించి పండుగ జరుపుకోవడం వస్తుందని అంటారు. అలాగే బతుకమ్మ పండుగ జరుపుకోవడానికి మరొక జానపద కథ కూడా ప్రచారంలో ఉంది. ఓ రైతుకు ఏడో సంతానంగా ఆడపిల్ల పుడుతుంది. అంతకు ముందు పుట్టిన ఆరుగురు ఆడపిల్లలు ఏవో కారణాలతో చనిపోతారు. దానితో ఈమెను బతికిన అమ్మగా భావిస్తారు. అమ్మ నాన్నలే కాదు, ఊరువాడ జనులందరు అప్పటి నుంచి 'బతుకమ్మ' అని పిలుస్తారు. ఆమెతోడ ఒక్కడే అన్న. అతనికి చెల్లెలు అంటే పంచప్రాణాలు. బతుకమ్మకు పెళ్లి కాగానే అత్తగారింటికి పంపుతారు. భర్త ఆమెను బాగా చూసుకుంటాడు. అయితే పుట్టింటికి వచ్చిన సమయంలో వదిన, బతుకమ్మపట్ల అన్న చూపించే ప్రేమని ఒకరు భరించలేక పోతారు. అసూయ పడతది. చివరకు బతుకమ్మను చంపడానికే ప్రయత్నిస్తుంది. అన్న ఊరు వెళ్లిన సమయం చూసుకొని, బతుకమ్మతో వదిన కలిసి చెరువు వద్దకు వెళతారు. అవకాశం కోసం ఎదురు చూసే వదిన, బతుకమ్మను గొంతు పిసికి చంపేస్తుంది. అక్కడే గొయ్యి తీసి పాతి పెడుతుంది. కానీ, అదే రోజు రాత్రి బతుకమ్మ తన అన్నకు కలలో వచ్చి విషయమంతా చెబుతుంది. చెరువు కట్టపై తాను తంగేడు చెట్టుగా పుట్టానని, వెంటనే వచ్చి తీసుకెళ్ళమని ప్రాధేయ పడుతుంది. అన్న వెళ్లి చూడగా అక్కడ తంగేడు చెట్టు బతుకమ్మ రూపంలో దర్శనమిస్తుంది. ఇతర పూలతో కలిపి తంగేడు పూలు జోడించి, బతుకమ్మను పేర్చి నీటిలో నిమజ్జనం చేయమని కోరుతుంది. ఇక అప్పటి నుంచి బతుకమ్మను పూజించే ఆచారం ఏర్పడిందని అనేక మంది విశ్వాసం. ఇట్లా ఇంకా బతుకమ్మ పుట్టుక గురించిన అనేక రకాల కథలు ప్రచారంలో ఉన్నాయి. బతుకమ్మ పండుగ ఎంగిలి పువ్వు బతుకమ్మతో ప్రారంభమవుతుంది. . బతుకమ్మను పేర్చిన తర్వాత చివరకు మధ్యలో పసుపుతో గౌరమ్మను తయారుచేసి ఆ బతుకమ్మను దేవుని వద్ద పెడతారు. ఆ బతుకమ్మకు పూజలు చేసి. ధూప దీప నైవేద్యాలు సమర్పించి బయటకు తీసే ముందు ఆ ఇంటి ఆడపడుచు బతుకమ్మను తలమీదగానీ, చేతులతో పట్టుకొని ఇంటి ముందు నిలబడ్డప్పుడు కొబ్బరికాయ కొట్టి, కాళ్లకు నీలారా పోసి డప్పు చప్పుళ్ళతో సమీపంలో ఉన్న దేవాలయం ప్రాంగణంలో గాని, వెడల్పుగా ఉండే చావిడి వద్దకు గాని సమూహంగా వెళ్తారు. అట్లా చేరుకున్న మహిళలు రంగురంగుల బతుకమ్మలను ఒక చోట పెట్టి తిరొక్క పాటలతో బతుకమ్మ చుట్టూ వలయాకారంగా తిరుగుతూ పాటలు పాడుకుంటూ ఆడుతారు. బతుకమ్మ పండుగ రోజుల్లో పాడే పాటల్లో గ్రామీణ జీవనం ఉట్టి పడుతుంది. ప్రజల జీవ భాష దర్శన మిస్తుంది. ఈ పాటలన్నీ తెలంగాణ సంస్కృతిని, విశిష్టతను చాటిచెబుతాయి. అసలు బతుకమ్మ అంటేనే ఓ రంగుల కల. పూల పండుగ. ఆడపడుచుల జానపద పాటలు, కోలాటం పాటలు, ఉయ్యాల పాటలు ఇలా ప్రతి ఒక్కటి సాంస్కృతిక వైభవాన్ని తరతరాలకు తెలియజేస్తాయి. పట్టు పీతాంబరాలు, పట్టుపరికిణీలు ధరించి, ఆడబిడ్డలు అందరూ అంగరంగ వైభవంగా ఎనిమిది రోజుల పాటు ఘనంగా ఆడుతారు. ఇది ఒక మురిపాల పండుగ. తమ కష్టాలను సుఖాలనూ పాటల రూపంలో వ్యక్తం చేయడం వల్ల తమ తమ హృదయాంతరాలలో దాక్కున్న బరువు తగ్గడమే కాకుండా, అమితానందం కలిగే అవకాశాలు మెండుగా కనిపిస్తాయి. గ్రామీసౌందర్యాన్ని, కుటుంబ అనుబంధాన్ని తెలుపుతూ అనేక పాటలు తెలంగాణ ప్రాంత విశిష్టతను, సుఖదుఃఖాలను ఆడబిడ్డల ఆర్తిని వల పోస్తాయి. ప్రతి పాటలో ప్రజల సాంప్రదాయాలకు సంబంధించి ఓ నేపథ్యం కనిపిస్తుంది. అన్నాచెల్లెళ్ల ప్రేమను ఒలకబోస్తూ ఉంది. కుటుంబ సభ్యుల ఆనందాన్ని, ప్రేమలను నడిపిస్తుంది. చిన్ననాటి స్నేహితులంతా బతుకమ్మ మాట ముచ్చట్లతో గడుపుతారు.

# అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్

### ఐబీఎం, టీసీఎస్ వంటి సంస్థలు వస్తున్నాయి: బాబు

**విశాఖపట్టణం,**

సంకల్పం ఉంటే మంచి పనులు ఎన్ని అయినా చేయవచ్చని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. విశాఖలో 28వ ఈ-గవర్నెన్స్ జాతీయ సదస్సును ఆయన ప్రారంభించారు. డిజిటల్ ఏపీ సంచికను ఆవిష్కరించారు. ఈ సందర్భగా చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రముఖ సంస్థల సహకారంతోనే అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ ఏర్పాటు- చేస్తున్నాం. ఐబీఎం, టీసీఎస్ వంటి సంస్థలు వస్తున్నాయి. క్వాంటమ్ టెక్నాలజీపై మరింత దృష్టి పెడుతున్నాం అని చంద్రబాబు తెలిపారు. సరైన సమయంలో సరైన నాయకుడిగా ప్రధాని మోదీ వచ్చారు. ప్రజలకు మేలు జరిగే నూతన సంస్కరణలు తీసుకొచ్చారు. సాంకేతికతకు అనుగుణంగా మనమూ మారాల్సిన అవసరముందన్నారు. ఇవాళ ప్రజలకు అన్ని సేవలు ఆన్‌లైన్‌లోనే అందుబాటులోకి వచ్చాయి. ఐటీ రంగంలో భారతీయులకు చాలా నైపుణ్యం ఉంది. నాలెడ్జ్ ఎకానమీకి ఆనాడు ప్రాధాన్యం ఇవ్వడం వల్లే హైదరాబాద్‌కు మేలు జరిగింది. తలసరి ఆదాయంలో తెలంగాణ ప్రముఖంగా మారింది. ఇవాళ ప్రపంచంలో ఎక్కడ చూసినా భారతీయులే ఉన్నారు. ఐటీ సంస్థల్లో పనిచేస్తున్న భారతీయుల్లో దాదాపు 30 శాతం ఏపీ వారే. ప్రపంచంలోని నలుగురు ఐటీ- నిపుణుల్లో ఒకరు భారత్‌కు చెందినవారు ఉన్నారు. భారతీయ ఐటీ- నిపుణులు ప్రతి నలుగురిలో ఒకరు ఏపీకి చెందినవారే కావడం విశేషం.

# నళినికి అండగా ఉంటాం

**హైదరాబాద్,**

మాజీ డీఎస్పీ నళిని తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు సోషల్ మీడియా ద్వారా వెల్లడించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావును నళిని ఇంటికి పంపించారు. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ డీఎస్పీని యాదాద్రిభువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు కలిశారు. నళినిని కలెక్టర్ కలిసి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సాయం కావాలన్నా..ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్టు- కలెక్టర్ ఆమెకు వివరించారు. సర్వీసు ఇష్యూలు ఏం ఉన్నా నిబంధనల మేరకు త్వరలోనే పరిష్కరిస్తామన్న సీఎం సందేశాన్ని నళినికి తెలియజేశారు కలెక్టర్ హనుమంతరావు. సోషల్ మీడియా పోస్టులో నళిని ఇలా రాసుకొచ్చారు.. ఒక అధికారిణిగా, ఉద్యమకారిణిగా, రాజకీయవేత్తగా, ఆయుర్వేద ఆరోగ్య సేవిక గా, ఆధ్యాత్మిక వేత్తగా సాగిన నా జీవితం ముగియబోతోంది. నాఆరోగ్య పరిస్థితి నెల రోజులుగా సీరియస్ గా ఉంది. ప్రస్తుతం క్రిటికల్ పొజిషన్ లో ఉన్నాను. మూడురోజుల నుండి నిద్ర లేదు. రాత్రంతా మహా మృత్యుంజయ మంత్రాన్ని జపిస్తూ గడుపుతున్నాను. ఎనిమిది ఏండ్ల క్రితం సోకిన విలక్షణ కీళ్ల జబ్బు గత రెండు నెలలుగా -టైఫాయిడ్ , డెంగ్యూ, చికెన్ గున్యా వైరస్ల వల్ల తీవ్ర స్థాయికి చేరింది. కనకణం పేలిపోతున్నట్లు-, ఏ కీలుకా కీలు విరిచేసినట్లు- నొప్పి. తట్టుకోలేక పోతున్నాను అంటూ తన బాధను వెల్లడించింది.

# బస్ ఢీకొనడంతో గాయపడ్డ బైకర్

### వెంటనే ఆస్పత్రికి తరలించిన మంత్రి సీతక్క

**ములుగు**

బైకును బస్సు ఢీకొట్టడంతో బైకు పైన ప్రయాణిస్తున్న వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఏటూరు నాగారం వెళ్తున్న బస్‌ని చిన్నబోయిన పల్లి నుంచి వస్తున్న బైకర్ ప్రమాదానికి గురయ్యారు. అయితే తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మ సన్నిధికి మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెళ్లనున్నారు. దీంతో ఆ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సీతక్క అనంతరం మంగపేట మండల పర్యటనకు వెళ్తున్న క్రమంలో గాయాలతో ఉన్న వ్యక్తిని చూశారు. వెంటనే దగ్గరుండి అతడిని హాస్పటల్‌కు పంపించి మానవత్వం చాటుకున్నారు. మంత్రి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ- చైర్మన్ రేగ కల్యాణితో పాటు- కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# సింగరేణి ఓ ఉద్యోగాల గని

### మీడియా సమావేశంలో భట్టి

**హైదరాబాద్,**

సింగరేణి సంస్థ బొగ్గు గని మాత్రమే కాదని, అది ఒక ఉద్యోగ గని అని డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క తెలిపారు. సింగరేణి సంస్థ రాష్ట్రప్రభుత్వానికి ఆత్మవంటిదని అన్నారు. సింగరేణి కార్మికులకు బోనస్ ప్రకటించిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సింగరేణి సంస్థను జాగ్రత్తగా నడుపుతున్న కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న సింగరేణి యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. సింగరేణి సంస్థలో అన్ని రకాల ఉద్యోగులు కలిసి 71 వేల మంది ఉన్నారని, రాష్ట్రప్రభుత్వం, సింగరేణి సంస్థ కలిసి గొప్ప నిర్ణయం తీసుకున్నాయని అన్నారు. సింగరేణి లాభాల్లో కొంత మొత్తాన్ని ఉద్యోగులకు పంపిణీ చేయాలని నిర్ణయించామని, గత పదేళ్లుగా సింగరేణి సంస్థ కొత్త బ్లాక్ లకు వేలంలో పాల్గొనలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి లాభాల్లో 34 శాతాన్ని కార్మికులకు పంచాలని నిర్ణయం తీసుకున్నామని, ఒక్కో కార్మికుడికి బోనస్ రూ. 1,95,610 పంపిణీ జరుగుతుందని అన్నారు. మొత్తంగా రూ. 819 కోట్లను సింగరేణి కార్మికులకు పంపిణీ చేస్తామని, సింగరేణి సంస్థ మొత్తంగా రూ.6,394 కోట్లు- ఆర్జించిందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# కెటిఆర్‌తో ట్రిప్ ఆర్ బాధితుల భేటీ

### స్థానిక ఎన్నికలు బహిష్కరించాలని పిలుపు

**హైదరాబాద్,**

ట్రిపుల్ ఆర్ కారణంగా అన్యాయం జరిగితే నిలదీయాలని, స్థానిక ఎన్నికలను బహిష్కరించాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ సూచించారు. నల్గొండ, సూర్యాపేట జిల్లాకు చెందిన ఆర్ఆర్ఆర్ బాధితులంతా ఐకమత్యంగా ఉండాలని కేటీఆర్ సూచించారు. నల్గొండ, సూర్యాపేట జిల్లాల ట్రిపుల్ ఆర్ బాధితులు సోమవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిసి సమస్యలు విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మీ సమస్య పరిష్కరించకపోతే త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలు బహిష్కరించాలని సూచించారు. స్థానిక ఎన్నికలు బహిష్కరించడం వల్ల మీ సమస్య ఢిల్లీకి వెళ్తుంది. అసెంబ్లీలో మాకు మైక్ ఇవ్వట్లేదు. మైక్ ఇచ్చేందుకు కూడా ప్రభుత్వం భయపడుతోంది. కత్తి వాళ్ల చేతిలో పెట్టారు.. మమ్మల్ని యుద్ధం చేయమంటున్నారు. కాంగ్రెస్ నేతల భూముల్లో రోడ్డు వెళ్లకుండా అలైన్‌మెంట్ మార్చడం కొత్తేంకాదు. గతంలో ఔటర్ రింగ్ రోడ్డు వేసినప్పుడు కూడా అష్ట వంకర్లు తిప్పారు. గతంలో ఓఆర్ఆర్‌కు భూసేకరణ సమయంలో భూమికి బదులు భూమి ఇచ్చారు. ట్రిపుల్ ఆర్ వల్ల భూమి కోల్పోతున్న రైతులకు భూమి కావాలంటే పోరాటం చేయొచ్చు. అలైన్‌మెంట్ శాస్త్రీయంగా ఉండాలని ఉద్యమం చేద్దాం అని కేటీఆర్ అన్నారు. ఈ సమావేశంలో పార్టీ నేతలు జగదీశ్‌రెడ్డి, కర్నె ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఆర్‌పై స్పష్టత ఇవ్వండి

**హైదరాబాద్,**

రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ మార్పు, నిర్వాసితులకు పరిహారంపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టతనివ్వాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదలచేశారు. రైతులతో మాట్లాడకుండా, గ్రామసభలు నిర్వహించకుండా, భూసేకరణలో స్పష్టతలేకుండా బలవంతంగా భూములను తీసుకోవాలని ప్రయత్నిస్తే రైతుల నుంచి ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. 8 జిల్లాలు, 33 మండలాలు, 163 గ్రామాల పరిధిలో ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ కోసం 100 మీటర్ల వెడల్పుతో రోడ్డు నిర్మించాలని హెచ్‌ఎండీఏ మొదట నోటిఫికేషన్ ఇచ్చిందని, దాన్ని మార్చి రెండోసారి, మళ్లీ మూడోసారి అలైన్‌మెంట్‌ను విడుదల చేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నట్టు- జాన్‌వెస్లీ తెలిపారు.

# పరకామణి చోరీపై త్వరలో సిట్ విచారణ

### చోరీ జరిగిన మరుసటి రోజే ఛార్జ్‌షీట్

### అంతా అనుమానంగా ఉందన్నమంత్రి లోకేశ్

### ప్రైవేట్ మెడికల్ కాళాశాలలపై పిపిపి విధానం

**అమరావతి**

పరకామణి చోరీపై త్వరలో సిట్ విచారణకు నియమిస్తామని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. పరకామణి చోరీ దొంగలను దేవుడు కూడా వదలలేదని.. అందుకనే బయటకు వచ్చిందన్నారు. సోమవారం అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మంత్రి మాట్లాడుతూ.. అసలు తిరుమల ప్రసాదం లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడటం ఏమిటి.. అసలు నెయ్యిలో నెయ్యే లేదని తేల్చారని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. 29 ఏప్రిల్ 2023న రాత్రి 11 గంటలకు తిరుపతి పరకామణిలో చోరీ జరిగిందని.. మరుసటి రోజు వెంటనే చార్జిషీట్ వేశారని.. అంటే వెంటనే చార్జిషీట్ సిద్ధం చేసుకున్నారని తెలిపారు. పైగా ఇంత పెద్ద నేరానికి 41 సీఆర్‌పీసీ నోటీస్ ఇచ్చారన్నారన్నారు. ఇప్పుడు దేవుడే బయటకు తీశారని అన్నారు. మెడికల్ కళాశాలలు ప్రైవేట్‌పరం చేయడం లేదని.. కేవలం పీపీపీ మోడ్‌లో వెళ్తున్నామని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. రోడ్లు కూడా అదే విధానంలో చేస్తున్నామని అన్నారు. పులివెందులలో జగన్ కనీసం కాలేజీ కట్టలేదన్నారు. దీనిపై అసెంబ్లీ, శాసన మండలిలో ప్రభుత్వ వైఖరి స్పష్టం చేస్తామని చెప్పారు. అమ్మ అన్నం పెట్టదు... అడుక్కు తిననివ్వదు అన్నట్టు- జగన్ వైఖరి ఉందని ఎద్దేవా చేశారు. 1994లో చంద్రబాబు కాంగ్రెస్ వారి మాట వినుంటే స్టేట్‌లో ఇన్ని ఇంజనీరింగ్ కళాశాలలు వచ్చేవా అని ప్రశ్నించారు. అదే ప్రిజనరీ, విజనరీకి ఉన్న తేడా అని అన్నారు. విశాఖకు త్వరలో టీసీఎస్ వస్తుందని.. ఇప్పటికే టీసీఎస్‌లో రిక్రూట్‌మెంట్ ప్రారంభమైందని తెలిపారు. జీఎస్టీ కొత్త విధానం వల్ల ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుందని.. దీని ద్వారా సొసైటీ-లోకి డబ్బు వస్తుందన్నారు. అలాగే ఆర్థిక పురోగతి ఉంటు-ందని... ఫలితంగా పన్ను చెల్లింపు కూడా ఉంటుందని వెల్లడించారు. మూడు నెలల్లో కాలేజీ ఫీజ్ రీయింబర్స్ మెంట్ మూడు బకాయిలు వెంటనే చెల్లిస్తామని ప్రకటించారు. జగన్ హయాంలోని మూడు నెలలు బకాయిలు ఏం చేయాలనేది త్వరలోనే నిర్ణయిస్తామని తెలిపారు. తమ హయాంలో ఉన్న మూడు నెలలు క్లియర్ చేసి ఆ తరువాత -టైమ్ షెడ్యూల్‌లో ఇచ్చేస్తామని మంత్రి వెల్లడించారు. ప్రతీ విద్యా సంవత్సరం ప్రారంభంలో డీఎస్సీ ఉంటుందని ప్రకటించారు. పరిశ్రమలకు అవగాహన ఒప్పందం చేసుకోవడం కాదని.. వెంటనే గ్రౌండ్ చేయడంపై దృష్టి పెట్టామన్నారు. పరిశ్రమలు తీసుకొచ్చేందుకు తాము మూడు సూత్రాలు చెబుతున్నామని చెప్పారు. చంద్రబాబు విజినరీ, సమర్థ నాయకత్వం, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్‌లను తాము విదేశాల్లో చెబుతున్నామన్నారు. టీసీఎస్‌కు మిలీనియం బ్లాక్‌లో ఇచ్చామని... మిగతా కంపెనీలకూ తాము అలానే ఇస్తున్నామని తెలిపారు.

# జీఎస్టీ సంస్కరణలు భవిష్యత్‌లో గేమ్ ఛేంజర్

### మేడిన్ ఇండియా మరింత బలోపేతం

### స్వదేశీ వస్తువులనే వినియోగించాలి

### జిఎస్టీ లాభాలపై కరపత్రాలతో ఇంటింటి ప్రచారం

### అసెంబ్లీలో వెల్లడించిన సిఎం చంద్రబాబు నాయుడు

**అమరావతి,**

జీఎస్టీ సంస్కరణల తో మేడిన్ ఇండియా మరింత బలోపేతం అవుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. బలమైన, సమతుల్యమైన సమాజ నిర్మాణమే లక్ష్యమని ఉద్ఘాటించారు. జీఎస్టీ సంస్కరణలతో ఏపీ ప్రజలకు రూ.8వేల కోట్ల లాభం వస్తుందని తెలిపారు. స్వదేశీ, మేకిన్ ఇండియా ప్రచారం మరింత ఊపందుకోవాలని సూచించారు. సోమవారం జీఎస్టీ సంస్కరణలపై ఏపీ అసెంబ్లీలో సీఎం చంద్రబాబు మాట్లాడారు . గృహోపయోగ వస్తువుల వినియోగం బాగా పెరుగుతోందని చెప్పుకొచ్చారు. దేశీయ ఉత్పత్తులు కొనాలని.. దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని దిశానిర్దేశర చేశారు. దసరా నుంచి దీపావళి వరకు జీఎస్టీ ఉత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. నాలుగు వారాల్లో జీఎస్టీపై 65 సమావేశాలు ఏపీలో నిర్వహిస్తామని వెల్లడించారు. జీఎస్టీ సంస్కరణలు భవిష్యత్‌లో గేమ్ ఛేంజర్ అని ఉద్ఘాటించారు. జీఎస్టీ సంస్కరణలతో ప్రజల జీవితాల్లో అనేక మార్పులు వస్తాయని చెప్పుకొచ్చారు. స్వర్ణాంధ్ర దిశగా ముందుకెళ్లేందుకు జీఎస్టీ సంస్కరణలు దోహదం చేస్తాయని పేర్కొన్నారు. జీఎస్టీపై ఓ యాక్షన్ ప్లాన్ రూపొందిస్తాం. సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ అని ప్రధానమంత్రి నరేంద్ మోదీ చెప్పారు. జీఎస్టీ ఫలితాలు పేదలకు అన్నివర్గాల స్టేక్ హోల్డర్‌లకు చేర్చాలి. దీనికి 30 రోజులు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాం. దీని అమలుకు ఒక కమిటీ- వేశాం. హెచ్ఆర్డీ మంత్రి లోకేష్ , ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, హోమంత్రి వంగలపూడి అనిత, టూరిజం మంత్రి కందుల దుర్గేష్‌లతో ఈ కమిటీ- వేశాం. జీఎస్టీ సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థలో కొత్త దశకు నాంది పలుకుతున్నాయని ప్రధాని మోదీ అన్నారు. ఏపీకి సంబంధించి ప్రగతిశీల విధానాల ద్వారా పేదల, మధ్యతరగతి జీవితాలను మార్చాలి. దీనికి సూపర్ జీఎస్టీ, సూపర్ సిక్స్, పీ4లు ఏపీని స్వర్ణాంధ్ర వైపు నడిపిస్తాయి. ప్రతి ఒక్కరికి, ప్రతి ఇంటికి బెనిఫిట్ వస్తుంది. మన రాష్ట్రానికి రూ.8వేల కోట్ల లబ్ది ఉంటుంది. చిన్న వ్యాపారులకు ప్రయోజనం కలుగుతుంది. ఎంఎస్ఎంఈలకు ఊపు వస్తుంది. మేక్ ఇన్ ఇండియాకు దోహదం చేస్తుంది. మన బ్రాండ్‌లు అంతర్జాతీయ బ్రాండ్‌లు అవుతాయి. సెల్ఫ్ రిలయంట్ ఎకానమీకి ఇది దోహదం చేస్తుంది. భారతీయ ఉత్పత్తులను కొంటే అది కేవలం ఒక లావాదేవి మాత్రమే కాదు అది మన సమాజ అభివృద్ధికి హామీ'అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు.. ఇంటింటికీ జీఎస్టీ కరపత్రాలు తీసుకెళ్లి అగ్రికల్చర్, ఇతర అంశాల్లో ఎలా లబ్ధి కలుగుతుందో వివరిస్తాం. జీఎస్టీ సవరణలతో డిజిటల్ ఇండియా, డిజిటల్ ఆంధ్రప్రదేశ్ సాధ్యం. చాలా వరకూ 15వేల గ్రామ సచివాలయాల్లో మీటింగ్‌లు పెట్టి అందరిని ఇన్వాల్వ్ చేస్తాం. 10వేల రైతు సేవా కేంద్రాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తాం. అక్టోబర్ 7, 8 తేదీల్లో విద్యాసంస్థల్లో జీఎస్టీ గురించి వివరిస్తాం. అక్టోబర్ 9న విలేజ్ హెల్త్ సెంటర్‌లు, వెల్ నెస్ సెంటర్‌లలో కార్యక్రమం నిర్వహిస్తాం. బిల్డింగ్ వర్కర్‌లు, అక్టోబర్ 11న 850 సెంటర్లలో కార్యక్రమం నిర్వహిస్తాం. అక్టోబర్ 16న ట్రాన్స్‌పోర్టు లాజిస్టిక్స్ , 200 ప్రాంతాల్లో సమావేశాలు నిర్వహిస్తాం. లాస్ట్ వన్ వీక్‌లో షాపింగ్ అండ్ కల్చరల్ ప్రోగ్రాంలు నిర్వహిస్తాం. విలేజ్ సెక్ర-టె-రియట్, రైతు సేవాకేంద్రాల్లో ఎక్కడికక్కడ ఒక్కోక్కరిని ఏర్పాటు-చేసి ప్రజల్లోకి తీసుకెళ్తాం. మీడియా, హోర్డింగ్స్ , ఇంటర్వ్యూలు ఇవ్వడం, పాడ్ కాస్ట్‌లు ఇంటర్వ్యూలు, సెలబ్రెటీ-లతో మాట్లాడించి అన్ని చేస్తాం. ఎమ్మెల్యేలు ఇచ్చే అంశాలను కూడా మంత్రి వర్గ ఉపసంఘం ఇక్లూడ్ చేస్తుంది. శాండ్ ఆర్ట్ ఇన్ ఏపీ బీచెస్ నిర్వహిస్తాం. ఈ సంవత్సరం బ్రహ్మాండంగా ఆనందంగా పండుగలను ప్రజలు చేసుకోవాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## దేశానికి ఈరోజు శుభదినం

**అమరావతి,**

ఈరోజు భారతదేశానికి శుభదినమని మంత్రి సత్యాకుమార్, బిజెపి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు అన్నారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజల తరపున ప్రధాని నరేంద్ర మోదీకి అభినందనలు తెలియజేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. జీఎస్టీ సంస్కరణలు తీసుకువచ్చి నాలుగు స్లాబులను రెండు స్లాబులకు ప్రధాని తీసుకువచ్చారని తెలిపారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



## కీలక ఆటగాళ్లను వదులుకోనున్న ఆర్సీబీ

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 19వ ఎడిషన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఘనంగా ఆరంభించాలని చూస్తోంది. రజత్ పాటిదార్ నాయకత్వంలో జట్టు గత ఎడిషన్‌లో పంజాబ్ కింగ్స్‌ను ఫైనల్‌లో ఓడించి తొలి ఇండియన్ ప్రీమియర్ లీగ్ టైటిల్‌ను గెలుచుకుంది. ఇదే ఉత్సాహం వచ్చే సీజన్ స్టార్ట్ చేయాలని ప్లాన్ చేస్తోంది. అందుకే జట్టులో మార్పులు చేర్పులకు డిసెంబర్‌లో జరిగే వేలంలో పాల్గొనేందుకు కసరత్తు షురూ చేసింది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 కోసం డిసెంబ్‌లో మినీ వేలం నిర్వహిస్తారు. ఇందులో ఆటగాళ్లను కొనుగోలు చేసి జట్లలో కొన్ని మార్పులు చేయాలని అన్ని టీంలు చూస్తాయి. వేలంలో పాల్గొనేందుకు వీలుగా ముందు జట్లు కొంతమంది ఆటగాళ్లను రిలీజ్ చేస్తాయి. అలాంటి పనే ఆర్సీబీ కూడా చేయబోతోంది. ఆర్సీబీ నలుగురు ఆటగాళ్లను విడుదల చేయవచ్చని తెలుస్తోంది. ఇంగ్లాండ్ ఆల్ రౌండర్ లియామ్ లివింగ్‌స్టోన్‌ను ఇండియన్ ప్రీమియర్ లీగ్2025 కంటే




ముందు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 8.75 కోట్ల రూపాయలకు కొనుగోలు చేసింది. అతను 2022 నుంచి 2024 వరకు పంజాబ్ కింగ్స్ తరపున 11.50 కోట్లకు ఆడాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో అతని ప్రదర్శన తీవ్ర నిరాశపరిచింది, చనాలను అందుకోలేకపోయింది. అతను 8 ఇన్నింగ్స్‌లలో 112 పరుగులు చేశాడు. తన బౌలింగ్‌లో పెద్దగా రాణించలేకపోయాడు. కేవలం 2 వికెట్లు మాత్రమే తీసుకున్నాడు. అందుకే ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 వేలానికి ముందు లివింగ్‌స్టోన్‌ను విడుదల చేయాలని ఆర్సీబీ భావిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. గత సీజన్‌లో గాయపడిన దేవదత్ పాడిక్కల్ స్థానంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మయాంక్ అగర్వాల్‌ను నియమించుకుంది. అతను 2025లో ఆర్సీబీ తరపున నాలుగు మ్యాచ్‌లు ఆడాడు, 148.43 స్ట్రైక్ రేట్‌తో 95 పరుగులు చేశాడు. తదుపరి సీజన్‌కు పాడిక్కల్ అందుబాటులో ఉంటాడు, కాబట్టి వేలానికి ఎక్కువ డబ్బు సంపాదించడానికి జట్టు మయాంక్‌ను విడుదల చేయడాన్ని మొగ్గు చూపే అవకాశం ఉంది. మయాంక్ అగర్వాల్ రికార్డులో ఐదు జట్లకు 131 మ్యాచ్‌లు ఉన్నాయి, 2,756 పరుగులు చేశాడు. అతను ఒక సెంచరీ మరియు 13 హాఫ్ సెంచరీలు చేశాడు. దక్షిణాఫ్రికా ఫాస్ట్ బౌలర్ లుంగి ఎంగ్డి మంచి బౌలర్, కానీ అతను పెద్దగా ప్రభావం చూపలేదు. అతన్ని మొదట చెన్నై, తరువాత ఢిల్లీ క్యాపిటల్స్ 50 లక్షలకు కొనుగోలు చేశాయి. గత ఎడిషన్‌కు ముందు, అతన్ని బెంగుళూరు 1 కోటి రూపాయలకు కొనుగోలు చేసింది. ఇది అతని బేస్ ప్రైస్. అయితే, అతను మొత్తం సీజన్‌లో కేవలం 2 మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు, 4 వికెట్లు తీసుకున్నాడు. రికార్డుల గురించి చెప్పాలంటే, 2018 నుంచి ఆడుతున్న లుంగి ఎంగ్డి 16 మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు, ఏ సీజన్‌లోనూ అతను అన్ని మ్యాచ్‌లు ఆడలేదు. ఆ మ్యాచ్‌లలో అతనికి 29 వికెట్లు ఉన్నాయి.బెంగుళూరు వేలానికి ముందు అతన్ని విడుదల చేయవచ్చు. లియామ్ లివింగ్‌స్టోన్ 49 మ్యాచ్‌లలో ఏడు హాఫ్ సెంచరీలతో సహా 1051 పరుగులు చేశాడు. అతని స్ట్రైక్ రేట్ 158.76, 13 వికెట్లు కూడా తీసుకున్నాడు.





## అభిషేక్ శర్మ రికార్డుల మోత..

భారత ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ అభిషేక్ శర్మ పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్లో వీర విహారం చేశాడు. ఆదివారం రాత్రి పాక్‌తో జరిగిన మ్యాచులో అభిషేక్ 39 బంతుల్లో 74 పరుగులు చేసి హాఫ్ సెంచరీతో అదరగొట్టాడు. ఈ ఇన్నింగ్స్ లో తొలి బంతికే సిక్స్ కొట్టి ఔరా అనిపించాడు. అంతర్జాతీయ టీ20ల్లో తొలి బంతికి రెండు మ్యాచ్‌లలో సిక్స్‌లు బాదిన తొలి భారత బ్యాటర్‌గా నిలిచాడు. అభిషేక్ నిన్నటి %×చీణ జం్ర్రాూఖ% మ్యాచులో 6 ఫోర్లు, 5 సిక్సర్లు బాదాడు. ఈ భారత బ్యాట్స్‌మన్ కేవలం 29 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించాడు. దీంతో పాకిస్తాన్ మీద అత్యంత వేగంగా అర్ధ సెంచరీ సాధించిన భారత బ్యాటర్‌గా ఘనత సాధించాడు. ఈ అద్భుత ఇన్నింగ్స్‌కుగానూ అభిషేక్ 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా ఎంపికయ్యాడు. పాకిస్తాన్తో జరిగిన



మ్యాచ్లో తన గురువు యువరాజ్ రికార్డును కూడా అభిషేక్ శర్మ బద్దలు కొట్టాడు. భారత్, పాకిస్తాన్ మధ్య మ్యాచ్ ఎల్లప్పుడూ హై-వోల్టేజ్ పోరు తప్పదు. ఈ మ్యాచ్లో ఆటగాళ్లు భారీ పరుగుల కోసం ప్రయత్నిస్తారు. అదే సమయంలో భారత్-పాకిస్తాన్ మధ్య జరిగిన మ్యాచ్లో




అత్యంత వేగంగా అర్ధ శతకాలు బాదిన ఆటగాళ్లలో 2 దేశాల బ్యాటర్లు ఉన్నారు. ఈ జాబితాలో మహ్మద్ హఫీజ్ నెంబర్ వన్ గా ఉన్నాడు.భారత్, పాకిస్తాన్ మధ్య జరిగే మ్యాచ్లో అత్యంత వేగంగా అర్ధ శతకం సాధించిన రికార్డు పాకిస్తాన్ బ్యాటర్ మహమ్మద్ హఫీజ్ పేరిట ఉంది. హఫీజ్ 2012లో అహ్మదాబాద్ వేదికగా 23 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు.భారత ఓపెనర్ అభిషేక్ శర్మ ఈ జాబితాలో రెండో స్థానంలో ఉన్నాడు. అభిషేక్ పాకిస్తాన్తో నిన్న జరిగిన మ్యాచ్లో దాదాపు 190 స్ట్రైక్ రేట్‌తో 74 పరుగులు చేశాడు. అభిషేక్ కేవలం 24 బంతుల్లోనే అర్ధ సెంచరీ సాధించాడు.భారత ఆల్ రౌండర్ బ్యాటర్ యువరాజ్ సింగ్ ఈ జాబితాలో మూడో స్థానంలో నిలిచాడు. యువరాజ్ 2012లో అహ్మదాబాద్ వేదికగా పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో 29 బంతుల్లో అర్ధ శతకం చేశాడు. పాకిస్తాన్ బ్యాటర్ ఇఫ్తిఖర్ అహ్మద్ ఈ జాబితాలో 4వ స్థానంలో నిలిచాడు. ఇఫ్తిఖర్ 2022లో మెల్‌బోర్న్ వేదికగా భారత్‌తో జరిగిన మ్యాచ్లో 32 బంతుల్లో అర్ధ శతకం బాదాడు. పాకిస్తాన్ బ్యాటర్ మిస్బా ఉల్ హక్ ఈ జాబితాలో 5వ స్థానంలో ఉన్నాడు. 2007లో దర్బన్లో జరిగిన మ్యాచులో మిస్బా 33 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించాడు.పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచులో వేగంగా హాఫ్ సెంచరీ చేసిన భారత బ్యాటర్ గా నిలిచాడు. అంతర్జాతీయ టీ20ల్లో తొలి బంతికే సిక్సర్లు రెండు మ్యాచులలో కొట్టిన తొలి భారత బ్యాటర్ అభిషేక్. దాంతో పాటు అత్యంత వేగంగా 50 సిక్సర్లు బాదిన తొలి బ్యాటర్ కూడా ఇతడే. టీ20ల్లో ఎదుర్కొన్న అతి తక్కువ బంతుల్లోనే 50 సిక్స్‌లు బాదిన రికార్డు సాధించాడు. తాను ఎదుర్కొన్న 331 బంతుల్లో అభిషేక్ శర్మ 50 సిక్సర్లు బాదాడు. గతంలో ఈ రికార్డు వెస్టిండీస్ బ్యాటర్ ఎవిన్ లూయిస్ (366 బంతుల్లో) పేరిట ఉండేది. ఈ జాబితాలో 3వ స్థానంలో రస్సెల్, 5వ స్థానంలో భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఉన్నాడు.




## థర్డ్ అంపైర్‌పై పాకిస్థాన్ ఆరోపణలు

భారత్?తో మ్యాచ్?లో ఓడిన ప్రతీసారి ఏదో విధంగా కొత్త వివాదాలకు తెర లేపుతుంది. టీమ్‌ఇండియా తాము చిత్తుగా ఓడిన విషయాన్ని వదిలేసి కాంట్రవర్సీలు సృష్టించడం




పాకిస్థాన్?కు అలవాటు అయిపోయింది. గ్రూప్ దశలో మ్యాచ్ అనంతరం టీమ్‌ఇండియా ప్లేయర్లు షెక్?హ్యాండ్ ఇవ్వకపోవడానికి రిఫరీ అండీ పైక్రాఫ్ట్?ను పీసీబీ దోషిగా చూపింది. తాజాగా సూపర్ 4 మ్యాచ్? తర్వాత థర్డ్ అంపైర్?పై ఐసీసీకి ఫిర్యాదు చేసింది. పాకిస్థాన్ ఇన్నింగ్స్? మూడో ఓవర్లో ఫకర్ జమాన్? క్యాచౌట్?గా పెవిలియన్?కు చేరాడు. హార్దిక్ పాండ్య బౌలింగ్?లో ఫకర్ జమాన్ షాట్ ఆడబోగా, బంతి బ్యాట్?ను తాకి వికెట్ కీపర్ వైపునకు వెళ్లింది. కీపర్ సంజు శాంసన్ ఈ బంతిని అద్భుతంగా క్యాచ్ పట్టుకొని అప్పీల్ చేశాడు. అయితే క్యాచ్‌పై క్లారిటీ లేకపోవడంతో ఫీల్డ్ అంపైర్లు థర్డ్ అంపైర్‌కు రిఫర్ చేశారు. థర్డ్ అంపైర్ వివిధ యాంగిల్స్?లో రిప్లైలో పరిశీంచిన తర్వాత ఔట్?గా ప్రకటించారు. జమాన్ అసహనంతో మైదానం వీడాడు. బంతి కిందే శాంసన్ గ్లౌవ్స్ ఉన్నట్లు రిప్లైలో తెలుస్తోంది. దీంతో థర్డ్ అంపైర్ తన నిర్ణయాన్ని ఔట్?గా ప్రకటించారు. అయితే జమాన్ ఔట్ అవ్వడం తమ జట్టుకు నష్టం




కలిగించిందని, మ్యాచ్?లో అంపైర్లు భారత్?కు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని పాక్ మాజీలు విమర్శలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే జమాన్ ఔట్ వ్యవహారంలో పాక్ టీమ్ మేనేజ్?మెంట్ ఐసీసీ ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది.మ్యాచ్ అనంతరం, ఫఖర్ జమాన్ క్యాచ్?పై పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ అలీ అఘా స్పందించాడు. "ఆ నిర్ణయం గురించి నాకు తెలియదు. అది స్పష్టంగా అంపైర్ పని. అయితే అంపైర్లు కూడా తప్పులు చేయవచ్చు. నాకు దానితో ఎటువంటి సమస్య లేదు. కానీ బంతి కీపర్?కు చేరకుండానే బౌన్స్ అయినట్లు కనిపిస్తోంది. అప్పటికే అతడు బ్యాటింగ్ చేస్తున్న తీరును బట్టి, జమాన్ పవర్ ప్లే మొత్తం క్రీజులో ఉండి ఉంటే మేం 190 పరుగులు చేసి ఉండేవాళ్లం. కానీ నాకు తెలిసి బంతి కీపర్?కు చేరకుండానే బౌన్స్ అయింది" అని పాక్ కెప్టెన్ అన్నాడు.తొలి మ్యాచ్?లో టీమ్‌ఇండియా ఆటగాళ్లు పాక్ ప్లేయర్లకు షేక్ హ్యాండ్ ఇవ్వకపోవడానికి కూడా పీసీబీ రిఫరీ పైక్రాఫ్ట్?ను బాధ్యుడిని చేసింది. అతడిపై చర్యలు తీసుకోవాలని, లేదంటే తాము ఆసియా కప్ టోర్నీ నుంచి వైదొలుగుతామని చెప్పినట్లు వార్తలు వచ్చాయి. కానీ, పీసీబీ డిమాండ్?ను ఐసీసీ తిరస్కరించింది. ఆదివారం నాటి మ్యాచ్?కు కూడా పైక్రాఫ్ట్?నే రిఫరీగా నియమించింది. ఇక తాజాగా క్యాచౌట్ విషయంలో మరోసారి కాంట్రవర్సీ చేయాలని ప్రయత్నిస్తోంది. ఇలా మ్యాచ్?లో ఓడిన ప్రతిసారీ పాక్ కొత్త రాగం ఎత్తుకోవడం మామూలైపోయింది!172 పరుగుల ఛేదనను భారత్ ధీటుగా ఆరంభించింది. ఓపెనర్లు అభిషేక్ (75 పరుగులు), గిల్ (47 పరుగులు) మంచి ఆరంభం ఇచ్చారు. ఈ ఇద్దరూ తొలి వికెట్?కు 9.4 ఓవర్లలోనే 105 పరుగులు జోడించారు. ఆ తర్వాత వరుసగా వికెట్లు పడినా, తిలక్ వర్మ (30 పరుగులు) రాణించాడు. 8 పరుగులు కావాల్సిన దశలో వర్మ వరుసగా 6, 4 బాది మ్యాచ్?ను ముగించాడు.



# జీతాలు ఇప్పించండి....

**సూర్యాపేట, సెప్టెంబర్ 25 (అక్షర కలం ):**

5 నెలలుగా జీతాలు లేకుండా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని, సంబంధిత ఏజెన్సీ ద్వారా ఇప్పించాలని, లేనిచో చర్యలు తీసుకోవాలని టీఎస్ వ్యాన్, వీడియో కాన్ఫరెన్స్ ఇంజినీర్లు అధికారులను విజ్ఞప్తి చేశారు. సూర్యాపేట జిల్లాలోని జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో, మండల రెవెన్యూ అధికారి కార్యాలయాల్లో పనిచేస్తున్న టీఎస్ వ్యాన్, వీడియో కాన్ఫరెన్స్ ఇంజినీర్లు గత ఐదు నెలలుగా జీతాలు పొందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులపై అడిషనల్ కలెక్టర్ సీతారామారావుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఏజెన్సీ అయిన అక్షర ఎంటర్‌ప్రైజెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా నియమించబడి అన్ని ప్రభుత్వ శాఖలలో జిల్లాలో, మండలాల్లో సేవలు అందిస్తున్నామనీ, సిబ్బందికి గత అయిదు నెలలుగా జీతాలు చెల్లించకపోవడం వల్ల తీవ్ర ఆర్థిక సంక్షోభానికి లోనవుతున్నట్లు తెలిపారు. ఇంటి ఖర్చులు, విద్య, వైద్య ఖర్చులు కూడా భరించలేని స్థితికి చేరుకున్నామనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులలో సేవలను కొనసాగించడం కూడా– కష్టంగా మారిందని తెలిపారు. దీని వల్ల వాళ్ళు ప్రభుత్వానికి వాళ్ళ సేవలు అందించలేని పరిస్థితి నెలకొందని వాపోయారు. ఈ విషయంలో ఏజెన్సీ యాజమాన్యం బిల్లు రాలేదని సమాధానం చెప్తూ జీతాలు చెల్లిందకుండా ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. తమ జీతాల విషయంలో తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకొని, ఏజెన్సీపై ఒత్తిడి తీసుకుని వచ్చి జీతాల చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంజనీర్లు నవీన్ కుమార్, శ్రీను, ప్రేమానందం, వెంకట్, సైదులు, మధు, శంకర్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.



# వీధి వ్యాపారులకు చేయూతగా లోక కళ్యాణ మేళ

## వీధి వ్యాపారుల అవగాహన కార్యక్రమంలో మేప్మా పిడి, మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి



**సూర్యాపేట సెప్టెంబర్ 23 (అక్షర కలం ):**

సూర్యాపేట పట్టణంలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరుగుతున్న లోకకళ్యాణ మేళలో భాగంగా వీధి వ్యాపారుల ఆర్థికాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు మేప్మా పిడి, మున్సిపల్ కమిషనర్ హన్మంత రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వీధి వ్యాపారులకు పీఎం స్వానిది పథకం కింద మొదటి విడతలో 15 వేల రూపాయలు, రెండో విడతలో 25 వేల రూపాయలు, మూడో విడతలో 50 వేల రూపాయల రుణాలు మంజూరు చేసి, వారి వ్యాపారాల విస్తరణకు తోడ్పడుతున్నామని పేర్కొన్నారు. వ్యాపారుల కుటుంబ సభ్యుల వివరాలు ఆన్లైన్ లో నమోదు చేసి వారికి వివిధ రకాల బీమా పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. స్ట్రీట్ ఫుడ్ వ్యాపారుల కోసం ఆహార భద్రత, పరిశుభ్రతపై ఎఫ్ఎస్ఎస్ఏఐ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అన్నారు . ఎఫ్ఎస్ఎస్ఏఐ కోఆర్డినేటర్ డాక్టర్ శంకర్‌నారాయణ ప్రసంగిస్తూ , శుభ్రత, నాణ్యత ప్రమాణాలపై అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమంలో మేప్మా డీ ఎం సి జి.వసంతకుమార్, జూనియర్ అసిస్టెంట్ అబ్దుల్ ఖదీర్, టీఎంసీ ఇ.శ్వేత, సి.ఒలు ఎన్ .రోజా, సిహెచ్. సువర్ణ, బి.ఉమారాణి, ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివప్రసాద్ ,పాపమ్మతో పాటు పెద్ద సంఖ్యలో వీధి వ్యాపారులు పాల్గొన్నారు.

# తెలంగాణకు కృష్ణా జలాల్లో 70% వాటా కావాలి..

**కే డబ్ల్యూ డి టి ముందు వాదనలు**


**మంత్రి ఉత్తమ్ నేతృత్వంలో కృష్ణా ట్రైబ్యునల్‌లో తెలంగాణ తుది వాదనలు.**

**కృష్ణా–గోదావరి జలాల్లో హక్కుల కోసం రాజీలేని పోరాటం: ఉత్తమ్..**

**అల్మట్టి ఎత్తు పెంపు అంశంపై సుప్రీంకోర్టులో బలమైన వాదనలు వినిపిస్తాం: ఉత్తమ్...**

**హైదరాబాద్, సెప్టెంబర్ 23: (అక్షర కలం ):**

కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు న్యాయమైన వాటా రావాలని కృష్ణా జలాల వివాదాల ట్రైబ్యునల్– ముందు తెలంగాణ వాదనలు వినిపిస్తోందని, మొత్తం 1050 టీఎంసీలలో దాదాపు 70% అంటే 763 టీఎంసీలను తెలంగాణకు కేటాయించాలని రాష్ట్ర ఇరిగేషన్, సివిల్ సప్లయిస్ మంత్రి కాప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సెప్టెంబర్ 23న ఢిల్లీలో మళ్లీ ప్రారంభమైన కృష్ణ ట్రైబ్యునల్ విచారణల అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ కేసు చివరి దశకు చేరుకుందని, ఫిబ్రవరి నుండి తెలంగాణ తుది వాదనలు వినిపిస్తున్నదని ఉత్తమ్ చెప్పారు. ఈ విచారణలు సెక్షన్–3 రిఫరెన్స్ కింద జరుగుతున్నాయని, అన్ని పిటిషన్లు పూర్తయ్యాయని గత కొన్ని నెలలుగా



సీనియర్ అడ్వకేట్ ఎస్.వైద్యనాథన్ తెలంగాణ తరఫున వాదనలు వినిపిస్తున్నారని, ఆయనకు మూడు రోజుల సమయం కేటాయించబడిందని తెలిపారు. కృష్ణా ట్రైబ్యునల్ ముందు స్వయంగా నీటి పారుదల శాఖ మంత్రి హాజరుకావడం బహుశా దేశంలో ఇదే మొదటి సారి అయి ఉంటుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అంశాన్ని ఎంతగానో సీరియస్‌గా తీసుకుంటుందో అర్థం అవుతుందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణకు జరిగిన చారిత్రక అన్యాయాన్ని సరిదిద్దే విధంగా కృషి చేస్తామని స్పష్టం చేశారు. గత కేటాయింపులను వివరించిన ఉత్తమ్, %ఖజీబు–××% అప్పట్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 1005 టీఎంసీలు కేటాయించిందని గుర్తు చేశారు. వీటిలో 811 టీఎంసీలు 75% డిపెండబిలిటీ ఆధారంగా, 49 టీఎంసీలు 65% డిపెండబిలిటీ ఆధారంగా, 145 టీఎంసీలు సగటు ప్రవాహాల ఆధారంగా కేటాయించబడ్డాయి. అదనంగా గోదావరి డైవర్షన్ ద్వారా 45 టీఎంసీలు ఇచ్చారు. మొత్తంగా 1050 టీఎంసీలు కేటాయించబడ్డాయి. సగటు ప్రవాహాల కంటే ఎక్కువగా వచ్చే నీటిని వినియోగించుకోవచ్చని కూడా స్వేచ్ఛ ఇచ్చారు. 2014లో తెలంగాణ వేరుగా ఏర్పడిన తర్వాత ఇప్పుడు కొత్తగా బేసిన్ పారామీటర్ల ఆధారంగా వాటాను కోరుతోందనిఉత్తమ్ తెలిపారు. తెలంగాణ డిమాండ్ శాస్త్రీయమైనది, అంతర్జాతీయంగా అంగీకరించబడిన పారామీటర్ల మీద ఆధారపడి ఉందని. క్యాచ్‌మెంట్ ఏరియా, బేసిన్‌లోని జనాభా, కరవు ప్రాంతం విస్తీర్ణం, సాగు భూములు వంటి అంశాల ఆధారంగా లెక్కలు వేసి 75% డిపెండబుల్ వాటర్‌లో 555 టీఎంసీలు, 65% డిపెండబుల్ వాటర్‌లో 43 టీఎంసీలు, సగటు ప్రవాహాల నుండి 120 టీఎంసీలు, గోదావరి డైవర్షన్ నుండి మొత్తం 45 టీఎంసీలు తెలంగాణకు రావాలని కోరుతున్నారు. మొత్తంగా ఇది 763 టీఎంసీలుగా అవుతుంది. సగటు ప్రవాహాలపై మిగిలిన అదనపు నీటిని వినియోగించే స్వేచ్ఛ కూడా తెలంగాణదేనని ఆయన స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ తనకు కేటాయించబడిన 811 టీఎంసీల్లో పెద్ద భాగాన్ని బేసిన్ వెలుపలికి మళ్లించిందని ఆయన విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ ఇలాంటివి ఆపాలని, బదులుగా ప్రత్యామ్నాయ వనరులను వినియోగించాలని ట్రైబ్యునల్ ముందు తెలంగాణ విన్నవించుకుందని అన్నారు. "అలా మిగిలిన నీటిని ప్రాంతాలలో వాడుకోవాలి.

# న్యాయానికి నీతికి నిలువెత్తు మనిషి ....

## కీ.,శే., కేశబోయిన రాజారాములు ముదిరాజ్,




నల్లగొండ మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో కేశ బోయిన కృష్ణయ్య తండ్రి ముత్తయ్య పుణ్య దంపతులకు 1945 సం,,జనవరి 26న కేశ బోయిన రాజారాములు వ్యవసాయ కుటుంబంలో జన్మించినారు. వ్యవసాయ కుటుంబం వీరికి ముగ్గురు అన్నదమ్ములు కేశబోయిన సీతారాములు, బుగ్గయ్య, లక్ష్మయ్య, ఇద్దరు చెల్లెళ్ళు పిచ్చమ్మ అచ్చమ్మ వీరిని పోషించడంలో రాజారాములు ముఖ్యపాత్ర వహించారు. కష్టపడి అన్నదమ్ములను అభివృద్ధిలోకి తీసుకువచ్చినాడు వీరు భారత కమ్యూనిస్టు పార్టీ ( మార్క్సిస్ట్) పార్టీలో చేరి గ్రామంలో జరిగే అన్యాయాలను రైతు సమస్యలను పరిష్కరించేవారు. ఎవరికైనా ఎక్కడైనా అన్యాయం జరిగిందంటే పరిష్కరించడంలో మొదటి వ్యక్తి. లంచాలను వ్యతిరేకించేవారు పంచాయతీలలో పేదవారల నుండి డిపాజిట్లను, (త్రాగుటకు ఖర్చులను పెద్దమనుషులకు ఇవ్వకుండా నివారించేవారు, పరుల మేలు కోరిన మహనీయుడు కేశ బోయిన రాజారాములు మరో పేరు కేశబోయిన రాజారాములు న్యాయానికి నీతికి నిలువెత్తు మనిషి అతను ఎక్కడైనా అన్యాయం జరిగిందంటే నివారించడానికి నేనున్నానని మొదటి వరుసలో ఉండే మహనీయుడు అతడే కేశబోయిన రాజా రాములు ప్రతి వ్యక్తికి ధైర్యానిచ్చే మహనుభావుడు అతని మాట ప్రగతికి బాట రైతుకు మూట అతని ధ్యేయం రైతుకు అభివృద్ధికి మూలం అతని మార్గం అందరికీ సమన్యాయం...అన్యాయం జరిగిందంటే మొదటి వరుసలో ఉండే మొదటి వ్యక్తి రాజా రాములు కృష్ణాన్ని నమ్మిన మహనీయుడు అతడు తమ జీవితం కడదాకా సమస్యలపై పోరాటం చేసిన మహనుభావుడు అతనే కేశబోయిన రాజారాములు అందుకే అందుకే మా జోహార్లు.....జోహార్లు నీ కయ్య రాజారాములు...,..??

### కుటుంబ నేపథ్యం....

కీ.,శే.,కేశబోయిన రాజారాములు లక్ష్మమ్మ దంపతులకు ఏకైక కుమారుడు కేశబోయిన శంకర్ ముదిరాజ్ బీఎస్సీ, బీఈడీ, ఎమ్మార్వో గా పనిచేసి పదవి విరమణ పొందిన తరువాత ఎల్.ఎల్.బి పూర్తి చేసి ప్రస్తుతం న్యాయవాదిగా పనిచేయుచున్నారు. ముదిరాజ్ సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షునిగా పనిచేయుచు ముదిరాజులను బిసి-డి నుండి ఏ గ్రూపులోనికి చేర్చుట కొరకు 30 సంవత్సరాల పోరాటం చేసి జిల్లాలో ముదిరాజ్ జాతికి ఒక గుర్తింపు తీసుకొచ్చినారు. మరియు బీసీ సంఘంలో జిల్లా ఉపాధ్యక్షుడిగా పని చేయుచు బీసీల సమస్యలపై నిరంతరము పోరాటం చేయుచు ఏ సమస్య ఉన్నా ముందు ఉంటాడు. వీరికి ఏకైక కుమార్తె ఝాన్సీరాణి ఎమ్ టెక్, ఎం ఈ డి ఏకైక కుమారుడు రాజకుమార్ రాయుడు ఎలక్ట్రానిక్ ఇంజనీర్ గా బీటెక్ ఎంబీఏ హైదరాబాదులో స్థిరనివాసం ఉంటున్నారు. కేశ బోయిన రాజ్ కుమార్ రాయుడికి ఒక కుమారుడు చాణిక్య విరాట్ రాజ్, ఒక కుమార్తె ఉజ్వల సుహాసిని రామ్, సరాల ఝాన్సీ రాణి భర్త సరాల రమణ కిషోర్ గారికి ఇద్దరు కుమారులు సరాల అభిరామ్ సరాల కేశవ్ రాజా...,..

ఇట్లు

**కేశబోయిన శంకర్ ముదిరాజ్,**

బీఎస్సీ బీఈడీ,ఎల్.ఎల్.బి

రిటైర్డ్ తహసిల్దార్, న్యాయవాది

నల్లగొండ

# నల్లగొండ గడ్డ అంటేనే కాంగ్రెస్ పార్టీకి అడ్డ

## కాంగ్రెస్ కండువా మోసే నిఖార్సై న కార్యకర్తలే పార్టీకి బలం

## రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి





**నల్లగొండ సెప్టెంబర్ 23 (అక్షర కలం ):**

"మీరే నా లీడర్లు..మీరే నా క్యా డ ర్..మీరే నా బలం,బలగం" అని, "ఏ సమయంలోనైనా తోడుగా నా వె న్నంటే ఉంటా 30 ఏళ్లుగా నన్ను అక్కున చేరుకున్నారు. ఏమిచ్చినా మీ ఋణం తీర్చలేనిది." అంటూ ముఖ్యనాయకుల సమావేశంలో భావోద్వేగానికి లోనయ్యారు. మం గళవారం నల్లగొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో స్థానిక ఎం ఎన్ ఆర్ గార్డెన్ లో విస్తృత స మావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ నియోజకవర్గ అభివృద్ధి, సం క్షేమ పథకాల అమలు, పార్టీ బలో పేతం వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. కాంగ్రెస్ పార్టీ పాద యాత్రలతో, ప్రజా చైతన్యం తో ఏర్పడిన ప్రభుత్వం తెలంగాణ ఇ చ్చిన సోనియా గాంధీ,పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ ఆలోచ నల మేరకు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నేడు ప్రతి వర్గానికీ అండగా నిలుస్తుందని గుర్తు చేస్తూ, భవిష్యత్తు ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరడానికి ప్రతి కార్యకర్త కృషి చే యాలని పిలుపునిచ్చారు. అభివృద్ధిలో నల్లొండ నియోజకవ ర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలు పుతానని, ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేర్చే బాధ్య త మీదేనని ముఖ్య నాయకులకు దిశా నిర్దేశం చేశారు. నియోజకవ ర్గంలో గ్రామీణ రోడ్లు అన్ని డబుల్ రోడ్లుగా మారుస్తానని విద్యాపై ద్యంలో ఇంకా మెరుగైన సదుపా యాల కల్పనకు కృషి చేస్తానన్నా రు. పేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులు వేగంగా జరుగుతున్నాయ ని,9నెలల్లో అందుబాటులోకి రా నుందని తెలిపారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ లో లా ఫ్యాకల్టీ కోర్సులు అందుబాటు లోకి తెచ్చామని అన్నారు. ఎస్ ఎల్ బి సి సొరంగం నూతన టెక్నాలజీతో 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామన్నారు. డిండి,బ్రాహ్మణ వెల్లెంల పూర్తి స్థా యిలో అందుబాటులోకి తెస్తా మ న్నారు. కెనాల్ లైనింగ్ పనులు వేగంగా పూర్తి చేస్తామని,చెరువులు నింపి రైతాంగానికి బాసటగా నిలు స్తామని అన్నారు. రోడ్లు, కాలు వ లు,కాలేజీలు, హాస్పిటల్స్, ప్రాజెక్టు లు ఏది చూసినా నల్లగొండ మోడల్ అనేలా చేస్తానని మాటిస్తున్నానని అన్నారు. పేదలు,రైతులు అన్ని వ ర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని గుర్తు చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉమ్మడి నల్గొండ వ్యాప్తంగా 100శా తం కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెప లాడాలని శ్రేణులకు పిలుపునిచ్చా రు. అన్ని స్థానాలు గెలిపించి తనకు గిఫ్ట్ గా ఇవ్వాలని మీ ఏ గిఫ్ట్ కావా లో నాకు వదిలేయండి అని మంత్రి భరోసా కల్పించారు. బీఆర్ఎస్ పార్టీ నాలుగు ముక్కలు అయిందని,అది మునిగిపోయే నావనేను ఎప్పుడో చెప్పానన్నారు. కవిత బిఆర్ఎస్ హయాంలో అవినీతి జరిగిందని చెప్తుందని.వారి అవినీతికి అంతే లే దని,కాళేశ్వరం,ధరణి పేరుతో లక్షల కోట్లు దోచుకున్నారని దుయ్యబట్టా రు. నల్గొండ జిల్లాలో ఓ లిల్లీపుట్ ఉ న్నాడనీ ఎప్పుడూ గెలిచిన రెండు వేల లోపు మెజార్టీనే..ఇక మళ్ళీ గెలవడని,విద్యా శాఖ మంత్రిగా ఉండి ఏనాడు ఎం జి యూనివర్సిటీలో అడుగుపెట్టిన దాఖలాలు లేవని తీవ్ర స్థాయిలో మండిపడ్డా రు. ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న రేష న్ కార్డులు, ఇచ్చిన మాట ప్రకారం సన్నబియ్యం ఇస్తూ పేదల కడుపు నింపుతున్నామని, 500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల గృహ జ్యోతి ఉచిత విద్యుత్ ఇస్తున్నా మని అన్నారు. లక్షల కోట్లు అప్పు మన మీద పెట్టిన,కాంగ్రెస్ ప్రభు త్వం ఇచ్చిన హామీలు అమలు చే స్తుందని అన్నారు. తెలంగాణ ఇచ్చి న కాంగ్రెస్ అధికారంలో ఉంటేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కేతా వత్ శంకర్ నాయక్, నల్గొండ ప ట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గు మ్ముల మోహన్ రెడ్డి, కనగల్ మండల పార్టీ అధ్యక్షుడు గడ్డం అనూ ప్ రెడ్డి, తిప్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, నల్గొండ మాజీ జెడ్పీటిసి వంగూరి లక్ష్మ య్య, కనగల్ మాజీ జెడ్పీటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, మాడుగుల పల్లి మాజీ జెడ్పీటిసి సైదులు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధు లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయ కులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక





# పన్నీర్ బిర్యానీ ఆర్డర్ చేస్తే చికెన్ బిర్యానీ వచ్చింది

సాధారణంగా ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీలకు సంబంధించిన తప్పిదాల గురించి ఈ మధ్య బాగా వింటున్నాం. అయితే తాజాగా ఓ కోలీవుడ్ హీరోయిన్‌కి తాను జీవితంలో ఎప్పుడూ తినని వంటకాన్ని తినిపించేలా చేసిన ఘటన కలకలం రేపుతోంది. పాపులర్ తమిళ నటి సాక్షి అగర్వాల్ స్విగ్గీ ఆర్డర్‌లో ఎదురైన అనుభవం ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశమైంది.సాక్షి ఇటీవల పన్నీర్ బిర్యానీ తినాలనుకొని ఒక ఫుడ్ డెలివరీ యాప్ ద్వారా ఆర్డర్ చేసింది. అయితే రెస్టారెంట్ నిర్లక్ష్యం వల్ల ఆమెకు పన్నీర్ బదులుగా చికెన్ బిర్యానీ డెలివరీ అయ్యింది. తాను ఎంతో ఆకలితో ఉన్న సమయంలో, అది పన్నీర్ అనుకుని తినడం మొదలుపెట్టిన సాక్షి%ా% సగం తిన్న తర్వాత అసలైన నిజం గుర్తించి ఒక్కసారిగా షాక్‌కు గురయ్యింది.





# ఎట్టకేలకి పెళ్లి పీటలెక్కబోతున్న చిన్నారి పెళ్లి కూతురు..

బాలికా వధూ (చిన్నారి పెళ్లి కూతురు) సీరియల్‌తో దేశవ్యాప్తంగా పేరు తెచ్చుకున్న నటి అవికా గోర్ త్వరలో పెళ్లి పీటలెక్కబోతుంది. చిన్న వయసులోనే అద్భుతమైన నటనతో ఆకట్టుకున్న ఆమె, తెలుగు సినిమాల్లోనూ మంచి ఫాలోయింగ్ సంపాదించింది. ఉయ్యాలా జంపాల చిత్రంతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చి వరుస సినిమాల్లో నటించినప్పటికీ, అనుకున్నంత బ్రేక్ మాత్రం అందుకోలేకపోయింది. కొంతకాలంగా సినిమాలకు దూరంగా ఉన్న అవికా, ఇప్పుడు జీవితంలో కొత్త అడుగు వేయడానికి సిద్ధమైంది. సామాజిక కార్యకర్త మిలింద్ చంద్వాని తో ఆమె పెళ్లి జరగనుంది. వీరిద్దరూ గత కొన్నేళ్లుగా ప్రేమలో ఉన్నారు. ఓ రియాల్టీ షోలో జంటగా పాల్గొన్నప్పుడు తమ ప్రేమను బహిరంగంగా ప్రకటించారు. 2020 నుంచి ప్రేమలో ఉన్న వీరు, ఈ ఏడాది జూన్‌లో నిశ్చితార్థం చేసుకున్నారు. తాజాగా పెళ్లి డేట్ ను కన్ఫర్మ్ చేసింది అవికా. వీరిద్దరూ సెప్టెంబర్ 30న పెళ్లి చేసుకోబోతున్నట్టు తెలియజేడంతో ఆమె అభిమానులు, పలువురు సినీ ప్రముఖులు కూడా అవికాకి సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలుపుతున్నారు. సామాజిక కార్యకర్త అయిన మిలింద్ చంద్వానీతో 2020 నుంచి డేటింగ్ లో ఉన్న అవికా 2019లో ఓ ప్రోగ్రామ్ లో భాగంగా మిలింద్ ను కలిసింది అవికా.



# ధర్మాన్ని కాపాడే దైవ గణం

'నాన్న ఇక్కడే ఎందుకు మాయమయ్యాడు? అనే సంభాషణతో మొదలైన 'కాంతార-ఛాప్టర్ 1' ట్రైలర్ ఆద్యంతం దైవిక, పోరాట ఘట్టాల కలబోతగా ఆకట్టుకుంది. రిషబ్‌శెట్టి కథానాయకుడిగా స్వీయ దర్శకత్వంలో రూపొందించిన ఈ చిత్రం దసరా పర్వదినం సందర్భంగా అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకురానుంది. సోమవారం ట్రైలర్‌ను అగ్ర హీరో ప్రభాస్ విడుదల చేశారు. డివోషనల్ థ్రిల్లర్‌గా రూపొందిన 'కాంతార' దేశవ్యాప్తంగా ప్రేక్షకుల్ని మెప్పించింది. దాంతో సీక్వెల్‌పై ఇప్పటికే భారీ అంచనాలేర్పడ్డాయి.

# ప్రేమలో రెండోసారి

రమణ సాకే, వనిత గౌడ జంటగా నటిస్తున్న చిత్రం 'ప్రేమలో రెండోసారి'. సత్య మార్క దర్శకుడు. సిద్ధ క్రియేషన్ పతాకంపై నీరజ లక్ష్మి నిర్మిస్తున్నారు. ఈ సినిమా టీజర్‌ను ఇటీవల ప్రముఖ దర్శకుడు తేజ విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. ఈ భూమి ఉన్నంత వరకు ప్రేమకు మరణం లేదనే హృద్యమైన పాయింట్‌తో ఈ సినిమాను తెరకెక్కించారని అన్నారు.నేటి యువత మెచ్చే చిత్రమిదని, అక్టోబర్‌లో విడుదలకు సన్నాహాలు చేస్తున్నామని దర్శకుడు సత్య మార్క పేర్కొన్నారు. జబర్దస్త్ శ్రీను, బాబీ, దుర్గారావు, జబర్దస్త్ ఫణి, సతీష్ సారపల్లి తదితరులు ఈ చిత్ర తారాగణం.





# రౌడీ జనార్దన జోడీగా..

వివాహానంతరం సెలెక్టివ్‌గా సినిమాలు చేస్తున్నది అగ్ర కథానాయిక కీర్తి సురేష్. ఈ ఏడాది ఆమె ఓటీటీ రిలీజ్ 'ఉప్పు కప్పురంబు' చిత్రం ద్వారా ప్రేక్షకుల్ని పలకరించింది. అయితే 'భోళాశంకర్' తర్వాత కీర్తి సురేష్ తెలుగులో మరే భారీ ప్రాజెక్ట్‌ను అంగీకరించలేదు. తాజా సమాచారం ప్రకారం విజయ్ దేవరకొండ 'రౌడీ జనార్ధన' చిత్రంలో కీర్తి సురేష్‌ను కథానాయికగా ఖరారు చేశారని తెలిసింది. దిల్‌రాజు నిర్మాణంలో రవికిరణ్ కోలా దర్శకత్వంలో రూపొందనున్న ఈ చిత్రం అక్టోబర్‌లో సెట్స్‌మీదకు వెళ్లనుంది. కొద్దిరోజులుగా కథానాయిక అన్వేషణలో ఉన్న రాయలసీయ నేపథ్యంలో పవర్‌ఫుల్ యాక్షన్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారు. ఈ సినిమా కోసం హీరో విజయ్ దేవరకొండ ఇప్పటికే రాయలసీమ యాసలో మంచి పట్టు సాధించారు. ఇందులో రాజశేఖర్ ప్రతినాయకుడిగా నటించబోతున్నారనే వార్తలు కూడా వినిపిస్తున్నాయి. విజయ్ దేవరకొండ, కీర్తి సురేష్ తొలిసారి నాయకానాయికలుగా నటిస్తుండటం విశేషం. ఈ విషయంలో త్వరలో అధికారిక ప్రకటన వెలువడుతుందని సమాచారం.

# శరీర దారుఢ్యానికి క్రీడలు దోహదం: రాజ్ కుమార్ రెడ్డి

నారాయణపేటకు మంచి పేరు, ప్రతిష్టలు తీసుకురావాలి.....

ప్రతిభ కనబర్చిన కరాటే విద్యార్థులను అభినందించిన రాజ్ కుమార్ రెడ్డి....





**నారాయణపేట జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23, (అక్షర కలం)**

శరీర దారుఢ్యానికి, మానసిక ఉల్లాసానికి కరాటే శిక్షణ ఎంతగానో దోహదపడుతుందని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. నారాయణపేటలోని కేశవ్ మాస్టర్ కరాటే అకాడమీ ఇంటర్నేషనల్ కు చెందిన కరాటే విద్యార్థులు ముంబై భీమండిలోని పద్మశాలి ఫంక్షన్ హాల్ లో జరిగిన కరాటే టోర్నమెంట్ పోటీల్లో పాల్గొన్నారు. ఇందులో ఐదుగురు మొదటి బహుమతి పొందారు. ఇందులో కరాటే విద్యార్థులు రాకేష్, ఆరాధ్య, భాను, శివశంకర్, భవనేష్ లు బహుమతులు సాధించారు. పోటీల్లో బహుమతులు పొందిన విద్యార్థులను భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి నారాయణపేటలో అభినందించి మెడల్స్, సర్టిఫికేట్లను బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడారంగాల్లో రాణించాలని సూచించారు. కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, కరాటే మాస్టర్ అశోక్ లను రాజ్ కుమార్ రెడ్డి అభినందించారు. క్రీడల్లో మరిన్ని పతకాలు సాధించి నారాయణపేటకు మంచి పేరు, ప్రతిష్ఠలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఆనంద్, శ్రీదేవి, కరాటే విద్యార్థులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో పని చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

**- జోగులాంబ జోన్- 7 డి ఐ జి శ్రీ ఎల్ ఎస్ చౌహాన్ ఐపిఎస్**

**... నేరాల నియంత్రణపై దృష్టి సారించాలి.**

**... విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమకు కేటాయించిన గ్రామాల్లో విధిగా పర్యటించాలి.**

**... వృత్తిపై నిబద్ధత కలిగి ఉండాలి,**





**నారాయణపేట జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23, (అక్షర కలం)**

ఫిర్యాదు దారులతో మర్యాదగా మాట్లాడుతూ వారి సమస్యలు పరిష్కరించాలి. మంగళవారం రోజు జోగులాంబ జోన్ - 7 డిఐజి ఎల్ ఎస్ చౌహాన్ ఐపిఎస్ నారాయణపేట జిల్లాలోని నర్వ/ మాగనూరు/ మక్తల్ పోలీస్ స్టేషన్లను వార్షిక తనిఖీల్లో భాగంగా తనిఖీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డి ఐ జి ఎల్ఎస్ చౌహాన్ గారికి, జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ %×%పూల మొక్క అందించి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్లలో పోలీసు అధికారులు, సిబంధితో కలిసి మొక్కలు నాటడం జరిగింది. పోలీసు స్టేషన్లోని సిబ్బంది యొక్క పనితీరు, రికార్డుల నిర్వహణ, పోలీస్ స్టేషన్ పరిశుభ్రత, ప్రజాసేవలపై విపులంగా సమీక్షించారు. కేసులలో దర్యాప్తు, నాణ్యత, పెండింగ్ కేసుల పరిష్కారం, క్రైమ్ ప్రివెన్షన్ చర్యలపై అధికారులతో సమీక్షించి, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డిఐజి పోలీసు సిబ్బంది నిర్వహించే విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా పై అధికారులకు తెలిపాలని, అవి పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. అలాగే పోలీసులు గ్రామాలలో ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలు తెలుసుకుని తగిన చర్యలు తీసుకోవాలని, ప్రతి విలేజ్ పోలీస్ ఆఫీసర్ తమకు కేటాయించిన గ్రామంలో విధిగా పర్యటించాలని సూచించారు. పోలీసులు నీట్ టర్న్ అవుట్, వృత్తిపై నిబద్ధత, క్రమశిక్షణ, సమయపాలన పాటించాలని తెలిపారు. విధులను పారదర్శకంగా నిర్వహించాలని, ఆధునిక సాంకేతికతపై పట్టు సాధించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలని, వారి సమస్యను క్షుణ్ణంగా తెలుసుకొని తక్షణమే పరిష్కరించే విధంగా చేయాలని, వారికి పోలీసుల పట్ల నమ్మకం, భద్రత, భరోసా కల్పించాలని సూచించారు. డయల్ 100 సేవల పట్ల వేగవంతంగా స్పందించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా డిఐజి మాట్లాడుతూ.... వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ల యొక్క పనితీరు పరిశీలించడం జరిగిందని మరియు ప్రజలకు ఇంకా చేరువయ్యే విధంగా విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. ప్రజల భద్రత, నేర నియంత్రణ, సైబర్ నేరాల నివారణ కోసం తీసుకుంటున్న చర్యలు, మహిళల భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ అధికారులు వేగంగా స్పందిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని అలాగే రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి ప్రధాన రోడ్డు మార్గంలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను హాట్ స్పాట్లను గుర్తించి సంబంధిత అధికారులతో కలిసి భద్రత చర్యలు తీసుకోవాలని తెలిపారు. దొంగతనాల నివారణకు పూర్తిస్థాయిలో నిఘా ఏర్పాటు చేయాలని ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దెన్ క్యూర్ అనే విధంగా దొంగతనాలు జరగక ముందే పూర్తిస్థాయిలో నిఘా ఉంచి భద్రత చర్యలు తీసుకోవాలని, కాలనీల్లో గ్రామాల్లో నిరంతరం పోలీసు పెట్రోలింగ్ నిర్వహిస్తూ పాత నేరస్తులను తనిఖీ చేయాలని, దొంగతనాలు జరిగినా వెంటనే డిటెక్షన్ చేయాలని తెలిపారు. అక్రమ వ్యాపారాలు చేసే వారిపై కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. ఈ ఇన్స్పెక్షన్ కార్యక్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, సిఐలు రాజేందర్ రెడ్డి, రామ్ లాల్, ఎస్సై లు రమేష్, అశోక్ బాబు, భాగ్యలక్ష్మి రెడ్డి, పోలీసు సిబంది తది తరులు పాల్గొన్నారు.

# ఉరేసుకొని మిషన్ భగీరథ కార్మికుడు ఆత్మహత్య



**అక్షర కలం/ కూసుమంచి, సెప్టెంబర్ 23:**

కూసుమంచి: గత రెండు రోజులుగా జీతాలు సకాలంలో ఇవ్వడం లేదని ఎల్ అండ్ టి కార్మికులు సమ్మె నోటీసు ఇచ్చి.. మిషన్ భగీరథలో పని చేస్తున్న అవుట్ సోర్సింగ్ కార్మికులు సమ్మెలో పాల్గొంటున్నారు.కాగా మంగళవారం ఉదయం వరకు సమ్మెలో పాల్గొన్న పాలేరు గ్రామానికి చెందిన చందనబోయిన గాంధీ (32) అనే యువకుడు సమ్మె నుండి ఇంటికి వెళ్లి ఊరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.కాగా సమ్మెలో ఉన్న తోటి కార్మికులు ఇప్పటి వరకు తమతో సమ్మెలో ఉన్న గాంధీ వేతనాలు సరిగా అందడం లేదన్న వేదనతో ఉరి వేసుకొని చనిపోయాడని చెబుతున్నారు. కాగా మృతుడికి భార్య ఇద్దరు బాలికలు ఉన్నారు.కాగా ఎల్ అండ్ టి కార్మికులు గాంధీ మృతదేహంతో పాలేరు మిషన్ భగీరథ ప్లాంట్ వద్ద మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని వెంటనే జీతాలు చెల్లించాలని నిరసన తెలుపుతున్నారు.

# ఎమ్మెల్యే కుంభం చొరవతో బునాదిగాని కాలువ గండి పూడ్చివేత

వలిగొండ సెప్టెంబర్ 23 అక్షరకలం:మండల పరిధిలోని పహిల్వాన్ పురం గ్రామంలో గల బునాది గాని చెరువులోకి వచ్చే కాలువకు ఎర్రబెల్లి సమీపంలోని నార్లకుంట వద్ద గండి పడటంతో ఈ విషయాన్ని రైతులు వెంటనే స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి దృష్టికి తీసుకువెళ్లారు.దీంతో ఎమ్మెల్యే కుంభం ఆదేశాలతో వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి,రెడ్ల రేపాక మాజీ ఎంపిటిసి గాడిపల్లి యాదయ్య ఆధ్వర్యంలో జెసిబిలతో గండి పడిన ప్రాంతాన్ని గత రెండు రోజులుగా నిరంతరం శ్రమించి పూడ్చివేశారు.దీంతో కాల్వ ద్వారా,చెరువు ద్వారా సాగునీరు ఉపయోగించుకునే రైతులంతా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# బుద్ధ వనంలో బతుకమ్మ సంబరాలు..

**- బుద్ధ వనం ముఖ్య అధికారులు హాజరు కాలేక వెల వెల పోయిన సంబరాలు..**



**నాగార్జున సాగర్, సెప్టెంబర్ 23 (అక్షర కలం) ప్రతినిధి...**

బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణ టూరిజం బుద్ధవనం లో మంగళవారం సాయంత్రం బతుకమ్మ సంబరాలకు బుద్ద వనం ముఖ్య అధికారులు ఎవరూ హాజరు కాలేదు దీనితో స్థానికులు బతుకమ్మ సంబరాలు ఎవరికి వారు నిర్వహించుకుని వెను తిరిగారు సంబరాలకు బుద్ధవనం ముఖ్య అధికారులు ఎవరు లేక వెలవల పోయింది.బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు ముందురోజు భారీగా ప్రచారం నిర్వహించినా ఆయనే హాజరు కాకపోవడం గమనార్హం.తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 21 నుండి 30వ తేదీ వరకు బతుకమ్మ సంబరాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సందర్భంగా తెలంగాణ సంస్కృతి అయిన బతుకమ్మ పండుగను ప్రపంచస్థాయిలో ప్రచారం కలిగించే విధంగా నిర్వహిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం తెలియజేసినా ఈ కార్యక్రమానికి బుద్ధవనం ముఖ్య అధికారులు ఎవరూ లేకపోవడం విమర్శలకు తావిచ్చింది.

# వినియోగదారులకు నాణ్యమైన సరుకులు అందిద్దాం.

## - అధ్యక్షుడు వి. రవికుమార్.

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23, (అక్షర కలం)**

వినియోగదారులకు నాణ్యమైన వస్తువులను సరసమైన ధరలకు అందించేందుకు ప్రతి ఒక్క అసోసియేషన్ వ్యాపారవేత్తలు కృషి చేయాలని అధ్యక్షుడు రవికుమార్ అన్నారు.మంగళవారం భవనంలో కిరాణం.మర్చంట్. జనరల్ నూతన అధ్యక్షుడిగా వీ రవికుమార్ను ఎన్నుకోగా ఆయన పదవి బాధ్యతలు స్వీకరించాక మాట్లాడుతూ హెూల్సేల్ వ్యాపారస్తులకు మధ్యవర్తులుగా కిరణం, జనరల్ అసోసియేషన్ వర్తకులు ఉంటారని వీలైనంతవరకూ సాధ్యమైనంత నాణ్యమైన ఆహార వస్తువులను అందించాలని లాభాలకోసం కల్తీ వస్తువులను అమ్మి ప్రజల అనారోగ్యానికి కారణం కారాదని అందుకు ప్రతి ఒక్కరూ మనస్సాక్షిగా నిజాయితీతో కూడిన వ్యాపారం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రఘు ప్రసన్న బట్. రంజిత్ కోశాధికార. ఎం పవన్ కుమార్ దాదాపు 41 మంది కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.



# రేపు రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు...

**నల్లగొండ సెప్టెంబర్ 23 (అక్షర కలం ):**

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా ఆడపడుచులు జరుపుకునే బతుకమ్మ సంబురాలను రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో ఈ నెల 25న సాయంత్రం 4 గంటలకు నలగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల గ్రౌండ్లో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు పిట్ట శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం నల్గొండలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బతుకమ్మ సంబరాలలో మహిళలంతా కుటుంబ సమేతంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా బతుకమ్మ పూజ, బతుకమ్మ ఆట-పాట,కోలాటం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఉత్తమ బతుకమ్మలకు బహుమతులను అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం రెడ్డి మహిళా జాగృతి ఆధ్వర్యంలో ఎన్జీ కళాశాల గ్రౌండ్ను పరిశీలించి బతుకమ్మ సంబరాల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో కొట్టం మధుసూదన్ రెడ్డి,గుజ్జ జగన్ మోహన్ రెడ్డి, అలుగుబెల్లి రామిరెడ్డి, వంగాల అనిల్ రెడ్డి, గాదె సైదిరెడ్డి,కోట్ల అశోక్ రెడ్డి, కంచర్ల కుంట్ల వెంకట్ రెడ్డి, అలుగుబెల్లి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

**నల్లగొండ సెప్టెంబర్ 23 (అక్షరకలం) :**

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన %ూదీవూ% జాతీయ కార్యవర్గ సభ్యులు జీవన్ గారు మాట్లాడుతూ...బతుకమ్మ ప్రత్యేకతలు, తెలంగాణ సాంస్కృతిక వారసత్వం, మహిళా శక్తి



ప్రతీకగా ఉన్నదనాన్ని విశదీకరించారు.తెలంగాణ ఆడపడుచులు దేవతా స్వరూపిణులుగా భావించి కుటుంబ శ్రేయస్సు, సుఖశాంతి, ఆయురారోగ్యాలు కోరుకుంటూ ఈ వేడుకను నిర్వహిస్తారని వారన్నారు.బతుకమ్మ పూల పండుగ మాత్రమే కాకుండా, తెలంగాణ జాతి సాంస్కృతిక గుర్తింపుగా నిలిచిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా తెలంగాణవారు ఏకమై తమ మట్టిమనసు చూపించే వేళగా ఈ పండుగ నిలుస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో %ూదీవూ% రాష్ట్ర జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ విష్ణు గారు, నల్గొండ విభాగ్ ప్రముఖ్ ప్రమోద్ గారు, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఛత్రపతి గారు, మహాత్మా గాంధీ యూనివర్సిటీ యూనివర్సిటీ అధ్యక్షుడు హనుమాన్, కార్యదర్శి మోహన్, ప్రత్యూష, వెంకటేష్, విజయ్, సాయి, మౌనేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# పల్లె గడ్డ వాసులకు నోటీస్ ఇవ్వడం తగద పల్లె గడ్డ గ్రామాన్ని సందర్శించిన “మాస్ లైన్.

**సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కె.కాశీనాథ్ డిమాండ్**

నారాయణపేట జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23, (అక్షర కలం)

నారాయణపేట జిల్లా మరికల్ మండలం పల్లె గడ్డ గ్రామానికి గత కొన్ని రోజుల నుండి ఎండోమెంట్ అధికారులు వారి ఎండలు ఖాళీ చేయమని నోటీసులు జారీ చేస్తున్నారు.





పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి కోర్టు చుట్టూ తిప్పుతున్నారు. ఇట్టి విషయమై పరిశీలించుటకు సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ నారాయణపేట డివిజన్ కార్యదర్శి కె.కాశీనాథ్, జిల్లా నాయకులు బి రాము సందర్శించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి కె.కాశీనాథ్ మాట్లాడుతూ ..పల్లె గడ్డ గ్రామంలో తాతల తండ్రుల కాలం నుండి ఇదే క్రమంలో జీవిస్తున్నారు. ఇండ్లు కట్టుకొని ఉంటున్నారు. ఈ గ్రామంలో ప్రభుత్వాలు పాఠశాల, గ్రామపంచాయతీ కార్యాలయం, ఇతర కార్యాలయాలు కూడా ఏర్పాటు చేశారు. ఈ మధ్యకాలంలో ఎండోమెంట్ అధికారులు, శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం చిన్న రాజమూర్ ట్రస్టు అధికారులు మీరు నిర్మించుకున్న ఇండ్లను వెంటనే వారం రోజుల్లో ఖాళీ చేసి వెళ్లాలని నోటీసు జారీ చేశారు. అదే రకంగా హైదరాబాద్ ఎండోమెంట్ ట్రిబ్యునల్ కు హాజరుకావాలని నోటీసు జారీ చేశారు. ఈ రకంగా పల్లె గడ్డ గ్రామ ప్రజలకు ఇండ్లు ఖాళీ చేయమని నోటీసులు పంపించి ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం మంచి పద్ధతి కాదని కాశీనాథ్ తెలిపారు. దీనిని మాస్ లైన్ పార్టీగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము అన్నారు. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కారం చేయాలన్నారు. ప్రజలు తరఫున మాస్ లైన్ పార్టీ పల్లె గడ్డకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో హనుమంతు, రాములు, చెన్నయ్య, గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కోటకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో మెగా హెల్త్ క్యాంప్



నారాయణపేట జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23, (అక్షర కలం)

నారాయణపేట మండలం మంగళవారం కోటకొండ గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రి లో స్వస్థ నారి సశక్తు అభియాన్ మెగా హెల్త్ క్యాంపు, మెడికల్ ఆఫీసర్ ప్రతిభా భారతి ప్రారంభిస్తూ మాట్లాడుతూ ప్రజలు వారి ఆరోగ్యంగా పట్ల జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించారు, అక్టోబర్ 1 వరకు ఈ క్యాంపులు కొనసాగుతాయని ప్రజలు ఈ క్యాంప్ మెగా క్యాంపులను విజయంతో ఉపయోగించుకోవాలని అన్నారు, వారికి ఎలాంటి సమస్యలున్న ఇక్కడ స్పెషలిస్టులు వచ్చి వారి వ్యాధులను గుర్తించి వారికి తగ్గట్టుగా ట్రీట్మెంట్ ఇస్తారని అన్నారు కాబట్టి ప్రజలందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ప్రజలు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు, అలాగే డెంటల్ మానసిక వ్యాధి నిపుణులు , జనరల్ ఫిజీషియన్, ఆర్తో పిడిషన్, ఇలాంటి స్పెషలిస్ట్ డాక్టర్లు కోటకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావడం జరుగుతుందని కాబట్టి ఈ క్యాంపులను చుట్టుపక్కల ప్రజలందరూ ఉపయోగించుకోవాలని అన్నారు, ఈ క్యాంపులో కావలసిన వారికి అన్ని రకాలైన వ్యాధులకు స్పెషలిస్టులు రావడం జరుగుతుందని వారి కి పూర్తి స్థాయి మందులు ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఇవ్వడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో ఈరోజు స్పెషలిస్టు జనరల్ ఫిజీషియన్ డాక్టర్ ఇందిరా, డాక్టర్ బస్వరాజ్ జనరల్ ఫిజీషియన్, డాక్టర్ మంజూరు అహ్మద్, సూపర్వైజర్ సరస్వతి, లక్ష్మి,ఫార్మసిస్ట్ వెంకటేష్, ల్యాబ్ టెక్నీషియన్ దశరథ్, ఏఎన్ఎం అనురాధ సుజాత, నారాయణమ్మ నిర్మల, ఆశ వర్కర్లు అంజమ్మ కృష్ణవేణి, వెంకటేశ్వరి, జయలక్ష్మి నరసమ్మ లు పాల్గొన్నారు,



# హాస్పిటల్స్, రోగ నిర్దారణ కేంద్రాలు నిబంధనలు పాటిస్తేనే అనుమతులు ఇవ్వాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నల్లగొండ సెప్టెంబర్ 23( అక్షర కలం ):

మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో జరిగిన డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్ అథారిటీ (డి ఆర్ ఏ )కమిటీ సమావేశం లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్,పి సి పి ఎన్ డి టి యాక్ట్ ల నియమ నిబంధనలు పాటించే వాటికి మాత్రమే అనుమతులు ఇవ్వాలని ఆదేశించారు.దరఖాస్తు చేసుకున్న వారం లోపల తాత్కాలిక అనుమతి ఇచ్చి తదుపరి క్షేత్రస్థాయి పర్యవేక్షణ చేసి హాస్పటల్లో, రోగ నిర్ధారణ కేంద్రాలలో అన్ని నియమ నిబంధనలు పాటిస్తే శాశ్వతంగా అనుమతి ఇవ్వాలని సూచించారు ఏమైనా నిబంధనలు పాటించకపోతే నోటీసులు



జారీ చేసి కారణాలు తెలుపుతూ తిరస్కరించాలని మరోసారి దరఖాస్తు చేసుకోవటానికి అవకాశం ఇవ్వాలని తెలిపారు.డాక్టర్స్ హాస్పిటల్ లో కన్సల్టెంట్ గా పనిచేస్తున్నారా? సొంత యజమానిగా ఉన్నారా?అనుమతి తీసుకున్న డాక్టర్లు మాత్రమే పని చేస్తున్నారా లేదా వారి స్థానం లో ఎవరైనా పని చేస్తున్నారా? డాక్టర్ ఒక హాస్పిటల్ లో పని చేస్తున్నారా లేక ఇంకా ఎక్కడైనా పని చేస్తున్నారా? అలాగే వారి యొక్క సమయపాలన తెలియజేయాలని తెలిపారు. రోగ నిర్ధారణ కేంద్రాలలో అర్హత ఉన్న వారికి మాత్రమే అనుమతి ఇవ్వాలని అలాగే రిపోర్టులపై కచ్చితంగా డాక్టర్ సంతకం చేయాలని, స్కానింగ్ సెంటర్లలో నిపుణులైన రేడియాలజిస్టుల ఉండాలని, ఎవరైనా నిబంధనలు అతిక్రమించినచో చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ ఎక్కడైనా అర్హత లేని వారు వైద్యం చేసిన లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆదేశించారు ఈ సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ కె సీతారామారావు, డిఎంహెచ్వో పి చంద్రశేఖర్, ప్రోగ్రాం అధికారులు జి చంద్రశేఖర్, నాజియా, కోటిరత్నం, డిప్యూటీ డిఎంహెచ్ఓ జయ మనోహరి,మీడియా అధికారి సంజీవరెడ్డి హాజరైనారు

# ఆదివాసీలు ఈ దేశానికి మూలవాసులు

**ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది.**

**పోరాటానికి, పౌరుషానికి స్ఫూర్తి సమ్మక్క, సారలమ్మలు.**

**సమ్మక్క సారలమ్మ ఆశీర్వాదంతో ప్రజాప్రభుత్వం ఏర్పడింది.**

**రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి.**

సెప్టెంబర్ 23 (అక్షర కలం) ప్రతినిధి :

ఆదివాసీలు ఈ దేశానికి మూలవాసులని, ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు.మంగళవారం ములుగు జిల్లా ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారం కు హెలికాప్టర్ లో 12 గంటల 27 నిముషాలకు చేరుకున్న రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి గార్లకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఎస్సి,ఎస్టీ, గిరిజన సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సిరిసిల్ల రాజయ్య రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్, మహబూ బాబాద్, వరంగల్పార్లమెంటు సభ్యులుపొరిక బాలరాం నాయక్, డా. కడియం కావ్య , ఎమ్మెల్సీలు, శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్.పి. శబరిష్, పుష్ప గుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు.హెలిపాడ్ నుండి కమాండ్ కంట్రోల్ రూం ప్రాంగణంలో ముఖ్య మంత్రి పోలీసుల గౌరవ వందనం



స్వీకరించారు. గిరిజన కొమ్ముకోయ నృత్యంతో, గిరిజన సంప్రదాయం ప్రకారం గద్దెల వద్దకు సీఎం కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లకు 68 కేజీల నిలువెత్తు బంగారం సమర్పించి, శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను, దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం మేడారంలో గిరిజన సంక్షేమ శాఖ, దేవాదాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలోరాష్ట్ర మంత్రులు, సీనియర్ అదికారులు, పూజారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి, విస్తరణకు సంబంధించిన ప్రణాళిక, డిజైన్లను పూజారులు, ఆదివాసీ సంఘాలకు అధికారులు వివరించారు. ఈ సమావేశంలో ఆలయ పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలు సీఎం తెలుసుకున్నారు. ఆలయాన్ని విస్తరణ, అభివృద్ధిని ముక్తకంఠంతో పూజారులు, ఆదివాసీ సంఘాలు ఏకీభవించారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు సంబంధించి పలు అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి ఆదివాసీ సంఘాలు తీసుకువచ్చారు.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూవందరోజుల్లో అభివృద్ధి పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రాతి కట్టడాలతోనే నిర్మాణాలు ఉండాలని అధికారులకు సూచించానాని, ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా ప్రకృతి ఒడిలో ఉన్నట్టుగా సమ్మక్క సారలమ్మ ఆలయం ఉందనీ అన్నారు. ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునేలా నిర్మాణాలు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేశాం అని స్పష్టం చేశారు. ఆలయ అభివృద్ధిలో భాగస్వాములయిన వారి జన్మ ధన్యమవుతుందనీ తెలిపారు. ఇలాంటి అవకాశం ఈ జన్మకు దక్కిన వరం లాంటిది....ఆదాయం ఆశించి కాదు%ా% భక్తితో పనిచేయాలని సూచించారు. ఆదివాసీ పోరాట చరిత్రను, స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించేలా పనిచేయాలన్నారు. జంపన్న వాగులో నీటి నిల్వ ఉండేలా సాగునీటిపారుదల శాఖ అధికారులు ప్రణాళికలు రూపొందించాలని, అవసరమైనచోట చెక్ డ్యామ్ లు నిర్మించాలని, రాబోయే వంద రోజులు సమ్మక్క సారలమ్మ మాలధారణ చేసినట్లుగా నిష్ఠతో పనిచేయాలన్నారు. నిధులు గ్రీన్ చానల్ లోవిడుదల చేసేందుకు ప్రభుత్వం



సిద్ధంగా ఉంది.. పనులు పూర్తి చేయించుకునే బాధ్యత మీపై ఉందన్నారు. ఆలయ అభివృద్ధికి ప్రత్యేకంగా ఒక డెడికేటెడ్ టీమ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే మహా జాతరకు విచ్చేయు భక్తులకు మరింత సౌకర్య వంతంగా ప్రభుత్వ పక్షాన కల్పించాలనే ధ్యేయంతో, గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలను పరిగణనలోకి తీసుకుని సమ్మక్క సారమ్మల గద్దెలు ప్రాంగణ మరియు పునరుద్ధరణ పనులు చేపట్టినట్లు రాష్ట్ర ముఖ్య మంత్రి ఏ రేవంత్ రెడ్డి తెలిపారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను, విశ్వాసాలను పరిగణనలోకి తీసుకునే, వారిని భాగస్వాములను చేస్తూ ఆలయ అభివృద్ధి ఉంటుందని సీఎం స్పష్టం చేశారు.అనంతరం బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ మేడారం జాతర ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా గుర్తింపు పొందిందని, ఈ జాతర తెలంగాణ ప్రజల ఆత్మీయత, భక్తి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. ఆదివాసీలు దేశానికి మూలవాసులని, పోరాటానికి, పౌరుషానికి స్ఫూర్తి సమ్మక్క, సారలమ్మ తల్లులని, నేను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి అమ్మవార్లను సందర్శిస్తున్నాన ని, ఫిబ్రవరి 6, 2023 న ఈ గడ్డమీద నుంచే పాదయాత్ర మొదలుపెట్టా నని, సమ్మక్క సారలమ్మ ఆశీర్వాదంతో ప్రజాప్రభుత్వం ఏర్పడిందని అన్నారు.శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం సంకల్పించి, శాశ్వత ప్రాతిపదికన ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించాం అని వివరించారుసంప్రదాయానికి గౌరవం ఇవ్వాలనే ఆలోచనతో మీ అభిప్రాయాలు తీసుకునేందుకు ఇక్కడికి వచ్చాం అన్నారు. సంప్రదాయంలో వీసమెత్తు కూడా తేడా రాకుండా ఉండాలనేదే మా అభిమతం అన్నారు. ఇది డబ్బులతో కొలిచేది కాదు.. నమ్మకంతో కొలిచేదని, ఈ నమ్మకాన్ని మరింత పెంచేలా అభివృద్ధి ఉండాలన్నారు. మేడారం జాతర తెలంగాణ సాంస్కృతిక గొప్పతనాన్ని, గిరిజనుల పోరాట చరిత్రను ప్రతిబింబిస్తుందని, ఈ వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందేలా కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.మేడారంలో శ్రీ సమ్మక్క-సారలమ్మ గద్దెలు మరియు ప్రాంగణ పునరుద్ధరణ పనుల డిజన్లను విడుదల చేశారు.కేంద్ర ప్రభుత్వం కుంభమేళాకు వేలకోట్ల



రూపాయలు కేటాయిస్తున్న నేపథ్యంలో మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించడానికి నిధులను కేటాయించే విషయంలో కేంద్ర ప్రభుత్వం పునరా ఆలోచన చేయాలని అన్నారు.తెలంగాణ ప్రాంతంలో ములుగు జిల్లా అటవీ ప్రాంతంలో ఉన్న సమ్మక్క సారలమ్మ ప్రాంగణం కూడా ఒక గొప్ప దేవాలయమని, ఈ జాతరకు ఎన్నో ఏళ్ల చరిత్ర పోరాట ప్రతిమ రాచరిక మీద తిరుగుబాటు జెండా ఎగరేసిన సమ్మక్క సారలమ్మ జాతరకు జాతీయ హోదా కల్పించాల్సిన అవసరం కేంద్ర ప్రభుత్వానికి ఉందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఆసియాలోని అతి పెద్ద గిరిజన జాతర తెలంగాణ కుంభమేళాగా అభివర్ణించే శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణాన్ని పునరుద్ధరించడం కోసం స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మన ప్రాంతానికి రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గద్దెల పునరుద్ధరణ లో భాగంగా భక్తుల విశ్వాసం నమ్మకం ఆదివాసీల ఆచార సాంప్రదాయాలకు ఎలాంటి భంగం వాటిల్లకుండా , జాతర ప్రాశస్త్యం అనేక శతాబ్దాలు గుర్తిండి పోయేలా ప్రణాళిక రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు. వనదేవతల ప్రాంగణాన్ని పూర్తిగా గ్రానైట్ రాయి తో నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. శ్రీ సమ్మక్క సారలమ్మ చరిత్ర 13వ శతాబ్దంలో మొదలైందని మరో వెయ్యి సంవత్సరాలు జాతర వైభోగం, ఆదివాసి సాంప్రదాయాలు , గుర్తుండేలా అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు.గతంలో శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతరను అధికారికంగా నిర్వహించే అవకాశం ఇవ్వాలని కోరుకోవడం జరిగిందని అదే మాదిరిగా నా కోరికను తీరుస్తూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు జరిగి జాతరను అధికారికంగా నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనంతరమే మేడారం ప్రాంతాన్ని అభివృద్ధి పరచాలని స్వయంగా ముఖ్యమంత్రితో చర్చించడం జరిగిందని అదే మాదిరిగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారని వెంటనే అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారని పేర్కొన్నారు. సమ్మక్క సారలమ్మ ఆసీసుల ద్వారా సకల జనులు బాగుంటారని అన్నారు.ప్రజా పాలన రావాలని ముఖ్యమంత్రి మేడారం ప్రాంతం నుంచి పాదయాత్ర ప్రారంభించడం జరిగిందని తల్లుల ఆశీర్వాదంతోనే ప్రజా పాలనకు శ్రీకారం చుట్టడం జరిగిందని అదే విధంగా మన ప్రియతమ ముఖ్యమంత్రి కి తల్లుల ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు.



## దశదినకర్మలో పాల్గొన్న తాటి వెంకటేశ్వర్లు



అక్షర కలం/ భద్రాచలం ఆర్ సి

దుమ్ముగూడెం మండలం కొత్తూరు గ్రామంలో సోందె సింగయ్య కుమార్తె సొందె అశ్విని దశదినకర్మలో పాల్గొని చిత్రపటానికిపూలువేసినివాళులర్పించికుటుంబసభ్యుల కుప్రగాఢ సానుభూతిని తెలిపిన బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే. తెలంగాణ రాష్ట్ర మాజీ ట్రై కార్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో బాలు,రాము, కురసంరవి,గోపాలరావు,నరసింహారావు, రాము, రమేష్ గోపి తదితరులు పాల్గొన్నారు...

## రేవంత్.భట్టి విక్రమార్క చిత్రపటాలకు పాలభిషేకం



అక్షర కలం /భద్రాచలం ఆర్ సి

తెలంగాణరాష్ట్రంలోకాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డినాయకత్వంలో మైనార్టీల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని, సీఎం కొత్తగా మైనార్టీ ల కోసం పధకాలు ప్రారంభించటం మైనార్టీలకు సంతోషకరమైన వార్తగా భావించి ఈరోజు భద్రాచలం అటవీశాఖ అభివృధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య క్యాంప్ కార్యాలయం నందు భద్రాచలం కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. డిప్యూటీ సీఎంభట్టి విక్రమార్క గారి చిత్రపటాలకు పాలభిషేకం. చేయటం జరిగింది.ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన పేరుతో.ఒంటరి మహిళలు, వితంతువులు, విడాకులు పొందిన మహిళలు, అనాథలు, అవివాహిత మహిళలకురూ.యాభైవేలుసహాయం అందివ్వడం. అలాగే చిన్నచిన్న వ్యాపారాలు ప్రారంభించడానికి, స్వయం ఉపాధి కల్పించుకోడానికి ఇది ఉపయోగపడుతుందని రేవంతన్నా కా సహారా కింద ఫకీర్, దూదేకుల వంటి వెనుకబడిన మైనారిటీ వర్గాలకు రూ. లక్ష గ్రాంట్ తో మోపెడ్స్ అందివ్వటం వారు తమ జీవనోపాధిని మెరుగుపర్చుకోవడానికి పేద మైనార్టీ లకు ఈ పథకం సహాయపడుతుంది. ఈ అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీకిధన్యవాదాలుతెలి యపరుస్తభద్రాచలం పట్టణం ముస్లిం మైనారిటీ అధ్యక్షులుఅలీమ్మాట్లాడుతూ మైనారిటీ సోదర సోదరీమణులు అందరూఈ పథకాల కోసం అక్టోబర్ 6 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈ పథకాలకు రూ.30కోట్లు నిధులు కేటాయించారు. రిజిస్ట్రేషన్ సెప్టెంబర్ పొందొమ్మి, నుంచి అక్టోబర్ ఆరు,వరకుఆన్లైన్లోఅప్లైచేసు కోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీ సెల్ గౌరవ అధ్యక్షులు ఎస్కే. ఉస్మాన్. అధ్యక్షులు ఎస్కే. అలీమ్. కార్యదర్శి ఎస్కే.ఖాసీం పాషా. ఎస్కే.సైరుద్దీన్ . ఎస్కే.మస్తాన్. సయ్యది యాకుబ్ పాషా.భార్గవ్.పవన్ కుమార్. రమేష్. యండి.బాబాజీ పాల్గొన్నారు.

## నకిలీ పట్టాదారు పాస్ పుస్తకాల తయారీ ముఠా అరెస్టు.. రిమాండ్ కు తరలింపు: ఎస్సై కూసుమంచి

అక్షర కలం/ పాలేరు, సెప్టెంబరు 23:



కూసుమంచి మండలం జక్కేపల్లి గ్రామానికి చెందిన కొంతమంది రైతుకు పట్టాదారు పాస్ బుక్స్ ఇప్పిస్తామని డబ్బులు తీసుకొని నకిలీ పట్టాదారు పాస్ బుక్స్ తయరు చేసి ఇచ్చారని జక్కేపల్లి గ్రామానికి చెందిన కళ్యెం అంజిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు కూసుమంచి ఎస్సై నాగరాజు తెలిపారు.మంగళవారం తెల్లవారుజామున గంగాబండ తండ ఫ్లై ఓవర్ దగ్గర నకిలీ పాస్ పుస్తకాల తయారీ చేస్తున్న ఐదుగురు ముఠా సభ్యులనుకూసుమంచి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. నిందుతుల నుండి రెండు కార్లు,10 నకిలీ పట్టాదారు పాస్ బుక్స్ స్వాదినం చేసుకునట్లు తెలిపారు.

## -మేయర్, కమిషనర్ ను కలిసిన ఏఐటియుసి నాయకులు

అక్షర కలం/ ఖమ్మం, సెప్టెంబర్ 23:

ఖమ్మం అర్బన్: ఖమ్మం కార్పోరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, కమిషనర్ అభిషేక్ అగస్త్య లను ఏఐటియుసి నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) మహాసభలలో నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బుర్రి ఉపేందర్, నక్కెరకంటి కృష్ణ లు మంగళవారం కార్పోరేషన్ కార్యాలయంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గాదె లక్ష్మి నారాయణ, తోట రామాంజనేయులు తో కలిసి మేయర్ పునుకొల్లు నీరజ, కమిషనర్ అభిషేక్ అగస్త్య లను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను మేయర్, కమిషనర్ కు పరిచయం చేశారు. నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ కార్మికుల -సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా మేయర్, కమిషనర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఐ.వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి తాటి నాగరాజు, కోశాధికారి గుండ్ల మహేష్, జిల్లా సమితి సభ్యురాలు నాగమణి పాల్గొన్నారు.







# విలీన గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి..

### రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు

### ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండకుండా పట్టిష్ట చర్యలు

### ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 6వ డివిజన్ లో సీసీ రోడ్లు, డ్రైయిన్ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల





అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి: సెప్టెంబర్-23:

ఖమ్మం నగర కార్పొరేషన్ పరిధిలో విలీనమైన గ్రామాలలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రివర్యులు, మంగళవారం ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ పరిధి 6వ డివిజన్ లో పర్యటించి మునిసిపల్ నిధులు కోటి 46 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లు, సీసీ కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ నగర కార్పొరేషన్ లో విలీనమైన గ్రామాలలో ఇండ్ల నిర్మాణం త్వరితగతిన జరుగుతుందని, దీనికి అనుగుణంగా కొత్త రోడ్లు, డ్రైయిన్లు నిర్మిస్తున్నామని తెలిపారు. 6వ డివిజన్ పరిధిలో పూర్తి స్థాయిలో రోడ్డు డ్రైన్ నిర్మాణ పనులు పూర్తి చేస్తామని అన్నారు. నగరంలో ఖాళీ స్థలాల యజమానులు బాధ్యత తీసుకొని వారి స్థలం నుంచి దుర్వాసన, దోమలు రాకుండా శుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ లేకుండా భూమి లెవెలింగ్ చేయాలని, లేని పక్షంలో కార్పొరేషన్ తరపున చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ప్రతి ఇంటిలో ఇంకుడుగుంతల నిర్మాణం చేసుకోవాలని తద్వారా భూగర్భ జలాలు పెరిగి, వేసవి కాలంలో మనకు ఉపయోగపడతాయని అన్నారు. మన ఇంటి దగ్గర ఖాళీగా ఉన్న స్థలంలో మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. నగరంలో జరిగే నూతన నిర్మాణాలను ప్రారంభ దశలోనే సక్రమంగా ఉన్నాయో లేవో టౌన్ ప్లానింగ్ అధికారులు పరిశీలించాలని, రోడ్లను ప్రభుత్వ భూములను ఆక్రమిస్తూ జరిగే నిర్మాణాలకు ప్రారంభ దశలోనే అడ్డుకట్ట వేయాలని మంత్రి ఆదేశించారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ నగరంలో ప్రజల ప్రయాణానికి సిసి రోడ్లు పెద్ద ఎత్తున నిర్మిస్తున్నామని, ప్రజలకు భవిష్యత్తులో నీటి సమస్య రాకుండా ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో ఇంకుడుగుంతలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అపార్ట్మెంట్ల నిర్మాణసమయంలో తప్పనిసరిగా వాన నీటినీ ఒడిసి పట్టుకునే విధంగా సంపు, ట్యాంక్ లు నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, 6వ డివిజన్ కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, మునిసిపల్ కార్పొరేషన్ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహాధర్మ యుద్ధానికి ఆదివాసులు తరలిరండి..కుంజ రమాదేవి పిలుపు

అక్షర కలం /భద్రాచలం ఆర్ సి





భద్రాచలంలో జరిగే మహాధర్మయుద్ధ బహిరంగ సభను జయప్రదం చేయండిఆదివాసి సంక్షేమ పరిషత్ మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు కుంజ రమాదేవి పిలుపు హలో ఆదివాసి ఛలో భద్రాచలం ఈనెల ఇరవై ఎనిమిదివ తేదీన భద్రాచలం నియోజకవర్గం హెడ్ కోటర్ అయిన భద్రాచలం పట్టణం లోని మార్కెట్ యాడ్ గ్రౌండ్లో ఆదివాసి జెఎసి ఆధ్వర్యంలో మహాధర్మయుద్ధం భారీ బహిరంగ సభ ఉంటుందని ఆదివాసి ప్రజలు స్వచ్ఛందంగా కదలి రావాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు కుంజ రమాదేవి పిలుపునిచ్చారు ఈ సందర్భంగా పాల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని అక్రమంగా ఎస్టీ జాబితాలోకి వచ్చారని అసలైన ఆదివాసులకు తీరని అన్యాయం జరుగుతుందని తక్షణమే లంబాడీలను ఎస్టి జాబితా నుండి తొలగించాలని ఆమె డిమాండ్ చేశారు బంజారా లు మహారాష్ట్ర రాజస్థాన్ వాళ్ల జన్మస్థలమని అక్కడినుండి ఆంధ్ర తెలంగాణ తదితర ప్రాంతాలకు వలస వచ్చారని అటువంటివారిని ఎస్టీ జాబితాలో ఎలా చేస్తారని ఆమె మండిపడ్డారు బంజారా లు సంస్కృతి సాంప్రదాయాలు మార్వాడి సంప్రదాయాలు దగ్గరగా ఉంటాయని అటువంటి వలసవాదులను ఎస్టీ జాబితాలో చేర్చడం వలన అసలైన ఆదివాసులకు తీరని అన్యాయం జరుగుతుందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు బంజారాల భాష వేషాధారణ విభిన్నంగా ఉంటుందని అటువంటివారిని ఎస్టీ జాబితాలో చేర్చడం రాజ్యాంగ విరుద్ధమని లంబాడ వలన అసలైన ఆదివాసీ తెగలకు తీరని అన్యాయం జరుగుతుందని ఆమె ఆవేదన వ్యక్తపరిచారు విద్యా ఉపాధి ఉద్యోగ రంగాల్లో అసలైన ఆదివాసి తెగలు అడుగంటి పోతున్నారని అన్ని రంగాల్లో ఎస్టీ హొదాను పొందిన వలస బంజారా లు అన్ని రంగాల్లో ఆదివాసులను అణచివేస్తున్నారని ఇది అత్యంత దారుణమని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు ఆదివాసీ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని ఆమె అన్నారు విద్య ఉద్యోగం ఉపాధి భూమి వంటి రంగాల్లో ముందు వరుసల్లో లంబాడీలు ఉంటున్నారని స్థానికంగా ఉన్న ఆదివాసుల అస్తిత్వం కోల్పోతున్నారని అక్రమంగా ఎస్టీ జాబితాలో చేర్చిన లంబాడులను తొలగించకపోతే ఆదివాసుల ఆగ్రహానికి గురికాక తప్పదని ఆమె హెచ్చరించారు కొన్ని దశాబ్దాలుగా ఆదివాసులకు వలస లంబాడీలకు మధ్యన జరిగే ఘర్షణను ప్రభుత్వం చూస్తూ ఊరుకోవటం సరైంది కాదని ఓట్ల కోసం సీట్ల కోసం స్వార్థ రాజకీయాలను వదిలివేయాలని ఆమె హితవు పలికారు అసలైన ఆదివాసి డిమాండ్లను తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించాలని ఆమె డిమాండ్ చేశారు

## బాణసంచా దుకాణాల అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవాలి: పోలీస్ కమిషనర్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి: సెప్టెంబర్ -23:



ఖమ్మం కమిషనరేట్ పరిధిలో బాణసంచా దుకాణాలు పెట్టుకోదలచిన వ్యాపారులు సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 01 తేది సాయంత్రం లోపు ఆయా డివిజన్ పరిధిలోని ఏసీపీ (అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్) కార్యాలయాల్లో సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకొని, అనుమతి పొందాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఓ ప్రకటనలో తెలిపారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసే బాణసంచా దుకాణాలలో వ్యాపారులు నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని పేర్కొన్నారు. పోలీస్ శాఖ, నగర పాలక శాఖ, అగ్నిమాపక శాఖలు నిర్దేశించిన ప్రదేశంలో మాత్రమే అనుమతితో దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ధరఖాస్తుతో పాటు (ఏఈ-5) ఫామ్, సెల్ఫ్ అఫిడవిట్ , చలానా రిసీప్ట్,. ఆధార్ కార్డ్ , ఫోటో జతపరచి ఏసీపీ కార్యాలయంలో అందజేయాలి.అనుమతి లేకుండా బాణస ంచా నిల్వ చేసినా, తయారు చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఘనంగా కన్మనూరు జాతీయ ఆయుర్వేదిక్ దినోత్సవం

- కన్మనూరు డాక్టర్ కే.సురేష్ కుమార్....

నారాయణపేట జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23, (అక్షర కలం)



నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని కన్మనూర్ గ్రామంలో ఆయుర్వేదిక్ వైద్యశాల ఆధ్వర్యం లో మంగళవారం పదవ జాతీయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ద్వనంతరి జయంతి సందర్భంగా వివిధ రోగాలతో బాధపడుతున్న రోగులకు వైద్య సేవలను డాక్టర్ కే సురేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రోగులకు షుగర్, బిపి, అర్షమొలలు, కాళ్ల నొప్పులు వారికి ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రుక్మిణి దేవి, తదితరులు పాల్గొన్నారు.

## వార్షిక ఆడిట్ అకౌంట్స్, ఎన్నికల ఖర్చులు సమర్పించని “తెలంగాణ ఇంటి పార్టీ”కి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం షో కాజ్ నోటీసులు జారీ- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.

నల్లగొండ సెప్టెంబర్ 23 (అక్షర కలం ):

భారత రాజ్యాంగం ఆర్టికల్ 324, ప్రజాప్రతినిధ్య చట్టం- 1951, సెక్షన్ 29 -ఏ ప్రకారం వార్షిక ఆడిట్ అకౌంట్స్ మరియు ఎన్నికల ఖర్చుల లెక్కలను సకాలంలో సమర్పించనందుకుగాను “తెలంగాణ ఇంటి పార్టీ”ని రిజిస్టర్డ్ పార్టీల జాబితా నుండి ఎందుకు తొలగించకూడదో తెలియజేయాలని కోరుతూ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాటి ఒక ప్రకటనలో తెలిపారు. భారత రాజ్యాంగం ఆర్టికల్ 324 మరియు ప్రజాప్రతినిధ్య చట్టం 1951 సెక్షన్ 29- ఏ ప్రకారం ఎప్పటికప్పుడు పార్టీకి సంబంధించిన వార్షిక ఆడిట్ అకౌంట్స్ తోపాటు, ఆయా ఎన్నికల సందర్భంగా ఖర్చుచేసిన ఎన్నికల వ్యయాన్ని ఎన్నికల కమిషన్ కు ఎప్పటికప్పుడు సమర్పించాల్సి ఉంటుందని, అయితే “తెలంగాణ ఇంటి పార్టీ” 2021- 22, 2022-23, 2023 -24 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి వార్షిక ఆడిట్ అకౌంట్స్ ను నిర్దేశించిన సమయంలో సమర్పి ంచలేదని, అలాగే అసెంబ్లీ ఎన్నికలు,లోక్ సభ ఎన్నికల వ్యయానికి సంబంధి ంచిన రిపోర్టులను కూడా నిర్దేశించిన సమయంలో సమర్పించలేదని తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ఎన్నికల కమిషన్ భారత రాజ్యాంగంలోని 324 ఆర్టికల్ అలాగే ప్రజా ప్రతినిధ్య చట్టం- 1951, సెక్షన్ 29 -ఏ ప్రకారం “తెలంగాణ ఇంటి పార్టీ”ని రిజిస్టర్డ్ రాజకీయ పార్టీల జాబితా నుండి ఎందుకు తొలగించకూడదో పూర్తి ఆధారాలతో రాతపూర్వకంగా అఫిడవిట్ తో సహా, పార్టీ అధ్యక్షులు ,లేదా జనరల్ సెక్రెటరీ ఎవరో ఒకరు తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి ఈనెల 29 లోగా సమర్పించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం షో కాజ్ నోటీసు జారీ చేసినట్లు ఆమె వెల్లడించారు. ఇదే అంశంపై అక్టోబర్ 8 న తెలంగాణ ఇంటి పార్టీ తన వాదనలు వినిపించేందుకు గాను ఒక అవకాశం ఇవ్వడం జరిగిందని, అట్టి హియరింగ్ కు పార్టీ అధ్యక్షుడు, లేదా జనరల్ సెక్రెటరీ, లేదా పార్టీకి సంబంధించిన పెద్ద తప్పనిసరిగా హాజరుకావాలని ,ఒకవేళ షో కాజ్ నోటీస్ కు ఎలాంటి ప్రత్యుత్తరం ఇవ్వకపోయినా, హియరింగ్ కు ఎవరు హాజరు కాకపోయినా పార్టీ నుండి చెప్పుకోవాల్సిన చెప్పుకోవాల్సింది ఏమీ లేదని కమిషన్ భావించవలసి వస్తుందని ఆ షో కాజ్ నోటీసులో పేర్కొన్నట్లు కలెక్టర్ తెలిపారు.

# భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు స్కీం లను ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వటం ఆపాలి

**జీవో నెంబర్ 12 ను సవరించి వెల్ఫేర్ బోర్డు ద్వారానే కార్మికుల సంక్షేమ పథకాల అమలు చేయాలి.**

**లేదంటే ఉద్యమాలను ఉధృతం చేస్తాం.**

**ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ లక్ష్మీనారాయణ.**



**నల్లగొండ సెప్టెంబర్ 23 (అక్షర కలం ):**

భవన నిర్మాణం వెల్ఫేర్ బోర్డు స్కీములను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వాలనే జీవో నెంబర్ 12 ను సవరించి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారానే సంక్షేమ పథకాలు అందించాలని ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నలగొండ డిప్యూటీ లేబర్ కమిషనర్ (డీసీఎల్) కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేశించి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం ప్రజా పాలన అందిస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు నిధులపై కన్నేసి కాజేయాలని చూస్తుందని విమర్శించారు. భవన నిర్మాణ కార్మికులకు బోర్డు ద్వారా అమలవుతున్న ప్రమాద మరణం, సహజ మరణం,శాశ్విత,పాక్షిక అంగవైకల్యం లాంటి స్కీములను జీవో నెంబర్ 12 ద్వారా ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇస్తూ జీవో నెంబర్ 12 ను ఇచ్చి 346.36 కోట్ల క్రెడిట్ యాక్సిస్ లైఫ్ ఇన్సూరెన్స్, ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వడం కార్మికులకు అన్యాయం చేయడమేనని ఇదేనా ప్రజాపాలన అని ప్రశ్నించారు. లక్షలాది మంది నిర్మాణ రంగా కార్మికుల రెక్కల కష్టంతో పోగుపడ్డ సంపదను కార్మికుల సంక్షేమాన్ని కాకుండా ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు దోచిపెట్టడం అన్యాయమని విమర్శించారు.అవసరం ఉన్నా లేకున్నా ప్రతి కార్మికుడు పేరు మీద 2వేల 309 ప్రీమియం చెల్లిస్తూ పోతే బోర్డు నిధులు రోజురోజుకు తరుగుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే సిఎస్ సి హెల్త్ చెకప్ పేరుతో 450 కోట్లు కాజేశారని అన్నారు. కార్మికులకు మాత్రం ఇవ్వాల్సిన నష్టపరిహారాలు వేల సంఖ్యలో పెండింగ్ లో ఉన్నాయని వాటిని పరిష్కరించి తీరిక ప్రభుత్వానికి అధికారులకు లేదని అన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే నిర్మాణరంగ కార్మికులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని, గడువు దాటిన 12 లక్షల కార్డులను రెన్యువల్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిర్వీర్యం చేసే కుట్రలు ఆపకపోతే పెద్ద ఎత్తున కార్మిక వర్గాన్ని సమీకరించి పోరాడుతామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు కంచి కేశవులు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అవుట రవీందర్,జిల్లా కోశాధికారి సల్వోజు సైదాచారి, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లెద్దు సైదులు, జిల్లా సహాయ కార్యదర్శిలు వరికుప్పల ముత్యాలు,వడ్డేపల్లి శంకర్, నాయకులు నోముల యాదయ్య, శంకర్ ,కత్తుల శంకర్, నాగరాజు, బి వెంకటయ్య, వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ప్రత్యేక వైద్య శిబిరం





**మంగపేట, సెప్టెంబర్ 23 ( అక్షర కలం ) :**

స్వస్థ నారి స్వశక్తి పరివార అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళలకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ తుమ్మ స్వప్నిత , డాక్టర్ అఖిల, డాక్టర్ మనోజ్ కుమార్, డాక్టర్ గోపాగాని తరుణ్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రత్యేక వైద్య శిబిరంలో 15 నుండి 70 సంవత్సరాల వయస్సు గల 330 మంది మహిళలకు స్పెషలిస్ట్ డాక్టర్గా విచ్చేసిన ఏటూరునాగారం సామాజిక ఆరోగ్య కేంద్రం గైనకాలజిస్ట్ ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ అరవింద వైద్య పరీక్షలు నిర్వహించారు. మానసిక ధర్మం, ఆరోగ్యం, భద్రతా చర్యలు తదితర విషయాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.

# శాకాంబరీ దేవి రూపంలో అమ్మవారు

**మంగపేట, సెప్టెంబర్ 23 ( అక్షర కలం )**



: మండల కేంద్రమైన మంగపేటలోని శ్రీ ఉమా చంద్రశేఖరస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న ఉమాదేవి శరన్నవరాత్రి మహోత్సవంలో భాగంగా మంగళవారం శాకాంబరీ దేవి రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు విస్సావజ్జుల నరేష్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారిని వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు ఫలాలతో అత్యంత వైభవంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాకాంబరీ దేవి అవతారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఆలయానికి విచ్చేసిన భక్తుల గోత్ర నామాలతో పూజలు నిర్వహించి అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ చైర్మన్ కొలగట్ల నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లు చేశారు.

# ముగ్గురు అంతర్రాష్ట్ర దొంగల అరెస్టు

**మిర్యాలగూడ పట్టణంలో 'వైష్ణవి గ్రాండ్ రెస్టారెంట్ లో భారి దొంగతనం' కేస్ లో అంతరాష్ట్ర దొంగల ముఠా ను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పట్టుకున్న నల్గొండ జిల్లా పోలీసులు**

**వారినుండి 66.50 లక్షల నగదు, ఒక బైక్, స్క్రూ డ్రైవరు, సుత్తి మరియు మూడు సెల్ ఫోన్లు స్వాధీనం**








**నల్గొండ, సెప్టెంబర్ 23( అక్షర కలం)**

మిర్యాలగూడ డీఎస్పీ కార్యాలయం వద్ద మీడియాకు వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ,శరత్ చంద్ర పవార్,తేదీ 05/06.09.2025 నాడు రాత్రి నల్గొండ జిల్లా మిర్యాలగూడ టౌన్ పోలీసు స్టేషన్ పరిధి లో గల వైష్ణవి గ్రాండ్ రెస్టారెంట్ లో జరిగిన దొంగతనం కేస్ లో 80 లక్షల రూపాయల చోరి సంఘటనతో జిల్లాలో సంచలనం కలిగించినది. ఇట్టి కేసులో ఎలాంటి ఆధారాలు దొరకకుండా నేరస్తులు జాగ్రతలు తీసుకున్నారు. ఈ భారి దొంగతనం కేస్ ను ఛాలెంజ్ గా తీసుకున్న నల్గొండ జిల్లా పోలీసులు, నల్లగొండ జిల్లా శ్రీ. శరత్ చంద్ర పవార్ గారి ఆదేశాలతో మిర్యాలగూడ శ్రీ. రాజశేఖర రాజు గారి పర్యవేక్షణలో ఇన్స్పెక్టర్ శ్రీ. జితేంద్ర రెడ్డి మిర్యాలగూడ టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీ. నాగభూషణ రావు, హాలియా సి. సతీష్ రెడ్డి, డి. విజయ్ కుమార్, మిర్యాలగూడ టౌన్ సిబ్బంది,సిబ్బంది లతో నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ప్రత్యేక బృందాలు నల్గొండ జిల్లా మిర్యాలగూడ టౌన్, సూర్యాపేట జిల్లా, జగ్గయ్యపేట, ఖమ్మం జిల్లాలలో, కెమెరాలు పరిశీలించి, మరియు ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలలో పర్యటించి, అత్యధునిక సాంకేతిక పరిజ్ఞానం మరియు సునిశిత పరిశోధన చేసి నేరానికి పాల్పడిన దొంగల ముఠా ను రాజస్థాన్ రాష్ట్రం మరియు మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతములకు సంబందించిన అత్యంత సమస్యాత్మక ప్రాంతమునకు సంభందించిన వారిగా గుర్తించటం జరిగింది. తదుపరి ఈ ప్రత్యేక పోలీసు బృందాలు ఇట్టి దొంగల ముఠా పై నిఘా ర్పాటు చేసి ముఠా సభ్యులు దొంగతనం చేసిన డబ్బును ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జగ్గయ్యపేటలో ఉంచారు అని మరియు ఇట్టి సొమ్మును తీసుకోవడానికి జగ్గయ్యపేట్ కు వస్తున్నారని నమ్మదగిన సమాచారం తెలుసుకొని వలపన్ని ముగ్గురు నిందితులను అదుపులోనికి తీసుకోవడం జరిగినది. ఇట్టి ముగ్గురు నిందితులను విచారించగా వారు వైష్ణవి గ్రాండ్ రెస్టారెంట్లో దొంగతనానికి పాల్పడినది తామేనని ఒప్పుకోగా వారిని అరెస్టు చేసి చోరి సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగినది.

నిందితుల వివరాలు:

1.మహమ్మద్ రహీం ఖాన్ తండ్రి జమాల్ ఖాన్, వ., 45 సం,, కులంబీ ముస్లిం, వృత్తిబీ టీ స్టాల్ వ్యాపారం, గ్రామంబీ కోర్వా గ్రామం, రానివాద మండలం, జాలురు జిల్లా, రాజస్థాన్ రాష్ట్రం,

2.ఇక్బాల్ ఖాన్ తండ్రి మహమ్మద్ ఖాన్, వ,, 35 సం,, కులంబీ ముస్లిం, వృత్తిబీ సౌత్ ఇండియన్ టిఫిన్ సెంటర్ వ్యాపారం, గ్రామంబీ పోవ్రావు గ్రామం, సాయిలా మండలం, జాలురు జిల్లా, రాజస్థాన్ రాష్ట్రం.

3.లాలూ ఖాన్ తండ్రి యూసుఫ్ ఖాన్, వ,, 33 సం,, కులంబీ ముస్లిం, వృత్తిబీ టీ స్టాల్ వ్యాపారం, గ్రామంబీ పోవ్రావు గ్రామం, సాయిలా మండలం, జాలురు జిల్లా, రాజస్థాన్ రాష్ట్రం.

కేసు వివరాలు :

ప్రధాన నిందితుడు మహమ్మద్ రహీం ఖాన్ తండ్రి జమాల్ ఖాన్, వయస్సు: 45 సం, కులంబీ ముస్లిం, వృత్తిబీ టీ స్టాల్ వ్యాపారం, గ్రామంబీ కోర్వా గ్రామం, రానివాద మండలం, జాలురు జిల్లా, రాజస్థాన్ రాష్ట్రం, ఈ నేరస్తుడు గతంలో కొంతకాలం మిర్యాలగూడ పట్టణం లోని వివిధ ప్రాంతలతో పాటు వైష్ణవి గ్రాండ్ రెస్టారెంట్ ముందు భాగంలో టీ స్టాల్ లో టీ మాస్టర్ గా పనిచేసినాడు. ఇట్టి సమయంలో ఇతను వైష్ణవి గ్రాండ్ రెస్టారెంట్ కు సంబందించిన లావాదేవిల వివరాలు డబ్బులను ఉంచే చోటు తదితర వివరాలను తెలుసు కొని పెద్ద మోతంలో డబ్బు దొంగాలించాలని దురుద్దేశంతో పదకం రచించి రాజస్థాన్ కు చెందిన తన మిత్రులు ఐనటువంటి పాతనేరస్తుడు ఇక్బాల్ ఖాన్ తండ్రి మహమ్మద్ ఖాన్, మరియు లాలూ ఖాన్ తండ్రి యూసుఫ్ ఖాన్ లతో ఇట్టి చోరి విషయాన్నీ వారికీ తెలియ పరిచి రహీమ్ ఖాన్ ప్రస్తుతం నివస్తున్న దుర్గాపురం కాలనీ జగ్గయ్య పేట కు పిలిపించుకోవడం జరిగినది. ఈ ముగ్గురు నేరస్తులు కలిసి చోరి వ్యూహ రచనలో భాగంగా ఒక హోండా బైక్ పైన ముగ్గురు కలిసి మిర్యాలగూడ కు తేది 05.09.2025 సాయంత్రం చేరుకొని రెక్కి నిర్వహించి రాత్రి 1 గంటల సమయంలో ప్రజా సంచారం లేని సమయంలో పాతనేరస్తుడు ఇక్బాల్ ఖాన్ తండ్రి మహమ్మద్ ఖాన్ ను చోరి చేయుటకు హోటల్ లోనికి పంపించి మిగితా ఇద్దరు హోటల్ బయట కాపలాగా ఉండి నేరం జరిగిన వెంటనే ముగ్గురు కలిసి హోండా బైక్ పై దుర్గాపురం కాలనీ జగ్గయ్య పేట కు వెళ్ళిపోవడం జరిగినది. తరువాత అవసరాల నిమితం కొంత డబ్బును ముగ్గురు పంచుకొని వారివారి సొంత గ్రామాలకు వెళ్లటం జరిగినది. తీసుకువెళ్లిన డబ్బును జల్సాలకు ఖర్చు చేసి, తిరిగి దుర్గాపురం కాలనీ జగ్గయ్య పేట రూమ్ లో దాచిన మిగితా డబ్బును పంచుకోవడం కోసం జగ్గయ్య పేట లోని తన ఇంటికి రాగ నమ్మదగిన సమాచారం మేరకు వారిని అదుపులోనికి తీసుకోవడం జరిగినది. ఇట్టి కేసు ను చేదించడం లో ప్రతేక ప్రతిభ కనపరిచిన శ్రీ రాజశేఖర రాజు, మిర్యాలగూడ, జితేందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ సిసిఎస్, నల్గొండ, నాగభూషణ రావు, ఇన్స్పెక్టర్ మిర్యాలగూడ టౌన్, సతీష్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ హాలియా సర్కిల్. సోమ నర్సయ్య, ఇన్స్పెక్టర్ మిర్యాలగూడ టౌన్,విజయ్ కుమార్, సబ్- ఇన్స్పెక్టర్ సిసిఎస్, రంజిత్ రెడ్డి. ఇన్స్పెక్టర్, జి. విష్ణు వర్ధన గిరి, హెడ్ కానిస్టేబుల్, రామ్ ప్రసాద్, వహీద్ పాషా, వెంకట్, సాయి, విజయ్, ఫయాజ్, పుష్పగిరి, మహేష్, జునైద్, దస్తగిరి సిసిఎస్ కానిస్టేబుల్ లను మరియు నల్లగంతుల శ్రీను, గద్దల హుస్సేన్, పోలిసు కానిస్టేబుల్స్, మిర్యాలగూడ %×% టౌన్ %రా% లను జిల్లా ఎస్పీ, శరత్ చంద్ర పవార్, ఐపిఎస్ గారు ప్రత్యేకంగా అభినందించి ప్రశంస పత్రం లను మరియు రివార్డ్ ను ప్రకటించినారు.

# సిబ్బంది సంక్షేమానికి ఎల్లవేళలా కృషి

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ .**

**హోమ్ గార్డ్స్, స్పెషల్ పార్టీ సిబ్బందికి ఉలెన్ జాకెట్స్ రెయిన్ కోట్స్, జంగిల్ ప్యాచ్,కిట్ బ్యాగ్స్ అందజేత!**

**నల్గొండ సెప్టెంబర్ 23 (అక్షర కలం):**

సిబ్బంది సంక్షేమమే లక్ష్యంగా జిల్లాలో పని చేస్తున్న హోమ్ గార్డులు,స్పెషల్ పార్టీ సిబ్బందికి వర్షాకాలం,చలికాలం దృష్ట్యా విధినిర్వహణలో ఇబ్బందులు కలగకుండా ఉలెన్ జాకెట్స్ %ఉ% రెయిన్ కోట్స్, కిట్ బ్యాగ్స్, జంగిల్ ప్యాచ్ లను జిల్లా ఎస్పీ గారు సిబ్బందికి అందజేయడం





జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ...వర్షాకాల, చలికాలంలో సిబ్బందికి విధి నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారి సంక్షేమమే లక్ష్యంగా సక్రమంగా విధులు నిర్వహించేల ఉలెన్ జాకెట్స్ %ఉ% రెయిన్ కోట్స్ అందజేయడం జరిగిందని తెలిపారు. పోలీస్ శాఖలో భాగమై విధినిర్వహణలో క్రమశిక్షణగా విధులు నిర్వహిస్తున్న హోమ్ గార్డ్స్ సిబ్బందికి ఎల్లప్పుడు అండగా ఉంటామని అన్నారు.ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, ఏ.ఆర్ డీఎస్పీ శ్రీనివాసులు,హోమ్ గార్డ్ ఆర్.ఐ శ్రీను,అడ్మిన్ ఆర్.ఐ సంతోష్, ఆర్.ఎస్. ఐ లు కళ్యాణ్ రాజ్, రాజీవ్, స్పెషల్ పార్టీ సిబ్బంది మరియు హోమ్ గార్డు సిబ్బంది పాల్గొన్నారు.



# టెన్ టైమ్స్ లఘు చిత్రానికి నాలుగు అవార్డులు



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి: అక్టోబర్ 23:**

విజయవాడ లో తెలుగు షార్ట్ ఫిలిం అసోసియేషన్ వారు నిర్వహించిన 2025 జాతీయస్థాయి తెలుగు షార్ట్ ఫిలిం పోటీలలో మన ఖమ్మం జిల్లా వాసి రాముడు పసంత్ దర్శకత్వం వహించిన టెన్ టైమ్స్ లఘు చిత్రానికి నాలుగు అవార్డులు లభించాయి. ఉత్తమ ఎడిటర్, ఉత్తమ సంగీత దర్శకుడు, ఉత్తమ నటి, టాప్ 15 చిత్రాల కేటగిరిలో ఒకటి చొప్పున ఈ అవార్డులు లభించాయి. ప్రముఖ సినిమా దర్శకులు శ్రీ వి.ఎన్. ఆదిత్య న్యాయ నిర్ణేతగా వ్యవహరించగా ప్రముఖ సినీ దర్శకులు శ్రీ వీరశంకర్, శ్రీ రామ్ భీమన విజేతలకు బహుమతులను అందజేశారు.అలనాడు సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో మాటలు లేకుండా నిర్మించిన పుష్పక విమానం సినిమాను టెన్ టైమ్స్ లఘుచిత్రం తలపింప జేసిందని వి.ఎన్.ఆదిత్య కొనియాడారు. తెలుగు షార్ట్ ఫిలిం అసోసియేషన్ సభ్యులు బి.కె.ఎస్.ఎస్.ప్రసాద్, డి.వి.రాజు, అశోక్ మరియు ఇందులో ముఖ్య పాత్ర ధరించిన ప్రముఖ నటుడు బాలాజీ అభినందించారు. విజేతలకు కళారత్న మల్లం రమేష్, మేళ్లచెర్వు వెంకటేశ్వర్లు, మొగిలి గుణకర్,%ఎ.జ%.చారీ శుభాకాంక్షలు తెలిపారు.

## పబ్లిసిటీ అసిస్టెంట్ (వీడియో కెమెరామెన్) గా ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేయుటకు దరఖాస్తులు ఆహ్వానం ...

**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**అక్షర కలం /ఖమ్మం ప్రతినిధి: సెప్టెంబర్-23:**

ఖమ్మం జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో పబ్లిసిటీ అసిస్టెంట్ (వీడియో కెమెరామెన్) గా ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేయుటకు అర్హత గల అభ్యర్థుల ఈ నెల 25 గురువారం సాయంత్రం 5.00 గంటల లోగా దరఖాస్తులు సమర్పించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఏదైనా డిగ్రీ అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, ఏపీ/ తెలంగాణ స్టేట్ బోర్డు



ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ ద్వారా జారీ చేసిన సినీ ఫోటోగ్రఫీ అర్హత ఉన్నవారికి మొదటి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఖమ్మం, జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో ఈ నెల 25 గురువారం సాయంత్రం 5.00 గంటల లోగా విద్యార్హతల జిరాక్స్ కాపీలు జత చేసి తమ దరఖాస్తును సమర్పించాలని, ఎంపికైన అభ్యర్థులకు నెలకు 27 వేల 130 రూపాయలు వేతనం చెల్లించబడుతుందని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# బీఆర్ఎస్ కార్యకర్త అరెస్టుపై నిరసన



**అక్షర కలం, ఆమనగల్లు :**

సోషల్ మీడియాలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టు పెట్టాడని, బీఆర్ఎస్ కార్యకర్తను అరెస్టు చేశారని ఈ చర్యను నిరసిస్తూ ఆమనగల్లు మంగళవారం శ్రీశైలం – హైద్రాబాద్ జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం తెలిపారు.బీ ఆర్ఎస్ నేతల అరెస్టును ఖండిస్తూ రాష్ట్ర మిషన్ భగీరథ సంస్థ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.అరెస్టు అన్యా యమని,కార్యకర్తలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో అభిమానులు,నాయకులు, ఎత్తున పాల్గొన్నారు.

# విజ్ఞాన్ జ్యోతి రెసిడెన్సియల్ స్కూల్ (విఆర్ఎస్) వేదికగా.. విజయవంతంగా ముగిసిన దన్నెస్ చెస్ టోర్నమెంట్:

## ముఖ్య అతిథిగా విఆర్ఎస్ ట్రస్టీ రమణశ్రీ వల్లూరిపల్లి:



**హైదరాబాద్: సెప్టెంబరు 23,( అక్షర కలం స్పోర్ట్స్ న్యూస్):**



బాచుపల్లి విజ్ఞాన్ జ్యోతి రెసిడెన్సియల్ స్కూల్ వేదికగా దన్నెస్ చెస్ అకాడమీ నిర్వహించిన రాష్ట్ర స్థాయి చెస్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. దన్నెస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకురాలు ఎ.రాజ్యలక్ష్మి సారథ్యంలో, నవీన్ రామ్ దన్నే పర్యవేక్షణలో నిర్వహించిన చెస్ టోర్నమెంట్ ముగింపు సమావేశానికి విఆర్ఎస్ విజ్ఞాన్ సంస్థ ఎగిగిటివ్ ట్రస్టీ వల్లూరిపల్లి రమణశ్రీ ముఖ్య అతిథిగా పాల్గొన్ని టోర్నమెంట్ విజేతలకు ట్రోఫిలతో పాటు నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా రమణశ్రీ మాట్లాడుతూ, ఈ రోజు జరిగే ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని భాగస్వామ్యం అవ్వడం పట్ల విఆర్ఎస్ గర్విస్తుదన్నారు. 30,ఏళ్ల సుస్థిర వారసత్వంలో మా సంస్థ ఎల్లప్పుడు విద్యార్థులకు సమగ్రతతో కూడిన నాణ్యమైన విద్య, అనుభవాలను అందించడానికి క్రృషి చేయడంలో ముందు ఉందన్నారు. ఈ రోజు ముగిసిన చెస్ పోటిలలో విఆర్ఎస్ యొక్క ప్రతిభావంతులను పెంపొందించే కట్టుబాటుకు ఇది నిదర్శనం అని ఆమె పేర్కొన్నారు. అనంతరం చెస్ టోర్నీ విజేతలైన వారికి బహుమతులు అందజేసి అభినందించారు. అనంతరం దన్నెస్ చెస్ అకాడమీ ఫౌండర్ ఎ.రాజ్యలక్ష్మి మాట్లాడతూ, ఈ రోజు ఈ చెస్ టోర్నమెంట్ నిర్వహించడానికి సహకరించిన టీమ్ సభ్యులకు, పాల్గొన్న క్రీడాకారులకు, వాళ్లని ప్రోత్సహించిన తలిదండ్రులకు అభినందనలు తెలిపారు. అదే విధంగా ఈ చెస్ టోర్నమెంట్ లో చీఫ్ ఆర్భిటర్ గా రమశ్రీ, మరియు శివకుమార్ లు పాల్గొన్నట్లు ఆమె పేర్కొన్నారు .ముఖ్యంగా ఈ చెస్ టోర్నమెంట్ వేదికను అందించి సహకరించిన విఆర్ఎస్ విజ్ఞాన్ జ్యోతి రెసిడెన్సియల్ స్కూల్ ట్రస్టీ రమణశ్రీ గారికి సభా ముఖంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ టోర్నీలో వరసగా మొదటి బహుమతి షన్ముఖ్ పులి, ద్వితీయ బహుమతి శ్రీ సాయి బస్వంత్,త్రృతీయ బహుమతి రహీం లు ట్రోఫిలతో పాటు క్యాష్ ప్రైజ్ లు అందుకున్నారు. ఇక ఈ చెస్ అకాడమీ టీమ్ సభ్యులుగా పగడాల ప్రియంక, షేక్ గౌసియా, కిరణ్ రాయల, వినోద్ రెడ్డి, శీరిష, యామిని, దీప్తి రవి పాల్గొన్నారు.

# అకాల వర్షాలకు నష్టపోయిన రైతులు

**చిట్యాల: అక్షర కలం, ప్రతినిధి**

నల్గొండ జిల్లా చిట్యాల లో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండల రైతులు పంటలు దెబ్బతిని విలవిల్లాడుతున్నారు. సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి చిట్యాల మండలంలోని నేరడ గ్రామానికి చెందిన వెల్దాం రామ్ రెడ్డి కి చెందిన జామ, మునగ తోటలు విరిగిపోయి భారీ నష్టం వాటిలింది. రైతు తనకున్న భూమిలో నాలుగేళ్ల క్రితం ఒకటిన్నర ఎకరం భూమిలో 750 జామ చెట్లు నాటాడు. మరో ఎకరం భూమిలో 900 మునగ చెట్లు సాగు చేశాడు. జామ చెట్లు మంచి కథ దశలో ఉండగా మునగ చెట్లు పూత దశలో ఉన్నాయి. గత మూడు రోజుల నుంచి వరుసగా భారీ వర్షాలు కురవడంతో 750 జామ చెట్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. దేనికి పనికి రాకుండా విరిగిపోయాయి. అలాగే 900 మునగ చెట్లలో 300 చెట్లు పూర్తిగా నేలమట్టమయ్యాయి. జామ తోట పూర్తిగా పనికిరాకుండా పోయేసరికి రైతు లబోదిబో మొత్తుకుంటున్నాడు. గత నాలుగేళ్లుగా కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చిన జామ తోట పూర్తిగా దెబ్బతిని అపార నష్టం కలిగించిందని, అలాగే పూత దశలో ఉన్న మునగ తోటకూడా చెట్లు విరిగిపోయి భారీగా నష్టం వచ్చిందన్నారు. జామ తోట వల్ల సుమారు 2 నుంచి 3 లక్షలు, మునగ తోట వల్ల సుమారు లక్ష వరకు నష్టం వాటిలినట్లు తెలిపారు. ప్రభుత్వం తమకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి పంట నష్ట పరిహారం కల్పించి తమను ఆదుకోవాలని ఆయన కోరారు.



# ధన్వంతరి జయంతి సందర్భంగా ఉచిత వైద్య శిబిరం





**నీలగిరి, సెప్టెంబర్ 23, అక్షర కలం**

ఆయుర్వేదానికి మూల పురుషుడు ధన్వంతరి జయంతి సందర్భంగా ఆయుష్ డిపార్ట్మెంట్ నల్లగొండ హెడ్ క్వార్టర్ ఆయుర్వేద డిస్పెన్సరీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎనిమిది తొమ్మిది వార్డుల ప్రజలకు ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరన్ని వార్డు మాజీ కౌన్సిలర్ బిజెపి రాష్ట్ర నాయకుడు పిల్లి రామరాజు యాదవ్ ధన్వంతరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ధన్వంతరి మానవజాతికి ఆయుర్వేద జ్ఞానాన్ని అందించారని అందుకే, వైద్యులు మరియు ఆయుర్వేద రోగులు ఆయుర్వేద వైద్యాన్ని నమ్ముతారని, ఆయుష్ డిపార్ట్మెంట్ ద్వారా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి ప్రజలకు యోగ పట్ల అవగాహన కల్పించడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఆయుర్వేద చికిత్స ద్వారా అనేక దీర్ఘకాలిక రోగాలు నయమవుతాయమని, గతం గతంలో దేశమంతా వనికించిన కరోనా లాంటి రోగాలను ఆయుర్వేద చికిత్స ద్వారా పూర్తిగా తరిమికొట్టారని అన్నారు. సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుహాసిని సోలోమన్ మాట్లాడుతూ ఆయుర్వేదము ఆరోగ్యం యోగ గురించి ప్రజలకు వివరిస్తూ ఇంట్లో ఉండే ప్రకృతి వైద్యం పట్ల అవగాహన కల్పించారు. పురాతన కాలం నాటి నుంచి ఆయుర్వేదం కు ఎంతో ప్రాధాన్యత ఉన్నదని అన్నారు. ఈ శిబిరంలో సుమారు 250 మంది కి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిపిఎం కే కళ్యాణ్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రుచిత, ఫార్మసిస్ట్ మారబోయిన చంద్రయ్య, యోగ ఇన్స్ట్రక్టర్లు మంజునాథ్, శ్రీ వాణి, సింగం ప్రవీణ్, కేబి ప్రసాద్, కోమల, వైష్ణవి, అర్జున్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్

**సూర్యాపేట సెప్టెంబర్ 23 ( అక్షరకలం) :**





ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు, రోగులకు మరియు ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలందిస్తున్న వైద్యాధికారులకు రక్షణ కల్పిస్తున్నాము జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ గారు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల భద్రత తనిఖీల్లో భాగంగా ఈరోజు జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ గారు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి భద్రతను తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారులు పోలీస్ శాఖతో సమన్వయంగా పనిచేయాలని ఎలాంటి మెడికో లీగల్ కేసులు నమోదు అయితే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రి నందు అన్ని రకాల సదుపాయాలతో ప్రజలకు ఉచితమైన మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని ఇలాంటి సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏదైనా సమస్య వస్తే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని కానీ వైద్యాధికారులపై ఆసుపత్రి నిర్మాణాలపై, వైద్య పరికరాలపై ఎలాంటి దాడులకు పూనుకోవద్దని పరికరాలను ద్వసం చేయవద్దు అని అన్నారు, ఇలాంటి చర్యలు చట్టపరంగా నేరం అని హెచ్చరించారు. వైద్య సహాయం కోసం వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి వైద్యాధికారులను ఎస్పీ గారు ఆదేశించారు. ఆసుపత్రి నందు పనిచేసే ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు వచ్చినా సంబంధిత అధికారుల వద్ద పరిష్కరించుకోవాలని ఇలాంటి విభేదాలకు, వివాదాలకు వెళ్ళవద్దని కోరారు.అనంతరం ఆసుపత్రి ప్రాంగణంలో గల పోలీస్ అవుట్ పోస్టును పరిశీలించారు సిబ్బంది ఎల్లప్పుడు అందుబాటులో ఉండి ఎలాంటి కేసులు నమోదైన వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు తెలియపరచాలని రికార్డ్ నందు ప్రతి విషయాన్ని నమోదు చేయాలని సూచించారు, అంబులెన్స్ లకు, ప్రజల వాహనాలకు ఇబ్బంది కలగకుండా పార్కింగ్ చేయించాలని సూచించారు. మెడిపో లీగల్ కేసు నమోదు అయితే వెంటనే పోలీసు వారికి సమాచారం వచ్చేలా వైద్యాధికారులతో సమన్వయంగా పనిచేయాలని దీనిని ఇంప్లిమెంట్ చేయడానికి ప్రణాళిక తయారు చేయాలని సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ కు సూచించారు.కార్యక్రమం ముందు ఎస్పి గారి వెంట స్థానిక డిఎస్పి ప్రసన్నకుమార్ సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య స్పెషల్ బ్రాంచ్ వైద్యాధికారులు డాక్టర్ విజయ్ కుమార్, డా.వినయానంద్ డా.లక్ష్మణ్, డా.మనీషా మరియు పోలీస్ సిబ్బంది ఉన్నారు

# ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలి

## మంత్రి కోమటిరెడ్డికి వినతి



**నల్లగొండ సెప్టెంబర్ 23 (అక్షరకలం) :**

నల్గొండ పట్టణంలో నిర్మించిన 552 డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కు లాటరీ ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదారులకు వెంటనే ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇప్పించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండీ సలీం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట కమిటీ కన్వీనర్ అవుట రవీందర్ కోరారు మంగళవారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంలో వారిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం దొడ్డి కొమురయ్య భవన్లో లబ్ధిదారులతో విస్తృత సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2017లో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని పట్టణంలో 552 ఇండ్లు నిర్మాణం ప్రారంభించిందని అన్నారు. నిర్మాణాలు పూర్తయి మౌలిక సదుపాయాలు లేక నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం పై సిపిఎం అనేకమార్లు కలెక్టరేట్ ముందు రిలే నిరాహార దీక్షలు, ఆందోళనలు చేసిన ఫలితంగా 2023 లో పట్టణంలో సుమారు పదివేల మంది దరఖాస్తులు చేసుకోగా అన్ని విధాలుగా విచారణలు చేసిన అనంతరం 2500 మందిని అర్హులుగా గుర్తించారని గుర్తు చేశారు. అందులో నుండి వివిధ వార్డుల నుండి ఫంక్షన్ హాల్ లలో ప్రభుత్వ అధికారులు, అప్పటి ప్రజాప్రతినిధులు, వీడియో కెమెరాల నిఘాలో లక్కీ డ్రా పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేశారని అన్నారు. మౌలిక సదుపాయాలు కల్పించి ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇచ్చి గృహప్రవేశాలు చేయించి ఇస్తామని అప్పటి ప్రభుత్వం హామీ ఇచ్చిన, వెంటనే వచ్చిన ఎన్నికల కోడ్ కారణంగా వాయిదా పడిందని అన్నారు. కొత్తగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నా సందర్భంలో లాటరీ ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు ప్రొసిడింగ్ ఆర్డర్స్ ఇప్పించాలని మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఎం మరియు డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల పోరాట కమిటీ తాసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్లకు పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చామని, తాసిల్దార్ పెద్దగడియారం ముందు రిలే నిరాహార దీక్షలు నిర్వహించామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పత్రికా విలేకరుల ముందు లాటరీ ద్వారా ఎంపికైన వారికి ఇస్తామని ప్రకటించారని మౌలిక సదుపాయాల కోసం నిధులు కేటాయించారని గుర్తు చేశారు. పనులు నడిచిన బిల్లు లు రాకపోవడంతో మౌలిక సదుపాయాల పనులు ఆగిపోయాయని లబ్ధిదారుల్లో తమకు ఇల్లు వస్తదా రాదా అనే ఆందోళనలో ఉన్నారని అన్నారు. మౌలిక సదుపాయాలు పనులు నడుస్తున్నప్పటికీ లాటరీ ద్వారా ఎంపికైన లబ్ధిదారుల కు ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇవ్వడం ద్వారా వారికి భరోసా కల్పించినట్లు అవుతుందని అందుకని ప్రొసిడింగ్ ఆర్డర్స్ ఇప్పించమని మంత్రికి విజ్ఞప్తి చేశామని తెలిపారు . పేదల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, దండెంపల్లి సరోజ, ఉట్కూరి మధుసూదన్ రెడ్డి, గంజి నాగరాజు, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట సాధనా కమిటీ సభ్యులు గంజి రాజేష్, విశాలాక్షి, ప్రశాంతి, సిరాజుద్దీన్, అనురాధ, గౌసియా, విజయలక్ష్మి, పగిళ్ల శ్రీను, నాగలక్ష్మి ఇలియాజ్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955